
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
16
గురువారం 4 జనవరి 2018

మహిళా ఉపాధ్యాయినులకు పురస్కారాలు



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కాన్వొకేషన్ హాలులో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అవార్డు అందుకుంటున్న సబ్బవరం కస్తూర్బా పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని లెక్కల లలితా ఉదయభాను ఉమ.

-మెయిన్, టాబ్లాయిడ్ 11లో..





బధిర బాలికపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

సాక్ష్యాలు మాయం చేసినందుకు సెక్యూరిటీ అధికారి, బస్సు యజమాని కూడా అరెస్టు

-వార్త మెయిన్ ఎడిషన్ 3లో..

మళ్లీ తెరపైకి విశాఖ ఉక్కు ఐపిఒ

10 శాతం వాటా విక్రయానికి సన్నాహాలు

కేంద్ర మంత్రి విష్ణు దేవసహాయ

-వార్త మెయిన్ ఎడిషన్ 12లో..

రాష్ట్రంలో 130 సంక్షేమ కార్యక్రమాలు


రూ.65 వేల కోట్ల వ్యయం

జన్మభూమి ఆరిలోవ సభలో మంత్రి సీహెచ్ అయ్యన్నపాత్రుడు

6



ఖాకీచకుడు!



త్రీ టౌన్ సీఐ బెండి వెంకటరావు

సీఐ బెండి తీసింది

- దారితప్పిన పోలీస్ అధికారి
- కేసులో బాధితురాలిగా ఉన్న యువతి పట్ల అసభ్యకర ప్రవర్తన
- హోటల్ గదికి తన కోర్కె తీర్చాలంటూ బలవంతం
- యువతి ప్రతిఘటించడంతో గది నుంచి పరారీ
- మొత్తం దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన బాధితురాలు
- వీడియో ఆధారంగా సీపీకి ఫిర్యాదు
- విచారణలో వాస్తవమని తేలడంతో
- సీఐను సస్పెండ్ చేసిన సీపీ
- త్రీటౌన్ సీఐగా మళ్ల శేషుకు బాధ్యతలు

ఒక కేసులో బాధితురాలిగా వున్న యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారనే అభియోగంపై త్రీటౌన్ సీఐ బెండి వెంకటరావును బుధవారం నగర పోలీస్ కమిషనర్ యోగానంద్ సస్పెండ్ చేశారు. తాను బస చేసిన హోటల్‌కు సివిల్ డ్రెస్‌లో వచ్చిన సీఐ గది తలుపులు వేసి బలవంతం చేసేందుకు యత్నించారంటూ బాధితురాలు వీడియో సాక్ష్యాన్ని సీపీ యోగానంద్‌కు అందజేసింది. దీనిపై విచారణ జరిపించిన సీపీ ఆరోపణలు వాస్తవమేనని తేలడంతో సీఐను సస్పెండ్ చేశారు. అతని స్థానంలో స్టీల్‌ప్లాంట్ సీఐ మళ్ల శేషును నియమించారు.

-వార్త మెయిన్ 5లో..

5 ఎకరాలకు స్కెచ్!

రూ.కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతమవుతున్నా పట్టని అధికారులు



చదును చేసేందుకు వేసిన డెబ్రిస్

14

వేపగుంటలో కొండ పోరంబోకు ఆక్రమణ

- ప్లాట్లు వేసుకుని అమ్ముకునేందుకు ఏకమైన చోటా నేతలు
- స్థలాలు చదును
- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా ఆగని వైనం

సమ్ థింగ్ స్పెషల్

ఆన్‌లైన్‌లో గీతం ప్రవేశ పరీక్ష దరఖాస్తులు

సాగర్‌నగర్, జనవరి 3: గీతం విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్‌లతోపాటు బెంగళూరు క్యాంపస్‌లో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్‌లో 10 బీటెక్ కోర్సులకు, 17 ఎంటెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎం ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సుకు, రెండేళ్ల ఎంఆర్క్ కోర్సులకు గ్యాట్-2018 ప్రవేశ పరీక్షను అఖిల భారతస్థాయిలో దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నట్టు అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. గ్యాట్-2018 ప్రవేశ పరీక్షకు సంబంధించిన దరఖాస్తులు దేశ వ్యాప్తంగా అన్ని యూనియన్ బ్యాంక్, ఇండియన్‌బ్యాంక్, కరూర్‌వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయని పేర్కొన్నారు. గీతం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.గీతం.ఇడియు ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులను 2018వ సంవత్సరం మార్చి 26వ తేదిలోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రిల్ 5 నుంచి గీతం వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

5న డయల్ యువర్ యూనివర్సిటీ

ఎంవీపీకాలనీ, జనవరి 3: ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతినెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ వర్సిటీ కార్యక్రమంలో ఈ నెల 5వ తేదీన జరుగుతుందని డిప్యూటీ రిజిస్ట్రార్ జె.ఆదిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు 0891 2844455 నంబరుకు శుక్రవారం ఉదయం 10.30 నుంచి 11.30 మధ్య ఫోన్ చేసి అధికారులతో నేరుగా మాట్లాడి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



వేడుకల్లో పాల్గొన్న ఏయూ అధికారులు, ఉద్యోగులు

ఎంవీపీకాలనీ, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆంధ్రవిశ్వవిద్యాలయం ముఖ్య పరిపాలనా భవనంలో మహాత్మాజ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలేల చిత్రపటానికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి సావిత్రిబాయిపూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్ ఫర్ యూ


- పోటీ పరీక్షలకు ఉపయోగం
- విద్యార్థుల కోసమూ యాప్స్

జీకే యాప్స్





ఎండాడ, జనవరి 3: స్మార్ట్ ఫోన్స్ వాడకంలో యాప్స్ కీలకంగా మారాయి. అనేక రకాలైన యాప్స్ ప్రస్తు తం అందుబాటులో ఉన్నాయి. ఇన్‌స్టాల్ చేసుకునే ముందు ఆయా యాప్‌ల గురించి పూర్తిగా తెలుసుకుంటే మంచిది. ఇంటర్నెట్ ద్వారా చదువులు, శిక్షణ తరగతులే అద్భుతం అనుకుంటే ప్రస్తుతం విజ్ఞానార్జనకు అనేక యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. వాటిని వినియోగించుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం లభిస్తుంది. పుస్తకాలతోనే కాదు స్మార్ట్‌ఫోన్‌తోనూ అన్ని తెలుసుకోవచ్చు. నేర్చుకోవాలనుకునే ప్రతి అంశానికి సంబంధించిన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఏయే యాప్స్ డౌన్‌లోడ్ చేసుకుంటే నాలెడ్జిని పెంచుకోవచ్చుననేది టెక్నాలజీ ఫీచర్‌లో తెలుసుకుందాం..



జీకే ఇండియా..

జీకే ఇండియా అనే యాప్ జనరల్ నాలెడ్జికి సంబంధించిన యాప్. 250కి పైగా పాత పరీక్షా పత్రాలు, జాతీయ స్థాయి పరీక్షలకు అవసరమైన 50 వేలకు పైగా ప్రశ్నలు ప్రతిరోజు అప్‌డేట్ అవుతుంటాయి. యాప్ పూర్తి సమాచారం కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఇండియాజీకు.నెట్‌లో చూడవచ్చు.

జనరల్ నాలెడ్జ్..

ఇది జీకేకు సంబంధించిన యాప్. ఇందులో 32 వేల ప్రశ్నలు వుంటాయి. ఇది నెట్ కనెక్షన్ ఉంటేనే పనిచేస్తుంది. ఈ యాప్ జనరల్ నాలెడ్జ్‌ను మరింతగా పెంచుకోవడానికి దోహదపడుతుంది. కరెంట్ అఫైర్స్‌కు సంబంధించిన వార్తలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాయి.



జనరల్ నాలెడ్జ్ అండ్ న్యూ కరెంట్ అఫైర్స్

ఈ యాప్ ద్వారా ప్రతిరోజు 52 వేలకు పైగా ప్రశ్నలు, జవాబులు అప్‌డేట్ అవుతుంటాయి. జాతీయ స్థాయిలో నిర్వహించే ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, పీవో వంటి అనేక పోటీ పరీక్షలతో పాటు డిఫెన్స్, బ్యాంకింగ్ రంగాలకు అవసరమైన అన్ని రకాల పరీక్షలకు ఈ యాప్ ద్వారా శిక్షణ పొందవచ్చును. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే జీఆర్ఈ, ఎస్ఏటీ, టోఫెల్, జీమ్యాట్ వంటి పరీక్షలకు అవసరమైన పదజాలాన్ని వర్డ్ లెర్నర్ ద్వారా నేర్చుకునే అవకాశం వుంది. ఆంగ్ల భాషా నైపుణ్యం మెరుగుపర్చుకోవడానికి అవసరమైన క్విజ్ వంటివి ఉన్నాయి.



కరెంట్ అఫైర్స్ క్విజ్, ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రిపరేషన్

ఈ యాప్స్ మెదడుకు పనిచెబుతాయి. జీకే, ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు సంబంధించిన యాప్‌లు. పలు అంశాలపైన ప్రశ్నలు డిఫెరెంట్ కేటగిరీల్లో సెలక్ట్ చేసుకునే అవకాశం ఉంది.





ఎడ్యుకేషనల్ యాప్స్...బెస్ట్ యాప్ బైజు

స్మార్ట్ ఫోన్లలో యాప్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత లైఫ్ స్టయిల్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రతి అవసరానికి ఒక్కో యాప్ సృష్టించబడుతుంది. ఇవి మనిషి జీవనశైలిని మరింత సుఖవంతం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల కోసం రకరకాల ఎడ్యుకేషనల్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఉత్తమ ఎడ్యుకేషన్ యాప్ బైజు.. ముందుగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకుంటే ఉచిత ట్రయల్ వెర్షన్ లభిస్తుంది. యాప్ నచ్చినట్లయితే సబ్‌స్క్రిప్షన్ తీసుకోవచ్చు. దేశీయంగా అనేక ప్రాంతాల్లోని స్థానిక భాషల్లోనే కంటెంట్ కనిపించడం విశేషం. దీంతో పాటు ఇటీవల పేరెంట్ యాప్‌ను అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల పనితనాన్ని చెక్ చేసుకునే అవకాశం వుంటుంది. ఈ యాప్‌లో విద్యార్థులు తమకు కావల్సిన కోర్సును సెలక్ట్ చేసుకుని పరీక్షలకు సన్నద్ధం కావచ్చు. సబ్జక్టును బట్టి పూర్తి సిలబస్‌ను కవర్ చేస్తుంది. కేవలం పరీక్షల ప్రాతిపదికన కాకుండా సబ్జక్టును అవగాహన చేసుకునేందుకు అవసరమయ్యే విధంగా పాఠాలను కవర్ చేస్తుంది. నీట్, జేఈఈ వంటి పరీక్షలకు హాజరయ్యేవారి కోసం సబ్జక్టును ఎనలైజ్ చేస్తూ అత్యుత్తమమైన ప్రిపరేషన్‌కు అవకాశం కలిస్తుంది. సాధారణ పరిజ్ఞానం వున్న విద్యార్థులు సైతం అర్థం చేసుకునే విధంగా వీడియో పాఠాలను రూపొందించారు. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్యాట్, యూపీఎస్సీ పరీక్షల్లో వచ్చే మాదిరి ప్రశ్నలను ఇస్తారు. ఈ యాప్ ప్రతి చాప్టర్‌కు మాక్ టెస్ట్ నిర్వహిస్తుంది. జేఈఈ, నీట్ పరీక్షల ఆధారంగా ప్రశ్నలుంటాయి. ఈజీ, డిఫికల్ట్ వంటి రకారకాల స్టేజ్‌లలో పరీక్షలు వుంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన స్టేజ్‌ను ఎంపిక చేసుకుని పరీక్ష రాయవచ్చు. 10+2 విద్యార్థులకు ఈ పరీక్షలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. విద్యార్థులు తమ సామర్థ్యాన్ని అంచనా వేసుకోవడానికి ఈ యాప్ చాలా ఉపయోగకరంగా వుంటుంది. ప్రిపరేషన్ తమ టార్గెట్‌ను రీచ్ అయ్యేలా ఉందో లేదో సరిచూసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారి అవగాహన శక్తిని బట్టి వారికి అనువైన లెర్నింగ్ మెథడ్స్‌ను నిర్ణయించుకునే సదుపాయాన్ని బైజు యాప్ కల్పిస్తుంది. 'ఐ ప్రొఫ్ బడ్డీ' ఇది కోర్సు లాంటి యాప్ ఇందులో సుమారు 35 వేల కోర్సులున్నాయి. అన్నిరకాల సబ్జక్టులకు సంబంధించిన సమాచారం లభిస్తుంది.

ఎన్‌టీఆర్ వైద్యసేవను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

రాష్ట్ర సీఈఓ రవిశంకర్ అయ్యనార్

ఎస్.రాయవరం, జనవరి 3 : పేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ ఎన్‌టీఆర్ వైద్యసేవను అమలు చేస్తోందని, ఇందులో ఏ ఆస్పత్రి యాజమాన్యమైనా పేదలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎన్‌టీఆర్ వైద్యసేవ రాష్ట్ర సీఈఓ రవి శంకర్ అయ్యనార్ అన్నారు. బుధవారం ఎస్.రాయవరం మండలంలో పర్యటించిన ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు లక్ష కుటుంబాలకు రూ.568 కోట్ల వ్యయం గల వైద్యసేవలను ప్రభుత్వం అందజేసిందని చెప్పారు.

రాష్ట్రంలో గుంటూరు, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, విశాఖపట్నంలో సుమారు 30 ఆస్పత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు గుర్తించగా, అందులో నాలుగు ఆస్పత్రులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని చెప్పారు. తాము గుర్తించిన ఆస్పత్రులపై మెడికల్ కౌన్సిల్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. సంబంధిత యాజమాన్యాలు, వైద్యులను కూడా క్రమశిక్షణ సంఘం ముందు హాజరుకావల్సివుంటుందన్నారు. ఎన్‌టీఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆస్పత్రుల జాబితాల నుంచి వీటిని తొలగిస్తున్నామన్నారు. తెల్ల రేషన్‌కార్డులున్న వారందరికీ సకాలంలో వైద్యసేవలందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిర్దేశించిన ఆస్పత్రుల్లో రోగులకు సేవలందించేందుకు వైద్యమిత్రలు కూడా అందుబాటులో వున్నారని, ఈ సేవలపై ప్రజల్లో కొంత అవగాహన పెరగాల్సిన వుందని అన్నారు. ఏడాదికి ఒక కుటుంబానికి రూ.2.5లక్షల విలువైన వైద్యసేవలను కార్పొరేట్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం అందజేస్తుందని ఆయన చెప్పారు.



ఎన్‌టీఆర్ వైద్యసేవ రాష్ట్ర సీఈవో రవిశంకర్ అయ్యనార్

దూర ప్రాంతాల నుంచి నగరానికి ప్రత్యేక సర్వీసులు

నేటి నుంచి ప్రారంభం

ద్వారకా బస్‌స్టేషన్, జనవరి 3: సంక్రాంతి సందర్భంగా వివిధ దూర ప్రాంతాల నుంచి విశాఖ వచ్చే ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ విశాఖ రీజియన్ యాజమాన్యం గురువారం నుంచి ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేయనుంది. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాల నుంచి విశాఖకు ప్రయాణికులను తెచ్చేందుకు ఈ ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. దూర ప్రాంతాల నుంచి విశాఖ వచ్చే షెడ్యూల్ సర్వీసులు ఉన్నప్పటికీ అంతకుమించి డిమాండ్ ఉండటంతో ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది.

గురువారం హైదరాబాద్ నుంచి విశాఖకు మూడు ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు నిర్ణయించింది

ఆంధ్రజ్యోతి ABN ముత్యాల ముగ్గుల పోటీ

- ఈ నెల 7న జిల్లాలో రెండుచోట్ల నిర్వహణ
- ప్రతి కేంద్రంలోనూ ముగ్గురికి బహుమతులు

విశాఖపట్నం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక, 'ఏబీఎన్' ఛానల్ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాయి. టాటా జెమినీ, సీఎంఆర్ షాపింగ్‌మాల్, గోల్డ్‌డ్రాప్ ఆయిల్, డిజిసెల్, అమృతబిందు సహకారంతో ఈనెల ఏడవ తేదీన నగరంలోని సీతమ్మధార టీపీటీ కాలనీలో గల శ్రీప్రకాష్ విద్యానికేతన్ ఆవరణతోపాటు, అనకాపల్లిలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఆదివారం ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి.

ముగ్గురు విజేతలకు బహుమతులు

ప్రతి కేంద్రంలో జరిగే పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందించనున్నారు. మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3 వేలు, మూడో బహుమతిగా రూ.2 వేలు అందించనున్నారు. జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన మహిళకు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

ఇవీ నిబంధనలు

- పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ముగ్గు, రంగులు వగైరా సామగ్రిని పోటీదారులే తెచ్చుకోవాలి.
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు మాత్రమే.

మరింత సమాచారానికి..

నగరంలోని శ్రీప్రకాష్ స్కూల్ ఆవరణలో నిర్వహించే పోటీలో పాల్గొనదలచినవారు 9985411639, 0891-2549123 నంబర్‌లకు, అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళలు 9985411656 నంబర్‌కు సంప్రతించవచ్చు.

బెంగళూరు-కామాఖ్య రైలు

అగర్తలా వరకు పొడిగింపు

విశాఖపట్నం: విశాఖ మీదుగా నడుస్తున్న బెంగళూరు క్యాంట్, కామాఖ్య హంసఫర్ రైలును అగర్తలా వరకు పొడిగించినట్టు వాల్తేరు డివిజన్ డీసీఎం కో ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అగర్తాల నుంచి ప్రారంభం కానున్న తొలి సర్వీసు బెంగళూరు క్యాంట్ వరకు ప్రత్యేక రైలు నడుస్తుందని, ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. 12504 నంబరు గల హంసఫర్ వారాంతపు రైలు ప్రతి మంగళవారం ఉదయం 5:00 గంటలకు అగర్తలాలో బయలుదేరి గురువారం ఉదయం తెల్లవారుజాము 2:10 గంటలకు విశాఖ చేరి తిరిగి ఇక్కడ నుంచి 2:20 గంటలకు బయలుదేరి అదే రోజు (గురువారం) రాత్రి 9:15 గంటలకు బెంగళూరు క్యాంట్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 12503 నంబరు గల హంసఫర్ వారాంతపు రైలు ప్రతి శుక్రవారం ఉదయం 10:15 గంటలకు మర్నాడు (శనివారం) ఉదయం 5:10 గంటలకు విశాఖ చేరుతుంది. తిరిగి ఇక్కడ నుంచి 5:30 గంటలకు బయలుదేరి సోమవారం ఉదయం తెల్లవారుజాము 3:45 గంటలకు అగర్తలా చేరుతుంది.

సీపీఎం మహాసభలు విజయవంతం చేయాలి

జగదాంబ సెంటర్, జనవరి 3: ఈ నెల 7, 8వ తేదీల్లో అచ్యుతాపుంలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా 22వ మహాసభలు విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు కోరారు. జగదాంబ సెంటర్ దరి ఎల్లమ్మతోటలో ఉన్న సీపీఎం కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తేదిన 3 గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సభల్లో పార్టీ విజయాలు, భవిష్యత్ కార్యాచరణ వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో వివి శ్రీనివాసరావు, బి.ప్రభావతి పాల్గొన్నారు.

నేడు మంత్రి పితాని సత్యనారాయణ రాక

విశాఖపట్నం, జనవరి 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కార్మిక శాఖ, శ్రీకాకుళం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పితాని సత్యనారాయణ గురువారం విశాఖ రానున్నారు. హోటల్ ఫెయిర్‌ఫీల్డ్ మారియట్‌లో ఓవర్సీస్ డెవలప్ మెంట్ సంస్థ విదేశీ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం జన్మభూమి సభకు ముఖ్యమంత్రితో కలిసి హాజరవుతారు.

విశాఖ కోసం బతికేవాళ్లం

జన్మభూమి సభలో మంత్రి అయ్యన్నపాత్రుడు

గోపాలపట్నం, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో మంత్రి అయ్యన్న చేసిన పలు వ్యాఖ్యలు ఆసక్తి నెలకొల్పాయి. బాజీ జంక్షన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల కోసం మంత్రి వివరిస్తూనే ప్రతిపక్షనేత జగన్‌పై చలోక్తులు విసురుతూ నవ్వులు పూయించారు. తన ఉపన్యాసంలో భాగంగా విశాఖ నగరాన్ని ఉద్దేశించి అయ్యన్న చేసిన వాఖ్యలపై నేతలు చర్చించుకున్నారు. నగరంలో విశాఖపై బతికేవారు ఉన్నారని, విశాఖ కోసం బతికేవారు ఉన్నారని, తాము మాత్రం విశాఖ కోసం బతికేవారమని చెప్పడంపై అందరూ చర్చించుకోసాగారు. ఈ మాట తమ రాజకీయ ప్రత్యర్థుల కోసం అన్నారా లేక అధికార పార్టీలోని మరొక వర్గాన్ని ఉద్దేశించి అన్నారా అని పలువురు గుసగుసలాడారు.

ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం, జనవరి 3: అల్లిపురం నేరేళ్లయకోనేరు సిరి వినాయకునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. ప్రసాద వితరణ జరిగింది.

భీమునిపట్నం
నియోజకవర్గం

భీమునిపట్నం - ఆనందపురం - మధురవాడ - పద్మనాభం - తగరపువలస - సాగర్‌నగర్ - సింహాచలం - పీఎం పాలెం

పాఠశాలకు సర్పంచ్ వితరణ

భీమునిపట్నం (రూరల్), జనవరి 3: మండలం తాళ్లవలస జడ్పీ ఉన్నత పాఠశాలకు సర్పంచ్ వెంకటరమణ వితరణ అందించారు. పాఠశాలకు మైక్‌సెట్, ఎలక్ట్రానిక్ బెల్, విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు.



సమస్యల పరిష్కారానికి విద్యుత్తు కార్మికుల ధర్నా

మధురవాడ, జనవరి 3: కార్మిక చట్టాలు ఉల్లంఘిస్తూ తమ సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు మధురవాడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా చేశారు. ఏపీ విద్యుత్తు కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ జాయింట్ ఏక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పదుల సంఖ్యలో కార్మికులు ప్లకార్డులు పట్టుకొని బుధవారం మధ్యాహ్నభోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం వైస్ చెర్మన్ కె.జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో 23,000 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు.ఈ కార్మికులనందరిని విద్యుత్ సంస్థలోకి తీసుకొని నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. అనుభవాన్ని, వయసును పరిగణలోకి తీసుకొని దశలవారీగా సర్వీసును క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు విధి నిర్వహణలో మృతిచెందితే రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.బిల్‌కలెక్టర్లకు, మీటర్ రీడర్లుకు పీస్‌రేటు విధానం రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో అవుట్‌సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దుచేయాలన్నారు.తమ సమస్యలను పరిష్కరించనట్లయితే 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయనున్నట్లు జగదీష్ హెచ్చరించారు.



మధురవాడ డీఈఈ కార్యలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

యువజనోత్సవాల్లో భీమిలి డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

భీమునిపట్నం, జనవరి 3: జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా, యూనివర్సిటీ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొని భీమిలి ప్రభుత్వ ఎస్‌వీఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పలు బహుమతులు గెలుచుకున్నారు. నగరంలోని ఏవీఎన్ కాలేజీలో నిర్వహించిన ఈ పోటీల్లో క్లాసికల్ డ్యాన్స్‌లో విద్యార్థిని ఎం.కొండ ద్వితీయ స్థానం పొందారు.

అలాగే, గ్రూప్ డ్యాన్స్‌లో వి.మౌనిక, ఎం.పావని, సీహెచ్.చిట్టిబాబు, పి.వరలక్ష్మి, జి.కనకరాజు, వి.రోహిణి తృతీయ స్థానం పొందారు. కాగా, వ్యాసరచన పోటీల్లో జి.అశోక్ తృతీయ, ఏకపాత్రాభినయంలో వి.రమణప్రసాద్ ద్వితీయ స్థానం పొందారు. విజేతలను బుధవారం ఆ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గ్లోరిదయాకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బి.హరిప్రసాదరావు అభినందించారు. అనంతరం, జన్మభూమి కార్యక్రమంలో బాగంగా గొల్లలపాలెంలో ఆరోగ్యం-పరిశుభ్రత-పౌష్టికాహారం అంశాలపై ప్రజలను ఆ కళాశాల లెక్చరర్ శామ్యూల్‌రాజు, ఎన్ఎస్ఎస్ పీవో హరిప్రసాద్ ఆధ్వర్యంలో వలంటర్లు చైతన్యవంతులను చేశారు.



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ గోరిదయాకుమారి

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

పద్మనాభం, జనవరి3: మండలంలోని రేవిడి జడ్పీ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఉప్పాడ రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమం సందర్భంగా ముందుగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండలంలోని రేవిడి, బి.తాళ్లవలస, సామయ్యవలస పాఠశాలల్లో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు మల్లీశ్వరి, సుభాషిణి, సూర్యకుమారిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎ.గంగరాజు, టీడీపీ నాయకుడు పి.అప్పలనాయుడు, ఆర్వీపురం జడ్పీ, ఎంపీపీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎండాడ, జనవరి 3: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని ఎండాడ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పాఠశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని, సావిత్రి బాయి జీవితాన్ని ఆదర్శంగా విద్యార్థులు పాటించాలని మహిళా ఉపాధ్యాయులు సూచించారు. సావిత్రి బాయిపూలే జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన, వృక్తత్వ పోటీలను నిర్వహించి అందులో విజేతలకు బహుమతులను పాఠశాల హెచ్ఎం రమేష్ అందజేశారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, దేముడు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



రిక్షా కాలనీలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కొమ్మాది, జనవరి 2: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక రిక్షాకాలనీ గురుకుల సాంఘిక సంక్షేమ ప్రతిభా కళాశాలలో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 186వ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయినులను సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఎస్.వి.రమణ, అధ్యాపకులు గణేష్‌పాత్రో, అప్పలనాయడు, రాంబాబు, నిర్మలరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం (రూరల్), జనవరి 3: తాళ్లవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవం బుధవారి నిర్వహించారు. ముందుగా సావిత్రి బాయి పూలేకు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయిని పి.రమాదేవిని ఉపాధ్యాయులు, బాలికలు సన్మానించారు.

అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ

భీమునిపట్నం (రూరల్), జనవరి 3: మండలం సింగనబంద, లక్ష్మీపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో హరిప్రసాదరావు ఇతర అధికారులు పాల్గొన్నారు. వీరు లక్ష్మీపురంలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైన ప్రాంతాన్ని సందర్శించారు. బాధితుడు కాళ్లసన్యాసికి రూ.5వేల నగదు అందించారు. గ్రామంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.అనంతరం లక్ష్మీపురం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌బాబు, మాజీ మండలాధ్యక్షుడు గాడు వెంకటప్పడు, సర్పంచ్ కరుభుక్త నాయుడు పాల్గొన్నారు.

250 పశువులకు చికిత్సలు

పద్మనాభం, జనవరి3: మండలంలోని మూడు గ్రామాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించిన పశువైద్య శిబిరాలలో 250 పశువులకు చికిత్సలు చేశారు. తునివలస, వెంకటాపురం, అయినాడల్లో ఈశిబిరాలు నిర్వహించగా పాండ్రంగి పశువైద్యాధికారి డాక్టర్ సురేష్ సేవలు అందించారు.

ఘనంగా ధనుర్మాస పూజలు

అల్లిపురం, జనవరి 2: వేంకటేశ్వర మెట్ట వద్ద నున్న బలిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని ధనుర్మాస పూజలు చేసారు. ఇందులో భాగంగా విశేష అర్చనలు, అభిషేకాలు చేశారు. ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం నుంచి సూరిశెట్టి రామారావు శిష్యుడు సింహాచలం బృందం ఆలపించిన భగవద్గీత, భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.

సినిమా గైడ్

తగరపువలస
తాతా : మళ్లీ రావా
చిట్టివలస
సప్తగిరి: ఏంసీఏ
గణేష్: హలో
మధురవాడ
దుర్గాదేవి: ఏంసీఏ

సంక్షిప్తం

నేడు వెంకటేశ్వర విద్యాపీఠ్‌లో ఫొటో ప్రదర్శన

మధురవాడ, జనవరి 3 : జీవీఎంసీ 5 వ వార్డు పరిధిలోని మధురవాడ వెంకటేశ్వరవిద్యాపీఠ్‌లో గురువారం సర్ సి.వి. రామన్ ఇన్‌స్పయిర్ ఇన్‌వెన్షన్ అండ్ డిస్కవరీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు సంస్థ చెర్మన్ వై.వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ ప్రదర్శనలో 150 దేశాలకు చెందిన శాస్త్రవేత్తల ఫొటోలుతో పాటు వారు కనిపెట్టిన అంశాలు వివరాలు కూడా ఉంటాయన్నారు. ప్రదర్శన గురువారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉంటుందన్నారు.మధురవాడ పరిసరాల్లోని పాఠశాలల విద్యార్థులు, తల్లితండ్రులు ప్రదర్శనను తిలకించాలని ఆయన కోరారు.

దూరప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసులు

మధురవాడ, జనవరి 3: నగర శివారు ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా సేవలు అందించడానికి మధురవాడ నుంచి దూరప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. మధురవాడ నుంచి వయా కారుషెడ్, కొమ్మాది కూడలి మీదుగా ప్రతి రోజూ అమలాపురం, భీమవరం, ప్రొద్దుటూరు, హైదరాబాద్, కడప, కర్నూలు, శ్రీశైలం తదితర ప్రాంతాలకు అల్ట్రాడీలక్స్, సూపర్‌లగ్జరీ బస్సులు నడుపుతున్నామని డీఎం వివరించారు.వీటికి రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందన్నారు. మరిన్ని వివరాలకు 7382915920, 8985073200 నంబర్లలో సంప్రతించాలని సూచించారు.

మెప్మా ఆధ్వర్యంలో కంప్యూటర్ ఉచిత శిక్షణ



కేంద్ర ప్రారంభిస్తున్న అప్పారావు

కంచరపాలెం : పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో జీవీఎంసీ 37వ వార్డు పరిధి కొండవాలు ప్రాంతం పెదకొత్తూరులో నిరుద్యోగులు, విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం టీడీపీ, బీజేపీ వార్డు నాయకులు గంకల అప్పారావు, కోరిబిల్లి విజయ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జీవీ ఎంసీ మెప్మా సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేడు షిర్డీసాయి పల్లకీ తిరువీధి

అల్లిపురం, జనవరి 2: స్థానిక వైర్లెస్ కాలనీ.. కోదండరామాలయకమిటీ ఆధ్వర్యంలో గురువారం షిర్డీసాయి పల్లకీ తిరువీధి మహోత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

భీమునిపట్నం నియోజకవర్గం

రేషన్ కోసం నిరీక్షణ

కొమ్మాది, జనవరి 3: గ్రామంలోని రేషన్‌షాప్ నంబర్ 402 వద్ద పండగ సరకుల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకూ నిల్చున్నా రేషన్ అందడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటే దుకాణం ఉండడం వల్ల నిరీక్షించాల్సి వస్తోందన్నారు.







రాయిపాలెంలో సీమంతం చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు...పక్కన చంద్రన్న కానుకలు అందిస్తున్న దృశ్యం



అయినాడలో ప్రసంగిస్తున్న ప్రత్యేకాధికారి వసంతరాయులు

మూడున్నరేళ్లలో రూ.46 కోట్లతో అభివృద్ధి

జన్మభూమి సభలో మంత్రి గంటా

భీమునిపట్నం, జనవరి 3: మూడున్నరేళ్లలో భీమిలి జోన్‌లో రూ.46 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. భీమిలి జోన్ రాయిపాలెంలో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు వార్డు సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో తాను రాయిపాలెం ప్రజలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, హైస్కూల్‌కు కొత్త భవనం నిర్మించడానికి హామీ ఇచ్చానని గుర్తుచేస్తూ.. త్వరలో ఆ రెండు పనులు కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ వార్డులో రూ.65 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని చెప్పారు. తొలుత, భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు ఆపండి పోస్టర్‌ను ఆవిష్కరించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. చంద్రన్న కానుకలు అందించారు.

మరోసారి ఫిర్యాదు వస్తే క్షమించను

రాయిపాలెం జన్మభూమి సభలో చాలా మంది కార్డుదారులు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ రేషన్‌డిపో వద్ద నిలుచున్నా వేలిముద్రలు పడడంలేదని సాకు చెప్పి డీలరు తమకు సరకులు ఇవ్వడం లేదని మంత్రి గంటా శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ, వేలిముద్రలు పడనివారికి, ఐరిస్ తీయమని చెప్పాం, అప్పటికీ కాకపోతే అటువంటి కార్డుదారులకు సరకులు ఇవ్వడానికి సంబంధిత గ్రామస్థాయి అధికారికి ఆథరైజేషన్ ఇవ్వడం జరిగింది. ఆ అధికారి వేలిముద్రతో అటువంటివారికి రేషన్ సరకులు ఇవ్వాల్సిందేనని చెప్పారు. మరెందుకు ఇక్కడ ఇవ్వడం లేదని సంబంధిత సీఎస్‌డీటీని ఆయన మందలించారు. ఇటుపై ఎక్కడినుంచి అయినా రేషన్ సరకులు ఇవ్వడం లేదని ఫిర్యాదు వస్తే క్షమించమని హెచ్చరించారు. అలాగే, రాయిపాలెంలో 26 మంది పేద మహిళలు తమకు పక్కాగృహాలు కట్టుకోడానికి అవకాశం ఇవ్వాలని మంత్రి గంటా శ్రీనివాసరావును కోరగా, వారందరికీ ఇళ్లు మంజూరుచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి వైవీ అనురాధ, టీడీపీ నియోజకవర్గ నేత చిక్కాల విజయ్‌బాబు, గాడు అప్పలనాయుడు, భీమిలి, తగరపువలస జోన్ల టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు, కొప్పల రమేష్, రాయిపాలెం టీడీపీ నాయకులు డెక్కతి సూర్యనారాయణ, వుడా ఎస్టేట్ ఆఫీసరు, టీడీపీ నాయకుడు కోరాడ రాజబాబు, భీమిలి జడ్పీ బి.సన్యాసినాయుడు, ఐసీడీఎస్ సీడీపీవో డి.వెంకటేశ్వరి, యూసీడీ టీపీవో శ్రీనివాసరావు, గిడుతూరి శ్రీనివాసరావు, భీమిలి, ఆనందపురం, పద్మనాభం టీడీపీ నాయకులు బొండా నర్సింహమూర్తి, కోండ్రు కృష్ణ, బి.ఆర్.బి.నాయుడు, గొర్రిపోటు ఎర్రినాయుడు, భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందవరపు కుమార్ పాల్గొన్నారు.

సభలను సద్వినియోగం చేసుకోవాలి

భీమునిపట్నం,జనవరి 3: జన్మభూమి-మా ఊరు గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యరబాల కృష్ణవేణి కోరారు. మండలంలోని నిడిగట్లు, కె.నగరపాలెంలలో బుధవారం జరిగిన గ్రామ సభల్లో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.. గ్రామాలలో సమస్యలు తెలుసుకోవడం అధికారులు అక్కడికక్కడే పరిష్కరించడానికి ఇదో వేదికని ఆమె అన్నారు. ఈ సందర్భంగా నిడిగట్టులో గర్భిణులకు ఆమె సీమాంతాలు చేశారు కె.నగరపాలెం సభలో కూడా పాల్గొన్నారు. ఈ సభల్లో కె.నగరపాలెం, నిడిగట్టు సర్పంచ్‌లు గరికిన సుధ, గజ్జి అచ్చియ్యమ్మ, ఎంపీటీసీ సభ్యుడు పోతిన శివకుమార్, భీమిలి మండల తహసీల్దార్ గంగాధరరావు, టీడీపీ భీమిలి మండల అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, పార్టీ నాయకులు యరబాల అనిల్‌ప్రసాద్, గరికిన కింగ్, గజ్జి రాజు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆనందపురం జనవరి 3: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బి.మణిశంకర్‌నాయడు అన్నారు. మండలంలోని వేములవలస, శిర్లపాలెం, చందక పంచాయతీల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు జరిగాయి. వేములవలసలో తహసీల్దార్ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు .త్వరలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ల స్థలాలు అందజేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు మాట్లాడుతూ వేములవలస రెవెన్యూ సర్వే నంబర్ 155లో 11.2 ఎకరాలు కొండ పోరంబోకు ప్రభుత్వ భూమి ఉందన్నారు. అయితే వెల్లంకి పంచాయతీ రెవెన్యూ పరిధిలోని 292లో స్థలమని పేర్కొంటూ కొంత మందికి ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చారని పేర్కొంటున్నారన్నారు. దీనిపై రెండు పంచాయతీలకు రెవెన్యూ అధికారులు సర్వే జరిపి పక్కాగా హద్దులు నిర్ణయించి పంచాయతీ స్థలాన్ని అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, స్కాలర్‌షిఫ్ ధ్రువపత్రాలు అందజేశారు.అనంతరం గ్రామంలోని గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు.కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామరాజు, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, మాజీ మండలాధ్యక్షుడు కోరాడ రాజబాబు, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, నాయకులు బి.ఆర్.బి.నాయుడు, చెన్నా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.అలాగే చందకలో ఎంపీడీవో బి.అరుణశ్రీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పాండ్రంకి అప్పలరాజు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరుపై అవగాహన

సింహాచలం, జనవరి3: జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై 72వ వార్డు పరిధిలో అంబేద్కర్ కాలనీ(ఎస్సీ కాలనీ)వాసులకు టీడీపీ వార్డు అధ్యక్షుడు పి.వి. నరసింహం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమ లక్ష్యాలను చంద్రబాబు మాట్లాడిన వీడియో ద్వారా చూపించారు. అనంతరం పాల్గొన్న మహిళలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు దొంతల సంతోష్, టీడీపీ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు గండ్రెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పద్మనాభం, జనవరి3: సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వం జన్మభూమి-మన ఊరు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని జన్మభూమి కార్యక్రమం భీమిలి నియోజక వర్గం ప్రత్యేకాధికారి వసంతరాయులు అన్నారు. మండలంలోని అయినాడలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం, సంతోషం అందించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరికీ రూ.10వేలు ఆదాయం పొందేందుకు కూడా పథకాలు అమలవుతున్నాయన్నారు. ఈసందర్భంగా తునివలస, వెంకటాపురం తదితర గ్రామాలలో జన్మభూమి సభలు నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తునివలస గుర్తింపు పొందడానికి కృషిచేసిన మండలస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులందరినీ సర్పంచ్ ఆర్.ఎ.ఎన్ మూర్తి ఘనంగా సన్మానించారు. అయినాడలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న ఉపకారవేతనాలు తదితర వాటిని పంపిణీ చేశారు. ఈసభల్లో ఎంపీపీ కె.పద్మ, జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, మండల ప్రత్యేకాధికారి డి.నాగేశ్వరరావు, తహసీల్దారు కె.రమాదేవి, ఏఈ ఉమామహేశ్వరరావు, డీఆర్‌పీ ఎన్.సంతోషం, సర్పంచ్‌లు కె.రామేశ్వరరావు, మూర్తి రమణ, ఎంపీటీసీ సభ్యులు కె.లీలావతి, ఆర్.గౌరి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ధ్వజం

తగరపువలస, జనవరి 3: గ్రామపరిధిలో బుధవారం రెండు చోట్ల జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. బంగ్లామెట్టలో నీటి సమస్య తీవ్రంగా ఉందని ఎన్నోసార్లు వినతిపత్రాలు అందిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామంలో మంచినీటి పథకం నిర్మించాలని కోరారు. అదే విధంగా చిల్లపేటలో కూడా అధికారుల తీరు పట్ల విమర్శలు వచ్చాయి. సమస్యలను పట్టించుకోవడం లేదని సమస్యలు గాలికి వదిలేస్తున్నారని అన్నారు. వెంకటరెడ్డి ఇతర నాయకులు అధికారులపై విమర్శలు గుప్పించారు. జడ్పీ బి.సన్యాసినాయుడు మాట్లాడుతూ తగరపువలసలో కాల్వలు నిర్మిస్తుండడం వల్ల నీటి గొట్టాలు వేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు.

నగదు కోసం నగరానికి...

మళ్లీ మూతపడుతున్న ఏటీఎంలు

బ్యాంకు ఖాతాదారుల ఇక్కట్లు

సాగర్‌నగర్, జనవరి 3: తీర ప్రాంత గ్రామాలైన సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం లో ఏటీఎంలు మూతపడి వుండడంతో నగదు కోసం బ్యాంకు ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ పెద్దనోట్ల రద్దు రోజులు తలపిస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. శివారు గ్రామాల్లోని ఎస్‌బీఐ ఏటీఎం, మరో రెండు బ్యాంకుల ఏటీఎంలు మూతపడి ఉండడంతో బ్యాంకు ఖాతాదారులు నగదు కోసం నగరానికి పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



[redacted] వార్తలు




మాట్లాడుతున్న చంద్రశేఖర్

సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

కొమ్మాది, జనవరి 3: విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని జిల్లా గురుకుల కో-ఆర్డినేటర్ ఆర్.డి.వి. చంద్రశేఖర్ అన్నారు. స్థానిక రిక్షాకాలనీలో ఉన్న గురుకుల సాంఘిక సంక్షేమ ప్రతిభా కళాశాలలో ఈ-గ్రంథాలయాల గురించి రెండురోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి 30 మంది లైబ్రేరియన్లు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ రూపవతి తెలిపారు. కార్యక్రమంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ భ్రమరాంబ, జవహర్ నవోదయా రిసోర్స్ పర్సన్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన ట్రాఫిక్‌తో ఇక్కట్లు



కొమ్మాది, జనవరి 3: రేవళ్లపాలెం మీదగా బక్కన్నపాలెం వుడా మాస్టర్ ప్లాన్ రహదారిలో కల్వర్టు నిర్మాణం జరుగుతోంది. దీంతో ద్విచక్రవాహనాలు వెళ్లడానికి అనువుగా తాత్కాలిక రహదారి నిర్మించారు. బుధవారం ఈ రహదారిలో సిమెంట్ బస్తాల లోడుతో వచ్చిన లారీ కూరుకుపోయింది. దీంతో అటుగా వెళ్లే వాహన రాకపోకలు మూడు గంటలపాటు నిలిచిపోయాయి. ఉదయం కళాశాలలు, ఆఫీసులకు వెళ్లే సమయం కావడం చాలా మంది ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీలోని సిమెంట్ బస్తాలను కిందకు దించి, లారీని అక్కడి నుంచి తొలగించి వాహన రాకపోకలకు మార్గం సుగుమం చేశారు.

కారుడ్రైవర్ కోసం గాలింపు

తాటిచెట్లపాలెం, జనవరి 3 : ఆచూకీ తెలియని కారు డ్రైవర్ కోసం ఎయిర్‌పోర్టు పోలీసులు గాలి స్తున్నారు. ఎన్ఏ డీ కొత్త రోడ్డులోని గణేష్ నగర్‌కు చెందిన పనసా వెంకటరమణారావు 2015, మే 2న ఇంట్లో ఉన్న బంగారం, కాగితాలు తీసుకొని పరారయ్యాడు. దీనిపై అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కారు డ్రైవర్ అచూకీ తెలిస్తే ఎయిర్‌పోర్టు పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

సంక్షిప్తం

అందని ఈసీలు, పబ్లిక్ కాపీలు

▸▸ వెబ్‌సైట్ మొరాయింపు



వెబ్‌సైట్ ఎర్రర్ చూపిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ల శాఖ జనవరి 1వ తేదీ నుంచి ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు(ఈసీలు), పబ్లిక్ డాక్యుమెంట్ కాపీలు వెబసైట్ నుంచి ఉచితంగా తీసుకోవచ్చునని చేసిన ప్రకటన అమల్లోకి రాలేదు. ఎప్పటిలాగే వీటి కోసం మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవలసి వస్తోంది. సర్వర్ సహకరించకపోవడం వల్ల వాటి జారీలో జాప్యం జరుగుతోంది. ఇటీవల కాలంలో ప్రభుత్వం అన్ని సేవలను ఆన్‌లైన్ చేస్తోంది. ఎవరైనా సలువుగా పనిచేసుకోవచ్చునని చెబుతోంది. అందుకు తగినట్టుగా సర్వర్ సామర్థ్యం పెంచడం, వెబ్‌సైట్లు సమర్థంగా పనిచేయించడంపై దృష్టి పెట్టడం లేదు. దాంతో అటు ఆన్‌లైన్‌లో పని జరగక, ఇటు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్థిరాస్తుల లావాదేవీలకు సంబంధించి ఈసీలు చాలా కీలకం. ఒక ఆస్తిని కొంటున్నపుడు అది అమ్ముతున్న వ్యక్తి పేరు మీద రిజిష్టరై ఉందా? లేదా? ప్రస్తుతం దానికి యజమాని ఎవరు? అనే విషయాలు తెలుస్తాయి. అందుకని ప్రతి కొనుగోలు దారుడు వాటి కోసం దరఖాస్తు చేసుకుంటారు. ఇప్పటివరకు నిర్ణీత రుసుము మీ-సేవలో చెల్లిస్తే రెండు మూడు రోజుల్లో అందేవి. జనవరి 1 నుంచి ఆన్‌లైన్‌లో ఉచితంగా ప్రింట్ తీసుకోవచ్చునని ప్రకటించడంతో చాలా మంది ఊపిరి తీసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సిబ్బంది కూడా ఈసీల పనిభారం తగ్గుతుందని భావించారు. కానీ వెబ్‌సైట్ సహకరించకపోవడం, ఎర్రర్ చూపించడంతో అంతా మీ-సేవా కేంద్రాలకే వెళుతున్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించి, వైబ్‌సైట్ మొరాయించుకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జన్మభూమిలో జి.భీమవరానికి 15వ స్థానం

కశింకోట, జనవరి2: జన్మభూమి నిర్వహణలో విశాఖ జిల్లా కశింకోట మండలంలోని జి.భీమవరం గ్రామానికి 15వస్థానం దక్కింది. వీడియో కాన్ఫరెన్స్‌లో ఈవిషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా ప్రస్తావించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు ఆటలపోటీలు, మహిళలకు ముగ్గులపోటీలు, మాఊరి వంట, వ్యాసరచన పోటీలు, ప్రతిజ్ఞ, అభ్యుదయ రైతులకు సత్కారం వంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను జి.భీమవరం గ్రామానికి 15వస్థానం కేటాయించారని తహసీల్దార్ కె.జ్ఞానవేణి చెప్పారు. ఈ నేపథ్యంలో అధికారులను అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రంలో అనకాల్లి నియోజకవర్గంలోని జి.భీమవరం గ్రామానికి 15వస్థానం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని మంచిఫలితాలు సాధించేవిధంగా అధికారులు, జన్మభూమికమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు.



బస్ నిండిపోవడంతో ఇంకోక బస్ కోసం వేచి ఉన్న విద్యార్థినులు



నిత్యం ఇదీ పరిస్థితి..

బస్ కోసం ఫీ(పా)ట్లు

▸▸ కళాశాలల రాకపోకల సమయంలో తక్కువ సర్వీసులు

▸▸ వారి సహనానికి, సాహసానికి నిత్యం పరీక్షే

▸▸ ఫుట్‌బోర్డులపై పదుల సంఖ్యలో వేలాడుతూ వెళ్తున్న వైనం

పేద, మధ్య తరగతి విద్యార్థులు బస్‌లపైనే కళాశాలలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఊరు చివరున ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలకు వందల మంది విద్యార్థులు ఆర్టీసీ బస్‌లపై వెళ్లి వస్తుంటారు. ఆ సమయాల్లో పరిమిత సంఖ్యలో బస్‌లు ఉండడంతో ఫీట్లు చేయాల్సి వస్తోంది. బస్ నిండిపోగా ఫుట్‌బోర్డులపై వేలాడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఇళ్లకు వెళ్లే సమయంలోనూ బస్‌లు నిండిపోవడంతో గంటల కొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది.

ద్వారకాబస్‌స్టేషన్, జనవరి 3: కళాశాలల సమయం ముగిసిన తరువాత సాయంత్రం వేళల్లో ఆర్టీసీ ద్వారకా బస్‌స్టేషన్‌నుంచి ఇంటికి వెళ్లాలనుకునే విద్యార్థుల సహనానికి, సాహసానికి రోజూ పరీక్షే. తాము ఎక్కాల్సిన బస్సు ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూస్తూ గంటల తరబడి బస్ బేలో నిలిచి ఉండటం, బస్ వచ్చిన తరువాత అందులోకి ఎక్కేందుకు సాహసించడం, వీలు కుదరక పోతే తరువాత బస్ వచ్చేవరకు ఎదురు చూడటం, అందులోనూ ఎక్కేందుకు వీలుకాకుంటే మరోకటి వచ్చేవరకు వేచి ఉండడం విద్యార్థులకు నిత్యకృత్యమైంది. ఇందులో అమ్మాయిలకు మినహాయింపేమీ లేదు. ఆర్టీసీ ద్వారకా బస్‌స్టేషన్, ఆశీల్‌మెట్ట బస్టాపు, జీవీఎంసీ ఎదురు గాంధీ విగ్రహం దగ్గర బస్టాపులలో ప్రతి రోజూ సాయంత్రం నాలుగున్నర నుంచి ఆరున్నర గంటల వరకు ఇదే పరిస్థితి. స్టూడెంట్ బస్‌పాస్‌లు తీసుకుని బస్‌ల మీద రాక పోకలు సాగించే విద్యార్థులు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రముఖ కార్పొరేట్ కళాశాలలు, ఆర్టీసీ ద్వారకా బస్ స్టేషన్ చుట్టూ కేంద్రీకృతమై ఉండడం, కళాశాలలు పనిచేసే సమయం ఒకే విధంగా ఉండడం. సాయంత్రం ఒకే సమయంలో కళాశాలలు ముగియడం వల్ల, విద్యార్థులు ఇళ్లకు వెళ్లేందుకు గాను దగ్గరలో ఉన్న ఆర్టీసీ కాంప్లెక్సు, ఆశీల్‌మెట్ట జంక్షన్ బస్టాపులకు చేరుకుంటున్నారు. ఒకే సమయంలో వేలాది మంది విద్యార్థులు చేరుకుంటారు. అందుకు తగ్గట్టుగా ఆసమయంలో ఆర్టీసీ బస్‌లు ఉండడం లేదు. వచ్చిన బస్‌కుఎదురుగా పరుగులు తీసిన వారు, సాహసాన్ని ప్రదర్శించిన వారు బస్ ఎక్కగలుగుతున్నారు. రిస్క్ తీసుకున్నవారు ఫుట్‌బోర్డుమీద వేలాడుతూ ప్రయాణిస్తున్నారు.

ఆర్డినరీ సర్వీసులు తక్కువ

స్టూడెంట్ బస్‌పాస్‌లు ఉన్న విద్యార్థులు ఆర్డినరీ బస్సుల్లో మాత్రమే ప్రయాణించాలి. ఉదయం తమ ప్రాంతాల నుంచి కాంప్లెక్సుకు వచ్చే ఆర్డినరీ బస్సులపైనే విద్యార్థులు వస్తుంటారు. వస్తున్నారు. తాముున్న ప్రాంతం నుంచి డైరక్ట్ బస్సు కుదరకపోతే కనెక్టవిటీ బస్సులను ఉపయోగించి కళాశాలలకు చేరుకుంటున్నారు. సాయంత్రం నాలుగున్నర నుంచి విద్యార్థులు బస్టాపులకు రావడం మొదలవుతుంది. ఏడెనిమిది కార్పొరేట్ కళాశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు ఒక్కసారిగా బస్టాపులకు రావడం, తమ షెడ్యూల్ సమయం ప్రకారం ఆర్టీసీ ఆర్డినరీ వాహనాలు రావడంతో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. విశాఖ రీజియన్ పరిధిలో లక్షా 30 వేల స్టూడెంట్ పాస్‌లను ఆర్టీసీ అధికారులు జారీ చేశారు. నగరానికి కేంద్రంగా ఉన్న ఆర్టీసీ కాంప్లెక్సు పరిసరాల కళాశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

నామమాత్రంగా బడిబస్సులు

విద్యార్థులకు ప్రత్యేకించి సాయంత్రం వేళల్లో 40 బస్సులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. అవి విద్యార్థులకు ఎంతమాత్రం సరిపోవడంలేదు. కళాశాల నుంచి సాయంత్రం నాలుగున్నర గంటలకు బయల్దేరే విద్యార్థులు ఆరేడు గంటల వరకు ఇళ్లకు చేరుకోలేక పోతున్నారు. తగిన విధంగా రవాణా సౌకర్యాలు లేక పోవడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చింది. ఈ సమస్య తాత్కాలిక పరిష్కారానికి గాను సాయంత్రంవేళ కనీసం వంద బడి బస్సులు నడిపాలి. ఈ సమయంలో సిటీలో ఆర్డినరీ బస్‌ల సంఖ్య పెంచాలి. అమ్మాయిలకు ప్రత్యేక బస్‌లు నడపాలి. ఈ దిశగా ఆర్టీసీ అధికారులు ఆలోచించాలని విద్యార్థులు కోరుతున్నారు.

సంక్షోభంలో ఉన్నా సంక్షేమ పథకాలు

▸▸ పేదల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం

▸▸ 'జన్మభూమి-మా ఊరు'లో మంత్రి అయ్యన్న



గర్భిణులకు సీమంతం చేస్తున్న మంత్రి అయ్యన్న

ఆరిలోవ, జనవరి 3 : రాష్ట్రం సంక్షోభంలో ఉన్నా 130 సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న ఘనత చంద్రబాబునాయుడికే దక్కిందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి అయ్యన్న పాత్రుడు అన్నారు. ఆరిలోవ ఒకటో వార్డులో వార్డు అధ్యక్షుడు పి.ధర్మారావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు.
తొలుత మంత్రి అయ్యన్న, జన్మభూమి ప్రత్యేక అధికారి అనురాధ, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, చినగదిలి తహసీల్దార్ భాస్కరరెడ్డి, కార్యకర్తలు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి అయ్యన్న మాట్లాడుతూ ఇంటి పెద్ద అనుకోకుండా మృత్యువాత పడితే ఆకుటుంబానికి రూ.5లక్షల చంద్రన్న బీమా పథకం కింద అందిస్తున్నారన్నారు. ఫిబ్రవరి నుంచి పేద పెళ్లికుమార్తె పెళ్లి ఖర్చు కింద రూ.50వేల ఆర్థిక సాయం అందించనున్నట్టు తెలిపారు. పేదలు పండగ చేసుకోవడానికి వీలుగా ముస్లింలు, క్రిస్టియన్లు, హిందువులకు చంద్రన్న కానుకలు అందిస్తున్నారన్నారు. అదే విధంగా అందరికీ ఇల్లు కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అనంతరం ఆయన సంక్రాంతి కానుకులు, 227 మందికి కొత్త రేషన్ కార్డులు, 129 మందికి పింఛన్లు అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

త్వరలో సాధికార మిత్రలకు సెల్‌ఫోన్లు


▸▸ మంత్రి గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, జనవరి 3: జన్మభూమి కార్యక్రమం ముగిసిన తర్వాత సాధికార మిత్రలందరికీ సెల్‌ఫోన్లను ప్రభుత్వం అందించనుందని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి జోన్ రాయిపాలెంలో బుధవారం జరిగిన జన్మభూమి-మా ఊరు వార్డు సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా పరిపుష్టంగా వుండాలన్న ప్రధాన ధ్యేయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ సాధికార మిత్రలను నియమిస్తున్నారని చెప్పారు. ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికార మిత్ర వుండేలా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తెలియజేయడం, ఆయా కుటుంబాలలో అర్హతకలిగిన వారికి ఆయా సంక్షేమ ఫలాలు అందేలా చేయడంలో ఈ సాధికార మిత్రలు ప్రధాన భూమిక పోషిస్తాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం నెలకు రూ.10వేలు ఆదాయం పొందేలా చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. జన్మభూమి కార్యక్రమం అనంతరం సాధికార మిత్రలకు శిక్షణ తరగతులు, సెల్‌ఫోన్లు అందిస్తామని చెప్పారు.

2 రోజులు...3 సభలు

» నేటి నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

» ఇచ్ఛాపురం, ధర్మసాగరం, బొబ్బిలిలో జన్మభూమి-మావూరు సభలు



విశాఖపట్నం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం విశాఖపట్నం రానున్నారు. రెండు రోజుల పాటు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో జరిగే జన్మభూమి - మావూరు కార్యక్రమాలకు హాజరు కానున్నారు. సీఎం గురువారం మధ్యాహ్నానికి విశాఖ చేరుకొంటారు. ప్రత్యేక హెలీకాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమానికి హాజరవుతారు. సాయంత్రానికి విశాఖ చేరుకొని పోర్టు గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు. శుక్రవారం ఉదయం విశాఖ జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం ధర్మసాగరంలో జరిగే జన్మభూమి సభకు హాజరై ప్రసంగిస్తారు. అదే రోజు అక్కడ నుంచి హెలికాప్టర్‌లో విజయనగరం జిల్లా బొబ్బిలి చేరుకొని రాజా కళాశాల మైదానంలో జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

సీఎం పర్యటన షెడ్యూల్ ...

ముఖ్యమంత్రి గురువారం 11.45 గంటలకు గన్నవరంలో ప్రత్యేక విమానంలో బయలుదేరి 12.30 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. 12.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలోని జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూలు మైదానానికి చేరుకుంటారు. 1.55 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. 4.30 గంటల వరకు జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొంటారు. 4.35 గంటలకు రోడ్డు మార్గంలో ఇచ్ఛాపురం హెలీప్యాడ్‌కు చేరుకొని అక్కడ నుంచి 4.40 గంటలకు హెలీకాప్టర్‌లో 5.40 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. 6 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి 6.20 గంటలకు పోర్టు గెస్ట్ హౌస్‌కు చేరుకొని రాత్రి బస చేస్తారు.

రేపటి పర్యటన...

విశాఖ పోర్టు గెస్ట్ హౌస్ నుంచి నేవల్ కోస్టల్‌ఏరియాకు రోడ్డుమార్గంలోవెళ్లి శుక్రవారం ఉదయం 9.25 గంటలకు ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి జిల్లాలో నర్సీపట్నం నియోజకవర్గం ధర్మసాగరం గ్రామానికి 9.55 గంటలకు చేరుకుంటారు. 12.30 గంటల వరకు అక్కడ జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొంటారు. ఒంటి గంట వరకు అక్కడే విశ్రాంతి తీసుకుంటారు. 1.10 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 1.50 గంటలకు విజయనగరం జిల్లా బొబ్బిలి గ్రోత్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 2 గంటలకు రాజా కళాశాలలో జరిగే జన్మభూమి సభకు హాజరై 4.30 గంటల వరకు అక్కడే వుంటారు. 4.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి బొబ్బిలి గ్రోత్‌సెంటర్‌లో హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 4.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 5.15 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. 5.20 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి అమరావతి వెళతారు.

ఆర్.కృష్ణయ్య వైఖరి గర్హనీయం

» విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు



విలేఖరులతో మాట్లాడుతున్న పోలాకి శ్రీనివాసరావు, సంఘ నేతలు

జగదాంబ సెంటర్ : విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులను తొలగిస్తామని వాఖ్యలు చేసిన గౌరవ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు అన్నారు.

వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో తెలుగు రాష్ట్రాలకు గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కృష్ణయ్యను తొలగించి ఏపీకి చెందిన వ్యక్తిని నియమించాలని తీర్మానం జరిగిందన్నారు. తమను తొలగించే అధికారం గౌరవ అధ్యక్షుడిగా ఆర్.కృష్ణయ్యకు లేదన్నారు. ఆయన తెలంగాణ నాయకుడు, ఏపీలో పెత్తనం చెల్లదన్నారు. ఏపీలో కాపులను బీసీల్లో చేర్చే విషయంలో తాము మద్దతు తెలుపుతున్నామనే అపోహతో తొలగించామని ఆయన అనడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీని రద్దు చేసే అధికారం కృష్ణయ్యకు లేదన్నారు. గతంలో కాపులను బీసీల్లో చేరుస్తామని ప్రకటించినపుడు ఆయన ఎందుకు నోరు మెదపలేదన్నారు. తెలంగాణలో పనిచేస్తున్న 1250 మంది ఆంధ్ర ఉద్యోగుల సమస్యలపై ఆయన ఏనాడూ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు నిందలు మోపి తమను పదవుల నుంచి తప్పించాలని చూడటం సరికాదన్నారు. త్వరలో ఏపీకి చెందిన మేధావిని గౌరవ అధ్యక్షుడిగా కమిటీ నియమిస్తుందని చెప్పారు.

అత్యాచార బాధిత బాలికకు పలువురి పరామర్శ

మహారాణిపేట, జనవరి 3 : అత్యాచారానికి గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మూగ, చెవిటి గిరిజన బాలికను బుధవారం వేర్వేరు సమయాల్లో మాజీ మంత్రి పి.బాలరాజు, వైసీపీ మహిళా నేతలు, ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ గంటా హైమావతి పరామర్శించారు. దువ్వాడలోని వీఎస్ఈజెడ్‌లో ఈ నెల 30న చింతాడ విశ్వనాథం (45) అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధిత బాలికను ఈ నెల 2న చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ బాధితురాలికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తప్పక బాలిక, ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. బాలరాజు వెంట మంత్రి రాజశేఖర్, సతీష్ తదితరులు ఉన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్‌పర్సన్ హైమావతి మాట్లాడుతూ ఇది దారుణమైన సంఘటన అన్నారు. బాధితురాలికి సహాయం అందిస్తామన్నారు. మాతాశిశు సంక్షేమ శాఖ సంస్థ ఆధ్వర్యంలోని సఖి వన్ స్టాఫ్ సెంటర్‌నుంచి న్యాయ, వైద్య సహాయాలను అందిస్తామన్నారు. ఆమె వెంట కమిషన్ సభ్యులు కేశల అప్పారావు, పీవీవీ ప్రసాద్, కేఎల్ మనోహర్‌రావు తదితరులు ఉన్నారు.

దీన్ని నిర్భయ కేసుగా నమోదు చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని వైసీపీ మహిళా నేతలు అన్నారు. ఐఏఎస్ పర్యవేక్షణలో నడుస్తున్న సంస్థలో ఇటువంటి దారుణాలు జరగడం దురదృష్టకరంఅన్నారు. బాధితురాలికి ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. బాధితురాలిని పరామర్శించిన వారిలో వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త పసుపులేటి ఉషా కిరణ్‌తో పాటు పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.



బాలికతో మాట్లాడుతున్న బాలరాజు



వైసీపీ నేతలు గౌరి, ఉషాకిరణ్ తదితరులు



బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రతినిధులు

ఇద్దరు డీసీపీలకు జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి

విశాఖపట్నం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) టౌన్‌ప్లానింగ్ విభాగంలో డీసీపీలుగా పనిచేస్తున్న బీరా సురేష్‌కుమార్, ఎ.ప్రభాకరరావులకు డిప్యూటీ డైరెక్టర్ స్థాయి నుంచి జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సురేష్‌కుమార్ జోన్-2, జోన్-3 డీసీపీగానూ, ప్రభాకరరావు జోన్-1, భీమిలి జోన్ డీసీపీగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పదోన్నతి పొందిన ఇద్దరినీ జీవీఎంసీలోనే కొత్తగా మంజూరు చేసిన సిటీప్లానర్ పోస్టుల్లో భర్తీ చేసింది.

సిటీ డైరీ

» హోటల్ మారియట్ ఫెయిర్ ఫీల్డ్‌లో ఉదయం 10 గంటలకు జరుగుతున్న సదస్సులో మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొనున్నారు.

» జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రిలే నిరాహారదీక్ష

హిందూ ధర్మాన్ని దెబ్బ తీసేందుకు కుట్ర

» హిందూ ధర్మ రక్షా సమితి ప్రతినిధి శ్రీరామ్



మాట్లాడుతున్న శ్రీరామ్ తురగా

జగదాంబ సెంటర్ : విజయవాడలో దుర్గ గుడిలో తాంత్రిక పూజలు అంటూ ప్రచారం హిందూ ధర్మాన్ని దెబ్బతీయడంలో భాగమని హిందూ ధర్మ రక్షా సమితి ప్రతినిధి శ్రీరామ్ తురగా పేర్కొన్నారు. వీజేఎఫ్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ హిందూ ధర్మంపై ఇటీవల జరుగుతున్న అంతర్జాతీయ కుట్రలో భాగంగానే ఇది జరుగుతున్నదన్నారు. తిరుమలలో అన్యమత ఉద్యోగస్థుల మత ప్రచారం, వివిధ దేవాలయాల్లో ఈవోలు ఆదాయం మించి ఆస్తులు సంపాదిస్తూ దోచుకోవడం, దుర్గ గుడిలో భైరవీ పూజలు ప్రచారం వంటివి ముమ్మాటికీ హిందూ ధర్మాన్న దెబ్బ తీసే కుట్ర అన్నారు. ఈ తాంత్రిక పూజల వ్యవహారంలో ముఖ్యమంత్రి కొడుకుపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరుపించుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి మాట్లాడుతూ తాంత్రిక పూజలు జరిగాయా; ఎవరికోసం, ఎందుకోసం అన్న విషయాలపై నిగ్గు తేల్చాలన్నారు. హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో పీఠాధిపతులతో ఒక నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దుర్గ గుడిని శాస్త్రోక్తంగా శుద్ధి చేయాలన్నారు.

వన్‌డర్ సాధ్యమేనా?

» స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మొదటి స్థానం వైపు గ్రేటర్ అడుగులు
» సర్వ సన్నద్ధంగా ప్రయత్నాలు మొదలుపెట్టిన అధికారులు
» నేటి నుంచి దేశవ్యాప్తంగా సర్వే ప్రారంభం
» ఆకస్మిక పర్యటనల ద్వారా పరిస్థితులపై ఆరా
» జాతీయ స్థాయిలో 4,041 నగరాలతో పోటీ



అద్భుతం సృష్టించేందుకు మహా నగరపాలక సంస్థ (జీవీఎంసీ) అధికారులు సన్నద్ధమయ్యారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో నంబర్ వన్ స్థానం సాధించి చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతున్నారు. మొదటి స్థానమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే అద్భుతాలు సృష్టించిన అధికారులు లక్ష్యానికి రెండడుగుల దూరంలో ఉన్నారు. ఈ ఏడాది మిగిలిన రెండడుగులను అధిగమించగలమన్న సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. 2015లో జాతీయ స్థాయిలో జీవీఎంసీ స్థానం 205. ఏడాది తిరిగే సరికి 2016లో ఐదో స్థానానికి చేరుకుని అధికారులు ఆశ్చర్యపరిచారు. గత ఏడాది (2017)లో మరో రెండు స్థానాలు ఎగబాకి మూడో స్థానం చేరుకున్నారు. ఈ ఏడాది మొదటి స్థానం సాధనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.

నగరంలో విస్తృత స్థాయిలో ప్రచారం » ప్రజా సహకారంతోనే మంచి ఫలితం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం) ఆరోగ్యానికి, అభివృద్ధికి అవినాభావ సంబంధం. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులైతే సమాజం కూడా ప్రగతి పథాన ప్రయాణిస్తుంది. రోగగ్రస్తమైన సమాజం ఆర్థికంగానూ కునారిల్లుతుంది. అనారోగ్య సమస్యలతో బాధపడేవారు పనిచేసే శక్తిని కోల్పోతారు. మరొకరిపై ఆధారపడే స్థితికి చేరుకుంటారు. కుటుంబ సభ్యుల్లో ఎంతమంది ఇటువంటి స్థితిలో ఉంటే ఆ కుటుంబంపై అంత అదనపు భారం పడుతుంది. ఇద్దరి సంపాదన నలుగురి కోసం వ్యయం చేయాల్సి వస్తే అభ్యున్నతి అట్టడుగునే ఉంటుంది. కుటుంబానికైనా, సమాజానికైనా ఈ సూత్రం ఒక్కటే. దీన్ని దృష్టిలో పెట్టుకునే కేంద్ర ప్రభుత్వం ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని, తద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని యోచిస్తోంది. ఇందుకోసం ఉద్దేశించిన కార్యక్రమమే 'స్వచ్ఛ సర్వేక్షణ్'. ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీ గురువారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో 'నంబర్ వన్' స్థానంపై జీవీఎంసీ అధికారులు దృష్టిసారించారు. ఇందుకోసం అన్ని విధాలా సిద్ధం చేస్తున్నారు. గత ఏడాది జాతీయ స్థాయిలో 545 నగరాలతో పోటీ పడి మూడో ర్యాంకు దక్కించుకున్న జీవీఎంసీ ఈ ఏడాది 4,041 నగరాలతో భారీ పోటీ ఎదుర్కొంటోంది. అధికారులు నంబర్ వన్ ర్యాంకు సాధించగలమని సంపూర్ణ విశ్వాసంతో ఉన్నా గత ఏడాది ర్యాంకును నిలబెట్టుకున్నా గొప్పేనన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

నాలుగేళ్ల క్రితం తొలి అడుగు

నాలుగేళ్ల క్రితం 2014లో 'స్వచ్ఛ సర్వేక్షణ్' కోసం తొలి అడుగులు పడ్డాయి. ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను దశలవారీగా అమలు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, తరలింపు, నిర్వహణ విధానాలను శాస్త్రీయంగా చేపట్టేలా చర్యలు తీసుకుంది. ఇందుకోసం దేశంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు మిషన్ స్వచ్ఛభారత్ పేరుతో నిధులు, యంత్రాలను కేటాయించడం ప్రారంభించింది. వీటితో నగరాల్లో పారిశుధ్య పరిస్థితిని మెరుగుపరచడం, పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, చెత్త విభజన, నిర్వహణ విధానాలను తెలియజేయడం చేపట్టాలి. ఆ తర్వాత ఏటా జనవరి నాలుగు నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేను చేపట్టనున్నట్టు ప్రకటించింది. ఏటా నగరాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నిర్వహించేలా దీనికి రూపకల్పన చేసింది. ఆయా నగరాల్లో ఏడాదిపాటు పారిశుధ్య నిర్వహణపై తీసుకున్న చర్యలు, వచ్చిన మార్పులను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని నియమించింది. ఒక్కో నగరానికి ఆ బృందం వెళ్లి మూడు రోజులపాటు ఆ నగరంలో పారిశుధ్య విధానం, ప్రజల్లో వున్న అవగాహనపై అధ్యయనం చేస్తుంది. దీనిపై నివేదిక తయారుచేసి కేంద్రానికి అందజేస్తుంది. కేంద్ర ప్రభుత్వం వాటి ఆధారంగా ఆయా నగరాలకు ర్యాంకులు కేటాయిస్తుంది. ఉత్తమ ర్యాంకు సాధించిన నగరాలకు కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పాటుచేసే కార్యక్రమంలో ప్రధాన మంత్రి లేదా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డును అందజేసి మరింతగా ప్రోత్సహిస్తుంది. 2015లో నిర్వహించిన పోటీలో జీవీఎంసీకి 205వ స్థానం దక్కగా, 2016లో ఐదో స్థానం దక్కింది. గత ఏడాది మూడో స్థానానికి ఎగబాకింది. ఈ ఏడాది సర్వేలో నంబర్ వన్ స్థానం లక్ష్యంగా జీవీఎంసీ అధికారులు ప్రణాళికలు అమలుచేస్తున్నారు.




గాజువాక కంపోస్టు యూనిట్‌లో అధికారులకు సూచనలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

వ్యూహం ప్రకారం ముందుకు

జాతీయ స్థాయిలో గురువారం నుంచి మొదలుకానున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కోసం గ్రేటర్ అధికారులు పక్కా వ్యూహంతో అడుగులేస్తున్నారు. ముఖ్యంగా చెత్త సేకరణ, తరలింపు పైనే కేంద్రం ప్రధానంగా దృష్టిసారించినందున ఈ విషయంలో సత్ఫలితాలు సాధించే పనిలోపడ్డారు. చెత్త ఉత్పత్తి అవుతున్న ప్రాంతం నుంచి చెత్తను డంపింగ్‌యార్డుకు చేర్చే వరకూ అన్నింటినీ శాస్త్రీయంగా నిర్వహిస్తున్నారు. ప్రతీ ఇంటికి రెండు డస్ట్‌బిన్‌లను అందజేసి తడి-పొడి చెత్తను విభజన చేసి సేకరిస్తున్నారు. తర్వాత ఆ చెత్తను కూడా బ్లూ, గ్రీన్ బిన్ విధానం ద్వారా వేర్వేరుగా వాహనాలకు లోడ్ చేసి స్లూయిజ్ ఫారాలకు తరలిస్తున్నారు. అక్కడ తడి చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చి, రీసైక్లింగ్‌కు పనికివచ్చే పొడిచెత్తను సేకరించి గోడౌన్లలో నిల్వవుంచుతున్నారు. రీ సైక్లింగ్‌కు పనికిరాని చెత్తను మాత్రమే డంపింగ్‌యార్డుకు తరలించి అక్కడ సైంటిఫిక్ శాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌లో వేసి పర్యావరణానికి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. దీనికి తోడు నగరంలోని వాణిజ్యప్రాంతాల్లో చెత్తను రోడ్లపై పడేయకుండా కఠినచర్యలు తీసుకుంటున్నారు. వాణిజ్య ప్రాంతాల్లో ప్రతీ వంద మీటర్లకు ఒక స్టీల్ డస్ట్‌బిన్‌ను విద్యుత స్తంభాలకు వేలాడదీసారు. దీనివల్ల రాకపోకలు జరిపేవారు చెత్త, చెదారాన్ని రోడ్డుపై విచ్చలవిడిగా పడేయకుండా అందులో వేసేందుకు వీలు కలుగుతుంది. ఇక్కడ కూడా తడి, పొడి చెత్త కలిసిపోయి విభజనకు ఇబ్బందికలగకుండా ఉండేందుకు బ్లూ, గ్రీన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి 500 మీటర్లకు బ్లూ, గ్రీన్ డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేస్తున్నారు.

చెత్తను తరలించే వాహనాలను, స్లూయిజ్ ఫాంలకు తరలించే వాహనాలన్నింటికీ రంగులువేసి ఆకర్షణీయంగా తయారుచేశారు. సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కూడా స్వచ్ఛ సర్వేక్షన్‌లో కీలకం కావడంతో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి అందరికీ అవగాహన కలిగించడంతోపాటు స్వచ్ఛత యాప్ వినియోగం, తమ సమస్యలు ఆన్‌లైన్‌లోను, ఫోన్‌ద్వారా స్థానిక సంస్థలు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లేలా కరపత్రాలు, ఫ్లెక్సీలు, డాక్యుమెంటరీలు, కళాజాతలు, స్థానిక రేడియోలు, టీవీ చానళ్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు.



దాబాగార్డెన్స్ రోడ్డులో నీలం, ఆకుపచ్చరంగు బిన్లు

దేశవ్యాప్తంగా సర్వే ప్రారంభం

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ అధ్యయనం కోసం త్వరలో నగరానికి రానున్నది. ఈ బృందం సభ్యులు విడివిడిగా నగరంలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటిస్తారు. ఆ ప్రాంతంలోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి వారి అంచనాల మేరకు నివేదిక తయారుచేసి పంపుతారు. ప్రజల్ని కలుస్తారు. పారిశుధ్య నిర్వహణ తీరుపై, సమస్యల పరిష్కారం, జీవీఎంసీ అందించే సేవల పట్ల ప్రజలకు ఉన్న అవగాహనపై ఆరా తీస్తారు. అలాగే మరుగుదొడ్ల నిర్మాణంలో జీవీఎంసీ సహాయం ఎలా ఉంది? సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ ఎలా వుందని దానిపై కూడా ప్రజల్ని ప్రశ్నిస్తారు. వాణిజ్య ప్రాంతాల్లో చెత్త సేకరణ, చెత్త డబ్బాల ఏర్పాటు వంటి వాటిని కూడా పరిశీలిస్తారు. తర్వాత జీవీఎంసీ ప్రధాన కార్యాలయంతోపాటు జోనల్ కార్యాలయాలకు వెళ్లి రికార్డుల నిర్వహణ, స్వచ్ఛ భారత్ నిధుల వినియోగం వంటి వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలిస్తారు. వీటన్నింటినీ ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వానికి ఆన్‌లైన్‌లో నివేదిస్తారు.



'మహా' సంసిద్ధం



గాజువాకలో పొడిచెత్త కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

గడచిన రెండేళ్లలో ఎదురైన అనుభవాలు, లోటుపాట్లను విశ్లేషించి మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా జీవీఎంసీ అధికారులు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఇప్పటికే తడి,పొడి చెత్త విభజన, వాణిజ్య ప్రాంతాల్లో చెత్తను బహిరంగ ప్రదేశాల్లో పడేస్తున్న వారికి జరిమానా విధింపు, యంత్రాల ద్వారా పారిశుధ్య నిర్వహణ, స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్‌తోపాటు వాటిని ప్రతి ఒక్కరూ వాడేలా అవగాహన కార్యక్రమాలు, బహిరంగ మల విసర్జనకు అడ్డుకట్ట వేసేలా వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. గడచిన ఏడాది కాలంలో 350 సామూహిక మరుగుదొడ్లను నిర్మించారు. కేంద్ర బృందం సౌలభ్యం కోసం జీవీఎంసీ అందిస్తున్న సేవలు, అమలు చేస్తున్న కార్యక్రమాలతో 'సిటీ ప్రొఫైల్' ఒకదాన్ని తయారుచేసే పనిలో నిమగ్నమై ఉన్నారు.

» స్వచ్ఛ సర్వేక్షన్-2018 పోటీల్లో జీవీఎంసీ పాల్గొంటోంది. 2015లో 205, 2016లో ఐదో స్థానం, 2017లో మూడో స్థానం సాధించింది.
» గత ఏడాదితో పోల్చితే తమ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నాయి.
» కీలకమైన కూడళ్లు, మార్కెట్‌లలో ఏర్పాటు చేసిన చెత్త కుండీలను వాడుతున్నారు.
» ప్రతి ఒక్కరి ఇంటి నుంచి తడి-పొడి చెత్త సేకరణ సంతృప్తికరంగా జరుగుతోంది.

ఈ అంశాలపై నగరవాసులకు అవగాహన ఉండాలి

» సేకరించిన తడిచెత్తను సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియ కూడా జరుగుతోంది.
» గత ఏడాది కాలంలో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం ఎక్కువగా జరిగింది. దీనివల్ల బహిరంగ మలవిసర్జన అరికట్టడంతోపాటు పరిసరాల పరిశుభ్రత పెరిగింది.
» ప్రజా, సామాజిక మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు చిన్నపిల్లలు, వయోవృద్ధులు, ప్రత్యేక అవసరాలు గలవారు కూడా వినియోగించేలా ఏర్పాట్లు చేశారు.
» ఈ అంశాలపై ప్రజలు ఫీడ్ బ్యాక్ అందజేయాలి. స్వచ్ఛతా యాప్ లేదా 1969 నంబర్‌కు ఫోన్ చేయడం లేదా స్వచ్ఛ సర్వేక్షణ్ వెబ్‌సైట్‌లో ఈ ఫీడ్‌బ్యాక్‌ను అందించవచ్చు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకు సాధనలో సిటిజన్ ఫీడ్ బ్యాక్ కీలకం కావడంతో జీవీఎంసీ అధికారులు దీనిపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పిస్తున్నారు.

బుల్లెట్... ప్రస్తుతం దర్పానికి ప్రతీక ఈ వాహనం. కాస్త ఆర్థికంగా స్థితిమంతులైన వారంతా ఈ వాహనం వాడేందుకు మోజు పడుతున్నారు. ఒకప్పుడు ధనవంతుల ఇళ్లకే పరిమితమైన ఈ వాహనం ఇప్పుడు మధ్య తరగతి గడపల్లోనూ దర్శనమిస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా కొందరు బుల్లెట్ యజమానుల 'అతి' సామాన్య జనానికి ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా కంపెనీలు ఇచ్చిన సైలెన్సర్‌లు తీసేసి అతి శబ్దం చేసే వేరే సైలెన్సర్‌లు పెట్టి సౌండ్ పొల్యూషన్‌కు కారణమవుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు దృష్టిసారించారు. కట్టుదాటిన వారి పనిపట్టాలని నిర్ణయించి కఠిన చర్యలు చేపడుతున్నారు.

శబ్దంపై యుద్ధం

» దడ పుట్టిస్తున్న సైలెన్సర్ల తొలగింపు
» ఒరిజినల్ లేకుంటే జరిమానా విధింపు
» న్యూపోర్టు స్టేషన్ పరిధిలో ఇప్పటికే 15 వాహనాలపై చర్యలు

» సౌండ్ పొల్యూషన్‌పై ట్రాఫిక్ పోలీసుల దృష్టి
» బుల్లెట్ల గోలకు చెక్ చెబుతున్న అధికారులు



గాజువాక, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): నగరంలో శబ్ద కాలుష్యానికి ప్రతీకగా ప్రస్తుతం ద్విచక్ర వాహనం బుల్లెట్ నిలుస్తోందని అధికారులు గుర్తించారు. ఇటీవల కాలంలో వీటి నుంచి వెలువడుతున్న శబ్దకాలుష్యం అధికంగా ఉండడంతో సామాన్యులు హడలిపోతున్నారు. పక్కనుంచి బుల్లెట్ వెళితే గుండెజారి గల్లంతవుతోంది. పోనీ ఇదేమైనా బుల్లెట్ తయారీలోనే సమస్యంటే అదీ కాదు. వాహన చోదకులు ప్రత్యేక ఆసక్తితో చేస్తున్న 'అతి'. కంపెనీ ఇచ్చే సైలెన్స్‌ర్‌ను మార్చేసి గుండెలు అదిరే సౌండ్ వచ్చే సైలెన్సర్లను అమరుస్తుండడం వల్లే ఇబ్బందులు వస్తున్నాయి. రోడ్డు పక్కన నడిచే పాదచారులు సైతం బెంబేలెత్తిపోయే విధంగా శబ్దం వస్తోంది. ఈ శబ్ద కాలుష్యానికి చెక్ చెప్పేందుకు ట్రాఫిక్ పోలీసులు చర్యలు ప్రారంభించారు. నివాసిత ప్రాంతాల్లో తిరుగుతున్న ఈ వాహనాల వల్ల రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్టు నగర పోలీస్ కమిషనర్‌కు పలు ఫిర్యాదులు అందాయి. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరడంతో ఆయన సైలెన్సర్లపై దృష్టిసారించాలని ఆదేశించారు. దీంతో స్టేషన్లవారీగా ఈ వాహనాలపై దృష్టి సారిస్తున్నారు. ఎక్కడ అధిక శబ్దం చేసే బుల్లెట్ కనిపించినా ఆపి సైలెన్స్‌ర్ మార్చే ప్రక్రియను చేపడుతున్నారు.

హోరెత్తిస్తున్న సైలెన్సర్లు


రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాలు నగర రహదారులపై విపరీతంగా కనిపిస్తున్నాయి. గత రెండేళ్లలో వీటి కొనుగోళ్లు అమాంతం పెరిగాయి. స్టేటస్ సింబల్‌గా ఉండే ఈ వాహనాలను ఇటీవల కుర్రకారుతోపాటు వ్యాపారులు, ఉద్యోగులు కొనుగోలు చేస్తుండడంతో ఎక్కడ చూసినా ఇవే దర్శనమిస్తున్నాయి. రూ.లక్షపైనే ధర పలుకుతున్న ఈ వాహనాలకు అదనంగా సైలెన్సర్లు బిగించడం ట్రెండ్‌గా మారింది. వాస్తవానికి కంపెనీ ఇచ్చే సైలెన్సర్ అంత గోల చేయదు. కానీ ఎంత ఎక్కువ శబ్దం సైలెన్సర్ నుంచి వస్తే అంత గొప్పగా భావిస్తున్న వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ప్రధానంగా యువత, నడి వయస్కులు ఈ తరహా ఆసక్తిని కనబరుస్తున్నారు. దీంతో వాహనం కొన్న రోజే కంపెనీ ఇచ్చే ఒరిజినల్ సైలెన్సర్‌ను తొలగించి మార్కెట్‌లో లభిస్తున్న సైలెన్సర్లను అమరుస్తున్నారు. 'డబ్ డబ్ డబ్..' అంటూ వచ్చే ఆ సౌండ్ వినగానే బుల్లెట్ వస్తోందని ఇట్టే తెలిసిపోతుంది.

శబ్ద కాలుష్యానికి కారణం

చెవులు హోరెత్తిపోయే సైలెన్సర్ల వల్ల శబ్దకాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని గుర్తించిన ట్రాఫిక్ అధికారులు సైలెన్సర్లే ఇందుకు ప్రధాన కారణమన్న అభిప్రాయానికి వచ్చారు. ఇందుకు కారణమయ్యే వాహనాలపై దృష్టిసారించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు ప్రారంభించారు. అధికంగా శబ్దం వెలువరించే సైలెన్సర్లను మెకానిక్ సాయంతో అక్కడి కక్కడే తొలగిస్తున్నారు. సమీపంలోనే ఇళ్లుండి, ఒరిజినల్ సైలెన్సర్ ఉన్న వారికి జరిమానా విధించకుండా, కొంత సమయం ఇచ్చి ఒరిజినల్ సైలెన్సర్ తెచ్చి అమర్చుకోవాలని సూచిస్తున్నారు. లేని వారికి రూ.వెయ్యి నుంచి రూ.1500 జరిమానా విధిస్తున్నారు. మంగళవారం నుంచి ఈ చర్యలు ప్రారంభించారు.

సైలెన్సర్లలో రకాలు

బుల్లెట్లకు అమరుస్తున్న సైలెన్సర్లలో ప్రధానంగా పది రకాలు మార్కెట్‌లో అందుబాటులో వున్నాయి. ఆన్‌లైన్ లోనూ, ఆఫ్‌లైన్‌లోనూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. రోడ్డుపై తిరుగుతున్న వాహనాల్లో పెద్ద శబ్దం చేస్తూ వాహనం వస్తోందంటే దాని సైలెన్సర్ కచ్చితంగా మార్చారని అర్థం. రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు వీటి కోసం వాహనచోదకులు వెచ్చిస్తున్నారు. వాటిలో ప్రధానంగా జెట్ బుల్లెట్ సైలెన్సర్, వైల్డ్ బోర్ సైలెన్సర్, రెడ్ రోస్టర్, ఇండోరీ, బ్యారెల్, షార్క్, మెగాఫోన్, షార్ట్ మినీ పంజాబీ, పంజాబీ సైలెన్సర్లకు డిమాండ్ అధికంగా ఉంది. వీటిలో వైల్డ్ బోర్, షార్ట్ మినీ పంజాబీ, పంజాబీ సైలెన్సర్లు అమరిస్తే.. చెవులు చిల్లులు పడాల్సిందే. రోడ్డు పక్కనుంచి వెళుతుంటే మూగజీవాలు అదిరిపోయి పరుగులు తీస్తుంటాయంటే వీటి ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు.



శబ్దం చేసే సైలెన్సర్ల కారణంగా పోలీసులు సీజ్ చేసిన బుల్లెట్లు

శబ్ద కాలుష్యాన్ని అదుపుచేసేందుకే..



బుల్లెట్ వాహనానికి ఉన్న ఒరిజినల్ సైలెన్సర్ మార్చడం వల్ల శబ్దకాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు ప్రారంభించాం. ఒక్క రోజులో పది వాహనాలకు సైలెన్సర్ల మార్పిడి చేయించాం. ఒరిజినల్ సైలెన్సర్ లేదని చెబుతున్న వారికి జరిమానా విధిస్తున్నాం. పరిస్థితి పూర్తిగా అదుపు చేసే వరకు ఈ డ్రైవ్ కొనసాగిస్తాం.

-ఆర్.కొండ, ట్రాఫిక్ ఎస్ఐ, న్యూపోర్టు

హరిదాసుల నగర సంకీర్తన

మధురవాడ, పీఎంపాలెంలో సండి చేస్తున్న దాసులు » వారసత్వ సంప్రదాయానికి జీవం పోస్తున్న కుటుంబాలు » తెల్లవారు జామునే మేలుకొలుపు



మధురవాడ, జనవరి 3: 'భక్తి...ముక్తి...ఆదాయం...వారసత్వం'...ఈ అంశాల సమ్మిళితం హరిదాసులు. కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు మన సంస్కృతికి దర్పణాలు. వీటిలో హరిదాసులు ఒకరు. సంక్రాంతి ముందు ధనుర్మాసంలోనే దర్శనమిచ్చే వీరిది వారసత్వ వృత్తి. హరిదాసుల మేలుకొలుపు ప్రారంభమయిందంటే సంక్రాంతి శోభ వచ్చినట్లే. నెల గంట పెట్టగానే వీరు నగర సంకీర్తనలు ప్రారంభిస్తారు. హరినామ స్మరణ చేస్తూ నగర సంకీర్తన చేసే వీరిపట్ల ఇప్పటికీ ప్రజల్లో భక్తిభావం తొణికిసలాడుతుందంటే అందుకు సంప్రదాయమే కారణం. నగరీకరణ అభివృద్ధి చెందడం, కాంక్రీట్ జంగిల్స్ విస్తరించిన తరువాత ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలకే పరిమితమైన హరిదాసులు నగరాల్లోనూ తమ వాణి వినిపించి అస్థిత్వాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. గడచిన కొద్ది రోజులుగా మధురవాడ, పోతినమల్లయ్యపాలెంలో తెల్లవారు జామునే హరినామ సంకీర్తనతో మేలుకొలుపు చెబుతున్న మాడా ఆదినారాయణ ఇందుకు ఓ ఉదాహరణ. ఆదాయం ముఖ్యం కాదని, వారసత్వాన్ని కొనసాగించడానికేనని ఆదినారాయణ చెబుతున్నారు. కాలంతోపాటు వచ్చిన మార్పులు హరిదాసుల అస్థిత్వానికి ముప్పుగా మారాయి.

ఆకట్టుకునే ఆహార్యం

హరిదాసులంటే శ్రీమహావిష్ణువు సేవకులు. వారి ఆహార్యాన్ని చూడగానే ఎవరిలోనైనా భక్తిభావం తొణికిసలాడుతుంది. తలపై అక్షయపాత్ర, భుజంపై తుంబుర, కాళ్లకు గజ్జెలు కట్టుకుని నీలిరంగు లేదా ఎరుపు రంగు వస్త్రాలు వీరు ధరిస్తారు. మెడలో పూలదండతో నుదుటున వైష్ణవ సంప్రదాయం ప్రకారం తిరునామం దిద్దుకుంటారు. కొందరు హరిదాసులు దీపావళి అమావాస్య నుంచి పల్లెల్లో మేలుకొలుపు చేస్తారు. మరికొందరు ధనుర్మాసంలో నెలగంట పెట్టిన తర్వాత తమ కార్యకలాపాలు ప్రారంభిస్తారు. తలపై అక్షయపాత్ర ఉన్నంత వరకు ఎవరితోనూ మాట్లాడరు. ఎక్కడ అక్షయపాత్ర నిండిపోతే ఆ ఇంటి వద్దే వాటిని భద్రపరుస్తారు. సంక్రాంతి తరువాత వాటిని తిరిగి తీసుకుంటారు. వీరిది భిక్షాటన కాదు. ఆచారాన్ని కొనసాగించడం మాత్రమే. హరినామ స్మరణ, రామనామ స్మరణ చేస్తూ ఇంటి ముంగిటకు వస్తారు. ఎవరైనా ధనం, బియ్యం వేసేందుకు వస్తే మోకాళ్లపై వంగి కూర్చుంటారు. ఇవ్వాల్సింది అక్షయపాత్రలో వేయాల్సిందే. వెనుకకు తిరిగి చూడరు. సీతా కల్యాణం, రామపట్టాభిషేకం, లవ కుశ వంటి కథలను అందరికీ అర్థమయ్యే రీతిలో సరళమైన భాషలో పాడుకుంటూ వెళతారు.



ఆదినారాయణ

మునగపాక నుంచి మధురవాడకు

మధురవాడ, పోతినమల్లయ్యపాలెంలో ప్రస్తుతం నగర సంకీర్తన చేస్తున్న ఆదినారాయణ స్వగ్రామం మునగపాక. తమకిది వారసత్వంగా వచ్చిన వృత్తి అని ఆయన చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో హరిదాసు కుటుంబాలు ఐదు మాత్రమే ఉన్నాయని ఆదినారాయణ తెలిపారు. తాము వారసత్వాన్ని కొనసాగిస్తున్నా, తమ పిల్లలు చదువుకుని వేరే వృత్తుల్లో స్థిరపడిపోవడంతో కొనసాగింపు అనుమానమేనని అన్నారు. ప్రస్తుతం హరిదాసులకు ఆదరణ అంతంతమాత్రమేనని, పల్లె సంస్కృతి ఉన్న ప్రాంతాల్లోనే ఆదరిస్తున్నారని తెలిపారు. మా తరం తరువాత హరిదాసులు కనిపించక పోవచ్చునని అభిప్రాయపడ్డారు. ధనుర్మాసంలో నగర సంకీర్తన ద్వారా తాము సంపాదించిన బియ్యం, నగదులో కొంతమొత్తాన్ని శ్రీరామనవమికి భద్రాచలం వెళ్లి కొంత శ్రీరాముడి కల్యాణానికి వినియోగిస్తామన్నారు. ఏప్రిల్ నుంచి మళ్లీ నవంబర్ వరకు పల్లెల్లో భాగవతం కథలు చెప్పి గ్రామీణ ప్రజలు ఇచ్చే పారితోషికంతో జీవనం సాగిస్తామని వివరించారు.

సినిమా గైడ్



- **టూ కంట్రీస్ :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **ప్రోజెక్ట్ :** శ్రీలీలామహల్, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
- **జుమంజి (ఇంగ్లీష్ & తెలుగు) :** శారద, శ్రీవెంకటేశ్వర, నరసింహ (గోపాలపట్నం)
- **ఒక్క క్షణం :** విమాక్స్-1, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **హలో :** మెలోడి, సంగం, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య, సుకన్య,
- **MCA :** జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **ఇఈ :** విమ్యాక్స్-3
- **ఖాకి :** వెంకటేశ్వర స్క్రీన్-2
- **టైగర్ జిందగీ హై (హిందీ) :** రమాదేవి
- **రాజా ది గ్రేట్ :** శ్రీకాంతి
- **జవాన్ :** వి-మాక్స్-2
- **నీ ప్రేమే నా ప్రాణం :** గోకుల్

రైతు బజార్‌లో ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
అల్లం	36	గోరుచిక్కుడు	26
ఆగాకర	60	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	42	కంద	34
చిలకడదుంప	18	కాకరకాయలు	28
ఆనప	12	పచ్చి బఠాణి	48
అరటికాయ (పె)	5	పొటల్స్	54
అరటికాయ (చి)	4	పొట్లకాయ	12
బీరకాయలు	48	బంగాళాదుంపలు	8
బెండకాయలు	36	ఉల్లిపాయలు	40
బరబాటి	28	ఉల్లిపాయలు (కర్నూలు)	40
బీన్స్	36	టమాటా	10
బీన్స్‌పిక్కలు	60	టమాటా(హైబ్రీడ్)	10
బీట్‌రూట్	20	మునగకాయలు (కిలో)	70
వంకాయలు (తెలుపు)	26	కర్రపెండలం	18
వంకాయలు (నలుపు)	22	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	30	చిక్కుడు	52
క్యారట్	36	దేవుడు చిక్కుడు	32
క్యాబేజీ	15	పచ్చిబఠాని	46
క్యాబేజీ (అరకు)	16	వెల్లుల్లి	42
కాప్సికమ్	30	కాలీఫ్లవర్	12
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	28
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	22
కీరదోస	16	మిర్చి (బజ్జీ)	34
		ముల్లంగి	16

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	109.00	95.00
విత్ స్కిన్	158.00	160.00
స్కిన్ లెస్	180.00	170.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	390
విజయనగరం	394
శ్రీకాకుళం	394

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం...	139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు	182
విశాఖ రైల్వే పోలీసు స్టేషన్...	0891-2746211

రూ.నాలుగు కోట్లతో చిట్స్ నిర్వాహకుడి పరారీ

తాటిచెట్లపాలెం, జనవరి 3 : ఖాతాదారులను బురిడీకొట్టి రూ.4 కోట్లతో ఓ చిట్స్ నిర్వాహకుడు కుటుంబ సభ్యులతో పరారయ్యాడు. దీంతో బాధితులు బుధవారం రాత్రి ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. నగరంలోని గోపాలపట్నం సమీపంలో బుచ్చిరాజుపాలేనికి చెందిన కొట్యాడ దేముడు కుటుంబ సభ్యులతో కలిసి పదేళ్లుగా నివసిస్తున్నాడు. ఆరేళ్ల కిందట చిట్స్ వ్యాపారం నిర్వహించడం మొదలు పెట్టాడు. పది గ్రూపులుగా చిట్స్ నిర్వహిచి ఒక్కో గ్రూపులో సుమారు 20 మంది చొప్పున చిట్స్‌ను కట్టించేవాడు. అంతేకాకుండా అధిక వడ్డీల ఆశ చూపి పలువురి నుంచి రూ.లక్షలాది రూపాయలు డిపాజిట్ల రూపంలో



చిట్స్ నిర్వాహకుడు కొట్యాడ దేముడు (ఫైల్‌ఫోటో)

సేకరించారు. కొన్ని నెలలుగా చిట్స్ పాడిన వారికి డబ్బులు చెల్లించకుండా తిప్పుతున్నాడు. దీంతో తమ డబ్బులు ఇవ్వాలంటూ చిట్స్ కట్టిన వారు గట్టిగా అడిగారు. ఈ నేపథ్యంలో గత నెల 24న కుటుంబ సభ్యులతో కలిసి పరారయ్యాడు. అతడీ ఆచూకీ కోసం చిట్స్ సభ్యులు పలు ప్రాంతాల్లో గాలించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో తాము మోసపోయామని గ్రహించి ఎయిర్‌పోర్టు పోలీసులకు ఆశ్రయించారు. బాధితురాలు దాసరి జగదీశ్వరితో పాటు మరో పదిమంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దేముడు సుమారు రూ.నాలుగు కోట్లతో పరారైనట్టు వీరు ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ ఎన్‌వీ ప్రభాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏసీపీ అర్జున్ బదిలీ అన్యాయం

మహారాణిపేట, జనవరి 3 : నిజాయితీగా విధులు నిర్వహించిన పోలీసు అధికారి ఏసీపీ అర్జున్ బదిలీని చేయడం తగదని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు పేర్కొన్నారు. పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెంలో ఇటీవల దళిత మహిళలను వివస్త్రను చేసి దాడిచేసిన ఘటనలో పశ్చిమ విభాగం ఏసీపీ అర్జున్ నిజాయితీగా స్పందించారని, దాడికి పాల్పడిన నిందుతలను అరెస్టు చేసి చర్యలు తీసుకున్నందుకే ఆయనను బదిలీ చేస్తున్నారా?



డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ మోర్చా నేతలు

» బీజేపీ ఎస్సీ మోర్చా నేతలు

అని ప్రశ్నించారు. అర్జున్ బదిలీని వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ ఎస్సీ మోర్చా దళిత నాయకుల ఆధ్వర్యంలో బుధవారం విశాఖ జిల్లా కలెకరేట్‌లో డీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఒ.ఆల్‌బర్ట్, సీహెచ్ శ్రీనివాసరావు, ఉప్పాడ అప్పారావు, ఇతర దళిత నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులకు గాయాలు

పరవాడ : కళాశాల నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. పరవాడ - ఎలమంచిలి ప్రధాన రహదారిలోని స్థానిక సిండికేట్ బ్యాంక్ సమీపంలో బుధవారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

పరవాడ సినిమా హాలు జంక్షన్‌కు చెందిన బండారు హరీశ్ (20), రావాడ పంచాయతీ

» ఒకరి పరిస్థితి ఆందోళనకరం

పరిధి ధర్మారాయుడుపేటకు చెందిన కావలి రాము (20) స్నేహితులు. ఇద్దరు దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. బుధవారం కళాశాల ముగిసిన తర్వాత ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరారు. సరిగ్గా స్థానిక సిండికేట్ బ్యాంక్ వద్దకు వచ్చేసరికి వీరి ముందు వెళుతున్న కారును ఓవర్‌టేక్ చేస్తుండగా అదే రహదారిలో ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొంది. దీంతో బైకు నడుపుతున్న హరీశ్ తలకు తీవ్ర గాయాలు కాగా, వెనుక కూర్చున్న రాము కాలుకు గాయలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు హరీష్‌ను విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి ఆందోళనకరంగా వుందని తెలిసింది.కాగా రామును పరవాడ సినిమాహాలు జంక్షన్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు.

ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో యువతి ఆత్మహత్య

తాటిచెట్లపాలెం, జనవరి 3 : అనుమానాస్పద స్థితిలో ఓ యువతి మృతి చెందింది. కైలాసపురంలోని శాంతినగర్‌కు చెందిన ఇంటి జయదుర్గ (22) సీతమ్మదారలోని ఓ టైలరింగ్ షాపులో పనిచేస్తున్నది.తండ్రి వేరే ప్రాంతంలో వుంటున్నాడు. తల్లి, అక్క చెల్లెలు కలిసి నివసిస్తున్నారు. బుధవారం ఉదయం తల్లి, సోదరి ఇంటి నుంచి బయటకు వెళ్లగా, ఒంటరిగా ఉన్న సమయంలో జయదుర్గ ఫ్యాన్‌కు చున్నీ బిగించి ఉరి వేసుకొంది. సాయంత్రం ఇంటికి చేరుకొన్న తల్లి జరిగిన విషయంపై కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి ఎస్.ఐ.ఉమామహేశ్వరరావు చేరుకొని మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.



జయదుర్గ మృతదేహం

ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియవని ప్రేమవ్యవహారమే కారణం అయి వుండవచ్చని ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు.

సంక్షిప్తం

వివాహిత ఆత్మహత్య



శ్వేత మృతదేహం

లంకెలపాలెం, జనవరి 3 : తోడికోడలితో జరిగిన స్వల్ప వివాదం నేపథ్యంలో మనస్తాపానికి గురైన ఆర్మీ ఉద్యోగి భార్య ఉరి వేసుకుని మృతి చెందింది. మడకపాలెంలో బుధవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

కన్నూరు పంచాయతీ పరిధి మడకపాలెం గ్రామానికి చెందిన మడక శ్వేత (35) భర్త వెంకటరమణ ఆర్మీలో పని చేస్తూ చండీఘడ్‌లో ఉంటున్నారు. శ్వేత తన ఇద్దరు కుమారులు తరుణ్, దీపక్‌లతో కలిసి గ్రామంలో నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులుగా పక్కపక్కనే నివాముంటున్న తోటి కోడలితో శ్వేతకి కొద్ది పాటి వివాదాలు ఉన్నాయి. వీరిద్దరి మధ్య ఏం జరిగిందో ఏమో మనస్తాపానికి గురైన శ్వేత చీరతో ఫ్యాన్ హుక్‌కు ఉరివేసుకొని ఆత్మహత్మకు పాల్పడింది. స్థానికులు గుర్తించి ఆమెను వైద్య సేవలు నిమిత్తం అగనంపూడి సామాజిక ఆరోగ్యం కేంద్రానికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. ఎస్ఐ వెంకటరావు ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మరో ఇద్దరిపై కుక్క దాడి

సాగర్‌నగర్ : నగర పరిధి ఆరో వార్డులోని గుడ్లవానిపాలెంలో బుధవారం ఇద్దరు కుక్కకాటుకు గురయ్యారు. ఈ ప్రాంతంలో మంగళవారం బాలుడిని నోట కరచుకుని పరుగులు తీసిన కుక్క సంఘటన మరువక ముందే కుక్కలు వీరవిహారం చేసి ఇద్దరిని గాయపరచడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మంగళవారం ఓ బాలుడిని విచక్షణారహితంగా కరిచిన కుక్క మళ్లీ గ్రామస్థులపై దాడిచేసే ప్రయత్నం చేయగా మట్టుపెట్టారు. ఈ నేపథ్యంలో మంగళవారం బి.మనోహర్ (20), కింతాడ అశోక్ (5)పై వరుసగా కొద్దిపాటి సమయంలోనే మరో కుక్క దాడిచేసి గాయపరిచింది.

జీవీఎంసీ మెకానికల్ ఇంజనీరింగ్ అధికారులకు షోకాజ్

విశాఖపట్నం : జీవీఎంసీ పరిధిలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం గతంలో కొనుగోలు చేసిన యంత్రాల విషయంలో అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగంపై సంబంధిత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం చార్జిమెమోలను జారీచేసింది. సైమన్‌రాజు మెకానికల్ విభాగం ఈఈగానూ, బి.కోటేశ్వరరావు డీఈగానూ, ఈ.వెంకటరావు ఏఈలుగా పనిచేసినపుడు జీవీఎంసీ కొన్ని యంత్రాలను కొనుగోలు చేసింది. అయితే వాటి కొనుగోలు సమయంలో ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను పాటించలేదని గుర్తించిన ప్రభుత్వం ఏపీ సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోరాదో పది రోజుల్లోగా సమాధానం ఇవ్వాలంటూ ముగ్గురు ఇంజనీరింగ్ అధికారులకు మోమోలు జారీచేసింది. వీరిలో సైమన్‌రాజు ఇప్పటికే ఉద్యోగ విరమణ చేయగా, కోటేశ్వరరావు వేరేప్రాంతానికి బదిలీ అయిపోయారు. వెంకటరావు మాత్రం ప్రస్తుతం జీవీఎంసీ మెకానికల్ విభాగంలోనే డీఈగా పని చేస్తున్నారు. వారి వివరణ ఆధారంగా తదుపరి చర్యలు వుంటాయి.

సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా

నర్సీపట్నం అర్బన్, జనవరి 3 : జన్మభూమి- మా ఊరు సభలో పాల్గొనేందుకు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధర్మసాగరం వస్తున్న నేపథ్యంలో సభాప్రాంగణం, హెలీప్యాడ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ పరిశీలించారు.

బుధవారం ఉదయం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ధర్మసాగరంలో ముఖ్యమంత్రి పాల్గొనే గ్రామసభ జరిగే ప్రాంతాన్ని, తరువాత బహిరంగసభ ఏర్పాటుకు అనువైన స్థలం గురించి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మతో కలిసి గ్రామంలో కాలినడకన వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు మూడుచోట్ల స్థలాలను పరిశీలించి కోటవురట్ల రోడ్డువైపు వెళ్లే మెయిన్‌రోడ్డు పక్కన గల స్థలం బహిరంగ సభకు అనుకూలంగా ఉంటుందని నిర్ణయించారు. అలాగే వాహనాల పార్కింగ్, సభా స్థలంలో ఏర్పాట్లు, రహదారి భద్రత ఏర్పాట్లు తదితర అంశాల గురించి చర్చించారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే..

» సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయిని వేడుకల్లో మంత్రి గంటా

విశాఖపట్నం, జనవరి 3, (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం కాన్వొకేషన్ హాల్‌లో రాష్ట్రస్థాయి సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయిని దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని విజ్ఞాన, విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో సీఎం పని చేస్తున్నారన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవానీ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరిచేది విద్యారంగమన్న విషయాన్ని నాడే గ్రహించిన సావిత్రిబాయి పూలే మహిళల విద్యావికాసానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ సామాజిక రుగ్మతలపై ఎంతగానో పోరాటం



సావిత్రి బాయి పూలే ఉపాధ్యాయిని దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గంటా

చేసిన ఇటువంటి స్ఫూర్తిదాతలను మర్చిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ఎంతగానో కృషి చేశారన్నారు. విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని చెప్పడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సర్వశిక్షాభియాన్ పథక సంచాలకుడు జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

ఉపాధ్యాయినుల అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సావిత్రిబాయి పూలే పేరుమీదుగా ప్రదర్శించిన లఘు నాటిక ఆకట్టుకుంది. అందరూ చదవాలి.. అందరూ ఎదుగాలి.. సర్వశిక్షా భియాన్ అంటూ విద్యార్థుల నృత్యరూపం అదరహో అనిపించింది.

శ్రీకాకుళం జిల్లా పోలాకి స్కూల్‌కు చెందిన కస్తూరిబాగాంధీ బాలికల విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ ప్రదర్శన, దేశభక్తి గేయ నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అరకు విద్యార్థిని చేసిన భరతనాట్యం, సబ్బవరం బాలికల ప్రదర్శన జయతు.. జయతు.. అమరావతి.. జయతు అంటూ నృత్యరూపకం ఆద్యంతం ఆకట్టుకుంది. సదస్సు బయట ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో విద్యార్థుల బోధనా సామాగ్రిని ప్రదర్శనలో ఉంచారు.

మహిళలకు సత్కారం..

పురస్కారాల ప్రదానోత్సవం అనంతరం మంత్రి గంటా పలువురు మహిళలను సత్కరించారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవానీ, ఎమ్మెల్యే మీసాల గీత, జేసీ సృజన, జేసీ-2 డాక్టర్ ఎ.సిరి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ సరోజ తదితరులను గంటా సత్కరించారు.



మంత్రి గంటా నుంచి అవార్డు అందుకుంటున్నపి.సరోజిని, కుమారి గంగ వై.రమాదేవి, ఎం.అనసూయ..బి.ఉమాదేవి

అవార్డు గ్రహీతలు వీరే..

ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయినులు పురస్కారాలు అందుకున్నారు. సబ్బవరం కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయ(కేజీబీవీ)కు చెందిన తెలుగు ఉపాధ్యాయిని లెక్కల లలితా భాను ఉమ, రాంబిల్లి కేజీబీవీకి చెందిన సైన్స్ ఉపాధ్యాయిని పి.సరోజని, పద్మనాభం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కుమారి గంగ, రాయవరం మండలంలోని పె ట్టుగొల్లపల్లి మండలపరిషత్ స్కూల్‌కు చెం దిన వై. రమాదేవి, పెందుర్తి మండలం ఎస్. ఆర్.పురం మండల పరిషత్ పాఠశాలకు చెం దిన ఎం. అనసూయ, గాజువాక భవిత సెం టర్‌కు చెందిన బి.ఉమాదేవి పురస్కారాలు అం దుకున్నారు.

తొలిరోజు ఆతిథ్య విశాఖ పోర్టు ఆధిక్యం



చెస్ పోటీలో తలపడుతున్న దృశ్యం

» ఆలిండియా మేజర్ పోర్ట్సు చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

విశాఖపట్నం (స్పోర్ట్సు), జనవరి 3: విశాఖ పట్నం పోర్టు స్పోర్ట్సు కౌన్సిల్ నిర్వహిస్తున్న అఖిల భారత మేజర్ పోర్ట్సు చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు బుధ వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి పోర్టు ట్రస్టు డిప్యూటీ ఛైర్మన్ పీఎల్.హరినాథ్ ముఖ్య అతిథిగా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక పటుతా వ్నే కాకుండా మానసిక ఆరోగ్యాన్ని అందిస్తా యని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోర్టు కార్య దర్శి, మేజర్ పోర్ట్సు స్పోర్ట్సు కౌన్సిల్ కార్యదర్శి సి.హరిచంద్రన్, చీఫ్ ఇంజనీర్ ఏకే మెహరా, ట్రాఫిక్ మేనేజర్ జి.జయదేవ్ వందనమ్, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఆర్ఎన్.హ రికృష్ణ, డిప్యూటీ చీఫ్ లా ఆఫీసర్ జీకే బాపి రాజు, ఇన్‌చార్జి సీఎంఈ పీవీవీపీ హరిహర రావు, ది ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు టీఎస్ఆర్ ప్రసాద్, స్పోర్ట్సు ఆఫీసర్ ఒలింపి యన్ ఎంవీ మాణిక్యాలు తదితరులు పాల్గొ న్నారు.తొలిరోజు జరిగిన చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఆతిథ్య విశాఖ పోర్టు ఆట గాళ్లు ఆదిపత్యం ప్రదర్శించి సెమీఫైనల్స్‌కు చేరారు. గురువారం జరిగే టేబుల్ టెన్నిస్ తొలి సెమీఫైనల్స్‌లో ఆతిథ్య విశాఖ పోర్టు-కోల్‌కతా పోర్టు, సెకెండ్ సెమీఫైనల్స్‌లో ముంబాయి పో ర్టు-కాండ్లా పోర్టు తలపడతాయి.

సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలుపారంభం



పావురాలు ఎగురవేసి సౌత్‌జోన్ క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి గంటా

భీమునిపట్నం (రూరల్), జనవరి 3: క్రీడల్లో రాణించే విద్యార్థులకు మార్కుల వెయిటేజ్ ఇస్తున్నట్టు రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజనీ రింగ్ కళాశాలలో సౌత్‌జోన్ అంతర్‌విశ్వవిద్యా లయాల క్రికెట్ పోటీలను బుధవారం ఆయన పావురాలను ఎగురవేసి ఘనంగా ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాసక్తి ఉన్నవారిని ప్రోత్సహిం చడంతో పాటు ఉన్నత చదువుల్లోనూ, ఉద్యోగాల్లోనూ వారికి వెయిటేజ్ ఇస్తున్నామన్నారు. విశాఖ జిల్లా అగనంపూడి వద్ద అంతర్జాతీయ స్థాయిలో క్రీడా ప్రాంగ ణాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలి పారు. ఈ సమావేశానికి రఘు కళాశాల ఛైర్మన్ కె.రఘు అధ్యక్షత వహించారు. ఏయూ వీసీ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడానికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. కాకినాడ జేఎన్ టీయూ వీసీ బి.వి.ఎస్ కుమార్ మాట్లాడుతూ రానున్నకాలంలో యూనివర్సిటీల ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలను నిర్వహించడం ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తామని చెప్పారు. అనంత రం ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు తదితరులు మాట్లాడారు. రఘు కళాశాల విద్యార్థి వై.పృధ్వీరాజ్ రంజీ పోటీలకు ఎంపికై నందుకు కళాశాల అందించిన రూ.25వేల న గదును మంత్రి గంటా అందించారు అతనితో పాటు ఇతర విద్యార్థులకు క్రీడా పాత్రికేయులు నర్సింగరావు, ఉమామహేశ్వరరావులకు మంత్రి జ్ఞాపికలు అందించారు.

క్రీడా వార్తలు

హెచ్‌ల్ వర్సిటీపై గీతం జట్టు విజయం

» హోరాహోరీగా సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా టెన్నిస్ పోటీలు



సాగర్‌నగర్, జనవరి 3: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సౌత్ జోన్ అంతర్ విశ్వ విద్యాలయ మహిళా టెన్నిస్ పోటీలలో రెండో రోజైన బుధవారం ఆతిథ్య గీతం జట్టు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టు పై 2-0 స్కోరుతో ఘన విజయాన్ని నమోదు చేసింది. గీతం జట్టు క్రీడాకారి ణులు రవీనా, ఎ.అలేఖ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి దోహదపడ్డారు.

ప్రీక్వార్టర్ ఫైనల్ ఫలితాలు

జేఎన్‌టీయూ హైదరాబాద్ జట్టుపై ఎస్.ఆర్.ఎం విశ్వవిద్యాలయం జట్టు 2-0 స్కోరుతో విజయం సాధించగా, రాయల సీమ జట్టుపై ఆంధ్రవిశ్వవిద్యాలయం జట్టు 2-0 స్కోరుతో , డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టుపై గీతం జట్టు 2-0 స్కోరుతో, కాలికట్ విశ్వవిద్యా లయం జట్టుపై భారతీయర్ జట్టు 2-0 స్కోరుతో విజయాలను నమోదు చేశా యని స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి కె.రామ కృష్ణారావు తెలిపారు.

అంతర్ జిల్లా ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

విశాఖపట్నం (స్పోర్ట్సు),జనవరి 3: ఏపీ అంతర్ జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు బుధవారం ప్రా రంభమయ్యాయి. తొలి రోజు జరిగిన మ్యాచ్‌ల్లో కడప, కర్నూలు, విశాఖ జట్లు గెలుపొందాయి.

జీవీఎంసీ స్టేడియంలో కర్నూలు, శ్రీకా కుళం జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్ 2-2 గోల్స్‌తో డ్రా అయింది. రెండో మ్యాచ్‌లో ప్రకాశం 3-0 గోల్స్ తేడాతో పశ్చిమ గోదావరిపై విజయం సాధిం చింది. పోలీసు బ్యారక్ గ్రౌండ్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో కడప 2-0 గోల్స్ తేడాతో చిత్తూరుపై, రెండో మ్యాచ్‌లో విశాఖ 4-0 గోల్స్ తేడాతో అనంతపూర్‌పై గెలుపొం దాయి.

గందరగోళం...అయోమయం

రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం కార్యవర్గ సభ్యుల మధ్య ఏర్పడిన వివాదాలు క్రీడా కారులను అయోమయానికి గురిచేస్తు న్నాయి. రెండు గ్రూపులుగా విడిపోయిన కార్యవర్గ సభ్యులు తలో చోట అంతర్ జిల్లా పోటీలు నిర్వహించడం క్రీడాకారు లను గందగోళంలో పడేశాయి. ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడుగా వున్న కొసరాజు గోపా లకృష్ణ బుధవారం నుంచి విశాఖలో ప్రారంభించగా...మరో వర్గం సభ్యులు మంగళవారం నుంచి విజయవాడలోని మైలవరంలో పోటీలు ప్రారంభించి కొన సాగిస్తున్నారు. ఒకే స్థాయి ఫుట్‌బాల్ పో టీలు ఇలా వేర్వేరుగా జరగడం చర్చినీ యాంశమైంది.

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?**

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. **హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?**

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. **తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?**

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. **భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?**

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. **'వాటర్ షెడ్' పదాన్ని వర్ణించండి.**

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. **హిమాలయ నదుల గూర్చి తెలపండి?**

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన V ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. **అవపాతం అంటే ఏమిటి?**

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్ళు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. **హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినపుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలే గావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలోని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. **పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.**

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. **పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?**



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనది లేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, థమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. **మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?**

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6

ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. **భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?**

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. **భారతదేశ అక్షరాస్యత ఎంత?**

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. **జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?**

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. **2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?**

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. **భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. **భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. **ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. **ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. **జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?**

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. **లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీ జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. **మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?**

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. **దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.**

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. **భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?**

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. **కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.**

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. **భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?**

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. **కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమిర్ ఫెడోసీవ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. **ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్ధే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబొరేటరీ(అహ్మదాబాద్)

18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికోరిన్(తమిళనాడు)
డి) పనాజీ(గోవా)

22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ ధుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. **జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కున్హర్ నది

30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. **లైబీరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం టబ్‌మన్

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీస్, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?**
ఎ) లిబియా బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీస్, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీస్

36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీస్ బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి వర్జాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహీం కేయిత బి) బౌబౌ మైగా
సి) మిచెల్లి బాష్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్స్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డీఆర్‌డీఓ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు: ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత: బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ వీఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో: 01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్/మాలిక్యులర్ బయాలజీ)
అనుభవం: సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

5 ఎకరాలకు స్కెచ్!



వేపగుంటలో కొండ పోరంబోకు ఆక్రమణ

ప్లాట్లు వేసుకుని అమ్ముకునేందుకు ఏకమైన చోటా నేతలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

కొండ పోరంబోకు స్థలంపై కొందరు కన్నేశారు. పార్టీలకతీతంగా అంతా కుమ్మక్కై సుమారు ఐదెకరాల ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విభజించుకుని అమ్మేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

పెందుర్తి రెవెన్యూ పరిధి వేపగుంట సర్వే నంబరు 22లో సుమారు ఐదెకరాల కొండ పోరంబోకు స్థలం వుంది. దాని చుట్టూ వున్న భూములను గతంలో వుడా సేకరించింది. ఇంకోవైపు సింహాచల దేవస్థానం భూములున్నాయి. మధ్యలో వున్న ఈ భూమి దేవస్థానానికి చెందుతుందని స్థానికులంతా భావించేవారు. స్క్వాడ్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆయా స్థలాలను పరిశీలిస్తూ వుండేవారు. ఈ క్రమంలో గత ఏడాది ఆ భూములు దేవస్థానానికి చెందవని కొందరు స.హ.చట్టం ద్వారా తెలుసుకున్నారు. రెవెన్యూ భూములు కావడం అందరికీ అలుసైపోయింది. గతంలో సుమారు పది వరకు నిర్మాణాలు చేపట్టారు. వాటికి ప్రభుత్వం ఆక్రమణదారులకు మంజూరు చేసే పట్టాలు లభించాయి. వాటిని ఆసరాగా చేసుకుని మరికొందరు ఇంకో పదిహేను మంది పేర్లతో మరో జాబితాను రూపొందించి, గత తహసీల్దార్ హయాంలో పట్టాలు చేయించుకున్నారు. వాస్తవానికి అక్కడ ఎటువంటి నిర్మాణాలు వారి పేరిట లేవు. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపడితే వాస్తవాలు వెలుగుచూస్తాయి.

డెబ్రిస్‌తో చదును..

గతంలో ఇక్కడ అనధికార క్వారీయింగ్ నిర్వహించారు. దీంతో ఈ ప్రాంతం మొత్తం ఎత్తుపల్లాలుగా, గోతులమయంగా మారిపోయింది. తాజాగా ఈ స్థలాన్ని స్థానిక నేతలు కొందరు కుమ్మక్కై ప్లాట్లుగా విభజించి వాటాలుగా విక్రయించుకోవడానికి గత నాలుగు రోజులుగా కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా మొత్తం స్థలాన్ని కొలవడం, కొన్ని హద్దులు వేసుకోవడం కూడా జరిగింది.

గతంలో ఆక్రమణల తొలగింపు

సుమారు ఏడాది క్రితం ఇక్కడ వెలసిన కొన్ని ఆక్రమణలపై దేవస్థానం అధికారులకు ఫిర్యాదు రావడంతో సిబ్బంది పరిశీలించి ఆయా నిర్మాణాలను కూల్చివేశారు. ఆ స్థలాన్ని ఆనుకుని దేవస్థానానికి చెందిన భూములు వున్నాయి. అయితే స్థానిక నేతలు అది దేవస్థానం స్థలం కాదని వాదనకు దిగడంతో సర్వే చేపట్టారు. సర్వేలో అది రెవెన్యూ కొండ పోరంబోకుగా తేలడంతో అప్పటి నుంచి దేవస్థానం సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఆక్రమణలను అడ్డుకునే నాథుడే లేకుండా పోయాడు. పరిసర భూములన్నీ వుడా సేకరించడంతో ఆ స్థలం మొత్తం వుడాకు చెందుతుందని వుడా అధికారుల దృష్టికి కొందరు తీసుకువెళ్లారు.

వుడా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులకు మరింత బలం వచ్చినట్టైంది. ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడ నిర్మాణాలు చేసుకుంటున్నారు. వాస్తవంగా పేదలు ఒకరిద్దరు ఆక్రమించుకుని నిర్మాణాలు చేసుకున్నారు. మిగిలిన నిర్మాణాల వెనుక చోటా నేతల హస్తం వుండడంతో ఇదొక రియల్ వ్యాపారంగా మారిపోయింది.

స్థలాలు చదును..

ఇప్పటికే ఇక్కడ పలు ఆక్రమణలు చోటుచేసుకోగా..తాజాగా మరిన్ని స్థలాలు చదునుచేసే ప్రక్రియ మొదలైంది. పల్లపు ప్రదేశాలను డెబ్రిస్‌తో నింపుతున్నారు. ప్లాట్లుగా విభజించుకుని సొంతం చేసుకునేందుకు రాజకీయ చోటా నేతలంతా ఏకమయ్యారు. సమీప వ్యర్థాలను తీసుకొచ్చి ఇక్కడ డంప్ చేస్తున్నారు. మొత్తంగా 48 మందికి ఇక్కడ ప్లాట్లు వేసుకోవాలని రంగం సిద్ధం చేసుకున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇక్కడకు చేరుకునేందుకు సరైన రోడ్డు లేకపోవడం, స్థలానికి సమీపంలో భారీగా చెట్లు పెరిగిపోవడంతో ఇక్కడ ఏం జరుగుతున్నదో బయటకు కనిపించడం లేదు. దీంతో పట్టపగలే నిరంతరాయంగా పనులు చేసుకుపోతున్నారు.

రూ.కోట్ల విలువైన భూమి

ఈ ప్రాంతంలో భూముల ధరలు నింగిని తాకుతున్నాయి. ప్రధాన రహదారికి సమీపంలో వుండడంతో ఈ స్థలం రూ.కోట్లు పలుకుతోంది. గజం ధర కనీసం రూ.ఇరవై వేలు వేసుకున్నా ఒక్కొక్కరు వంద గజాల చొప్పున ఆక్రమిస్తూ రూ.ఇరవై లక్షల విలువైన ప్రభుత్వ భూమిని సొంతం చేసుకుంటున్నారు. ఇప్పటికే ఇక్కడి ఆక్రమణలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందడంతో రెండుచోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆ బోర్డులు అలా ఉంటుండగానే మిగిలిన స్థలాల ఆక్రమణకు స్కెచ్ వేస్తున్నారు. ఈ స్థలాలను కాపాడేందుకు పక్కా ఫెన్సింగ్‌ను ఏర్పాటుచేయడం తప్ప మరో మార్గం లేదు. విలువైన ఈ స్థలాలను పరిరక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఐశ్వర్యారాయ్ కొడుకుని...!

చోడవరం, జనవరి 3:

తాను మాజీ ప్రపంచ సుందరి, ప్రముఖ హీరోయిన్ ఐశ్వర్యారాయ్ కొడుకునని, తన పేరు సంగీత్‌కుమార్ రాయ్ అని, చిన్నతనంలో విశాఖ జిల్లా చోడవరంలో పెరిగానంటూ బుధవారం సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైన వీడియో జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. ఈ వీడియోలో కనిపించిన సంగీత్‌కుమార్ తాను ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్‌కు 1988లో ఐవీఎఫ్ మెథడ్‌లో లండన్‌లో జన్మించానని, మూడేళ్ల వరకూ తన అమ్మమ్మ బ్రింగ్యారాయ్ వద్ద ఉన్నానని, ఆ తరువాత విశాఖ జిల్లా చోడవరంలో పెరిగానని పేర్కొన్నాడు. తన అమ్మమ్మ బ్రింగ్యారాయ్ ముంబైలో 2017లో మరణించిందని, తనకు ఆదిత్యరాయ్ అనే అంకుల్ వున్నారని ఆయనకు పెళ్లి అయిపోయిందని ప్రస్తుతం వాళ్లు ముంబైలోనే వుంటున్నారని సంగీత్ చెప్పుకొచ్చాడు. తాను ఎవరో బయట ప్రపంచానికి తెలియకుండా చిన్నతనంలో చోడవరం ప్రాంతంలోనే ఉంచేశారని, ప్రస్తుతం తాను మంగుళూరులో వుంటున్నానని తన తల్లి ఎవరనేది తనకు ఇప్పుడు తెలిసిందని, తాను తన తల్లిని కలవాలనుకుంటున్నానని అన్నాడు. సంగీత్‌కుమార్ గత డిసెంబరు చివరివారంలో బెంగళూరులో అక్కడ న్యూస్ ఛానళ్లకు



కన్నడ ఛానళ్లలో ఇంటర్వ్యూలతో కలకలం రేపిన చోడవరం యువకుడు

ప్రచారం కోసమేనా?

ఆదిరెడ్డి సంగీత్‌కుమార్

ఇంటర్వ్యూ ఇచ్చాడు.

సంగీత్‌కుమార్‌ది చోడవరమే

వీడియోలో ఐశ్వర్యారాయ్‌గా కొడుకుగా పేర్కొన్న సంగీత్‌కుమార్‌ది చోడవరమే. చిన్నతనంలో చోడవరంలో నివాసం వున్న సంగీత్‌కుమార్ తన తండ్రి మావూళ్లు ఉద్యోగరీత్యా విశాఖపట్నం వెళ్లిపోయాడు. సంగీత్‌కుమార్ రాయ్‌గా పేర్కొన్న సంగీత్‌కుమార్ అసలు పేరు ఆదిరెడ్డి సంగీత్‌కుమార్. సంగీత్‌కుమార్ తండ్రి ఆదిరెడ్డి మావూళ్లు ఆర్టీసీలో కండక్టర్ కావడంతో విశాఖపట్నం వెళ్లిపోయారు. విశాఖ వెళ్లిన తరువాత కొంతకాలం పాశ్చాత్య సంగీతంలో పాటలు పాడుతూ, యూట్యూబ్‌లో సొంతంగా వెబ్ రేడియో కూడా నడిపిన సంతోష్‌కుమార్ కొంతకాలంగా బెంగళూరులో ఉంటున్నట్టు సమాచారం. సంగీత్‌కుమార్ బంధువులు చోడవరంలో ఉన్నారు. బెంగళూరులో వుంటున్న సంగీత్ కుమార్ గత నెలలో చోడవరం బంధువుల ఇంటికి వచ్చి వెళ్లినట్టు చెబుతున్నారు.

ప్రచారం కోసమే!

ఐశ్వర్యారాయ్ కొడుకునంటూ కన్నడ ఛానళ్లలో ఇంటర్వ్యూలు ఇచ్చిన సంగీత్‌కుమార్ కేవలం ప్రచారం కోసమే ఈ హడావిడి చేస్తున్నాడని అంటున్నారు. చాలా కాలం క్రితమే విశాఖ వెళ్లిపోయిన సంగీత్‌కుమార్‌కు స్థానికంగా ఎవరితో పెద్దగా పరిచయం లేదనే చెప్పాలి. అయితే ఐశ్వర్యారాయ్ కొడుకునని, తాను చిన్నతనంలో చోడవరంలో పెరిగానంటూ ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ మన తెలుగు ఛానళ్లలో కూడా ప్రసారం కావడంతో ఇప్పుడు చోడవరం యువకుడి గురించి అంతా ఆసక్తిగా ఆరా తీస్తున్నారు. సంగీత్‌కుమార్ తన ఫేస్‌బుక్‌లో సైతం ఐశ్వర్యారాయ్ కొడుకుగానే పేర్కొనడం గమనార్హం.

బోగస్ కార్డుల జారీపై చర్యలు చేపట్టాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి

నర్సీపట్నం, జనవరి 3:

జిల్లాలో బోగస్ ఆధార్ కార్డులు జారీకి సంబంధించి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతీ పథకానికి ఆధార్ అనుసంధానం తప్పదంటున్న తరుణంలో ఆధార్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం ప్రమాదకరమన్నారు. రెండు వేల రూపాయలు తీసుకుని బోగస్ ఆధార్‌కార్డులు జారీచేస్తున్న వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అన్నింటికీ ఆధార్‌కార్డును ప్రామాణికంగా పరిగణిస్తున్న తరుణంలో ఆధార్ కార్డుల భద్రతపై ముప్పు ఏర్పడటం ప్రమాదకరమన్నారు. ప్రభుత్వ పథకాలు, నిధులు అన్నింటినీ పచ్చచొక్కాలు వేసుకున్న వారికి మాత్రమే దక్కే విధంగా అధికార పార్టీకి చెందిన దిగువస్థాయి ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నారన్నారు. కడపలో ఏప్రిల్ 8,9,10 తేదీల్లో రాష్ట్ర మహాసభలు, ఏప్రిల్ 25 నుంచి 29 వరకు కేరళలోని కొల్లాంలో జాతీయ మహాసభలు జరుగుతాయని సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 3, 7, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.



మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.




కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



రంగులు వేయండి

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3 बगुला



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

నేర్చుకుందాం!

Anger = కోపం



పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్


పొడుపు కథ :
అరుగు

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి





తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: మార్చి 1 నుంచి 31వరకు ఉన్నాయి
రూ.100: మార్చి 1 నుంచి 31వరకు ఉన్నాయి
శ్రీనివాసమ్: మార్చి 1 నుంచి 31వరకు ఉన్నాయి
రూ.300 దర్శనం: మార్చి 1 నుంచి 31వరకు ఉన్నాయి
ఆర్జిత సేవలు: మార్చి 5వ తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: జనవరి 24 వరకు ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ



సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేరు	29.4	21.5
విమానాశ్రయం	28.8	18.8

బుధవారం ఆకాశం నిర్మలంగా ఉంటుందని విశాఖ తుపాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ మంగళవారం ఉదయం 7.30కు వాల్తేరులో 61, ఎయిర్ పోర్టులో 71, సాయంత్రం 5 గంటలకు వాల్తేర్‌లో 3, ఎయిర్ పోర్టులో 52 శాతంగా నమోదైంది.

త్రివిక్రమావతారంలో అప్పన్న దర్శనం

సింహాచలం, జనవరి 3: పవిత్రమైన ధనుర్మాసోత్సవాలో అంతర్భాగమైన రాపత్తు ఉత్సవాలలో భాగంగా బుధవారం సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి భక్తులకు త్రివిక్రమావతారంలో దర్శనమిచ్చాడు. ఉత్సవంలో భాగంగా వేకువజామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి సేవాకాలం, ధూపసేవ, బాలభోగం, రాజభోగ నివేదనలు, మధ్యాహ్న పవళింపు సేవలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం సాయింత్రం 5 గంటలకు స్వామివారి ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఒకచేతిలో గద, ఒకచేతిలో కమలం, మిగిలిన రెండుచేతుల్లో సుదర్శన, పాంచజన్యాలు ధరించిన తీరులో నయనానందకరంగా ఆలయ అలంకారి కర్రి సీతారామాచార్యులు అలంకరించారు. ముత్యాల పల్లకిలో త్రివిక్రముడిగా స్వామివారిని, మరొక పల్లకిలో విశిష్టాద్వైత మత ప్రచారకులైన ఆళ్వార్లను ఉంచారు.ఆస్థాన విద్యాంసుల మంగళవాయిద్యాల మోతలు, వేదపారాయణలు, భక్తుల హరినామ స్మరణల నడుమ సింహగిరి మాడవీధుల్లో స్వామివారి తిరువీధి వైభవంగా నిర్వహించారు. తిరువీధిలో మార్గం పొడవునా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయ, అరటి పండ్లు నైవేద్యాలుగా సమర్పించటంతోపాటు కర్పూర నీరాజనాలిచ్చి తమ భక్తిని చాటుకున్నారు.


త్రివిక్రమావతారంలో గోవిందరాజస్వామి

వెంకన్న ఆలయంలో వైభవంగా ధనుర్మాసోత్సవం

సింహాచలం, జనవరి 3: వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవాలయ ఉపాలయంగా కొండదిగువ పూదోటలో కొలువై ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పవిత్రమైన ధనుర్మాసోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం గోదాదేవి తాను ఆచరించి మానవాళికి అందించిన తిరుప్పావైలోని 19వ పాశురాన్ని అనుసంధానం చేశారు. పాశుర భావానికి తగ్గట్టుగా స్వామివారి ఉత్సవమూర్తిని శయ్యపై పవళించిన తీరుగా ఆలయ అర్చకులు శ్రావణ్, రాఘవాచార్యులు అలంకరించిన తీరు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అదేవిధంగా గోదాదేవి తన పాశురంలో వర్ణించిన తీరులో అలంకరించబడిన స్వామివారి చుట్టూ ప్రత్యేక దీపాలంకరణ చేశారు. సింహాచలం పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.


పవళించిన నీలాదేవిగా విశేష అలంకరణ

విశాఖ దక్షిణం
నియోజకవర్గం

నేడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

జ్ఞానాపురం, జనవరి 3: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్‌సీ ఎస్‌టీ కమిషన్ చైర్మన్ కారెంశి వాజీ.. గురువారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్క్యూట్ హౌస్‌లో ఫిర్యాదులు స్వీకరించను న్నట్టు ఉపసంచాలకులు జె.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పదిన్నర నుంచి గంట సేపు కొనసాగనున్న ఈ కార్య క్రమాన్ని ఎస్‌సీ ఎస్‌పీ సంఘ సభ్యులు విని యోగించుకోవాలని ఆయన కోరారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, సలహాలు స్వీకరి స్తారన్నారు.



జన్మభూమి వేదికపై సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి



హాజరైన మహిళలు

ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయం

● 'జన్మభూమి'లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

పూర్ణామార్కెట్, జనవరి 3: ప్రజా సంక్షే మమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్‌కుమార్ అన్నారు. వన్‌టౌన్‌లోని మున్సిపల్ స్టేడియంలో బుధవారం.. 'జన్మ భూమి' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లా డుతూ.. అ ర్హులైన వారందరికీ వృద్ధాప్య, వితంతు, వి కలాంగు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. అదే విధంగా విద్య, వైద్య వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నట్టు వివరించారు. మరోవైపు దక్షిణ నియోజ కవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు . ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నాలుగువందల మంది లబ్ధిపొందా రని పేర్కొన్నారు.

జన్మభూమి ప్రభుత్వ ప్రత్యేక అధికారి నాయక్ మాట్లాడుతూ.. జన్మభూమి ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్నామన్నారు. దక్షిణ నియోజ కవర్గంలో నిరంతరం ప్రజల్లో ఉంటూ సమ స్యల పరిష్కారానికి ఎ మ్మెల్యే వాసుపల్లి గణే ష్‌కుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా .. 'డయల్ యువర్ ఎ మ్మెల్యే', 'ప్రజా దర్బార్' వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. కాగా నియోజకవర్గంలోని 20, 21 వార్డులకు సంబంధించి నిర్వహించిన ఈ జన్మభూమి కార్యక్రమంలో పలువురు గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు గొర్లె శ్రీనివాసనాయుడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

22, 29 వార్డులకు జన్మభూమి నేడు

విశాఖ దక్షిణ నియోజకవర్గం సంబంధిం చిన జన్మభూమి కార్యక్రమం గురువారం ఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతుంద ఎమ్మెల్యే వాసుపల్లి తెలిపారు. ని 22, 29 వా ర్డులకు గాను జరగనున్న ఈ జన్మభూమి కా ర్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ మాణిక్యాల వరప్రసాద్ హాజరవుతారన్నారు.

నర్సింగ్ సిబ్బంది అత్యుత్తమ సేవలు

కేజీహెచ్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డా. కృష్ణమూర్తి



హాజరైన కేజీహెచ్ నర్సింగ్ సిబ్బంది



మాట్లాడుతున్న కేజీహెచ్ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి

మహారాణిపేట, జనవరి 2: కేజీహెచ్‌లో నర్సింగ్ సిబ్బంది అత్యుత్తమ సేవలను అందిస్తున్నారని ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డా. కృష్ణమూర్తి అన్నారు. బుధ వారం.. కేజిహెచ్ నర్సింగ్ విభాగంలో నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. అవసరమైనంత నర్సింగ్ సిబ్బంది లేకపోయినా వారు అందిస్తున్న సేవలు అద్వితీయమని అన్నారు. నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు భూతం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. నర్సింగ్ విద్యార్థులను దశల వారీగా ఆస్పత్రి శిక్షణకు అందించాలని కోరారు. తద్వారా వారి సేవలను వినియోగించు కోగలుగుతామని తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బంది ఫ్యాషన్ షో, ముగ్గుల పోటీ, క్విజ్ నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎంవోలు బంగారయ్య, శాస్త్రి, డా.సాధన, సత్యవర ప్రసాద్‌తో పాటు అసోసియేషన్ నాయకులు సుభాషిణి, శాంతమ్మ, సులోచన, నిర్మలా, డబ్బీరు లక్ష్మి, భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం: ఏపీడీ చిట్టిబాబు

జ్ఞానాపురం, జనవరి 3: ఆరోగ్యమే మహా భాగ్యమని జీవీఎంసీ నాలుగోజోన్ ఏపీడీ చిట్టి బాబు అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం జ్ఞానాపురం బిషప్ మరి యదాసు సామాజిక భవనంలోని వైద్యం ఆరోగ్యం అనే అంశంపై గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభు త్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. 44వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శివ కుమార్ మాట్లాడుతూ.. ఎవరింటి ముందు పరిసరాలు వారు ముందుగా శుభ్రం చేసుకోవాలన్నారు. తడి పొడి చెత్త సేకరణ విషయంలో జీవీఎంసీ సిబ్బందికి సహకరించాలని కోరారు. 44వార్డు టీడీపీ అధ్యక్షుడు ఇరోతి చిన్న కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్య క్రమాల్లో ప్రజలు భాగస్వా ములు కావాలని కోరారు. వక్తలు ఈశ్వరరావు. ఆదిలక్ష్మి తదితరులు ఆరోగ్య సూత్రాలపై వారి అభిప్రాయాలు వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ చిట్టిబాబు

సంక్షిప్తం

బాబాకు సీఎంఆర్ రమణ పూజలు



పూజలు చేస్తున్న రమణ దంపతులు

జ్ఞానాపురం, జనవరి 3: రైల్వే న్యూకోలనీలోని షిర్డీసాయిధ్యాన మంది రాన్ని బుధవారం సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు చేశారు. కాగా ఆలయ నిర్వాహకులు శేషుతో పాటు కమిటీ ప్రతి నిధులు వారిని దుశ్శాలువతో సత్కరిం చారు. ఏడాది పొడుగునా ఈ ధ్యానమం దిరం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా నిత్యాన్నదానం చేయడం గొప్పతనమన్నారు.

అయ్యప్ప పీఠం పూజలు



పూజలందుకుంటున్న అయ్యప్ప

అల్లిపురం: స్థానిక షిర్డీసాయి అ య్యప్ప ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం.. వైర్లెస్‌కాలనీ కోదండ రామాలయం ఆవర ణలో అయ్యప్ప పీఠం పూజలు భక్తులు చేశారు. ఈ సందర్భంగా వినాయకుడు, కుమారస్వామి, లక్ష్మీదేవి, పార్వతీపరమేశ్వ రులు, అయ్యప్ప స్వామి చిత్ర పటాలకు వేర్వేరుగా ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకాలు చేశారు. 18 మెట్ల పూజకు ప్రాధాన్యతనిచ్చారు. గురుస్వా మిగా పి.ఆదిమోహనరెడ్డి వ్యవహరిం చారు. అధిక సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. బుధవారం స్వామివారికి ప్రీ తికరంగా భావిస్తూ ఈ పూజలు నిర్వహిం చినట్టు గురుస్వామి తెలిపారు.

ఘనంగా ధనుర్మాస పూజలు

అల్లిపురం వేంకటేశ్వరమెట్ట వద్ద నున్న బలిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని ధనుర్మాస పూజలు చేసారు. ఇందులో భాగంగా విశేష అర్చనలు, అభిషేకాలు చేశారు. ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం నుంచి సూరిశెట్టి రామారావు శిష్యుడు సింహాచలం బృందం ఆలపించిన భగవద్గీత, భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.

నేడు షిర్డీసాయి పల్లకీ తిరువీధి

స్థానిక వైర్లెస్‌కాలనీ.. కోదండరామాల యకమిటీ ఆధ్వర్యంలో గురువారం షిర్డీ సాయి పల్లకీ తిరువీధి మహోత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం.. స్వామివారి ఉత్సవ విగ్రహా న్ని పల్లకీలో ప్రతిష్ఠించి ప్రధాన వీధుల్లో ఊరేగిస్తారు.

సంక్రాంతి కానుకల పంపిణీ

కంచరపాలెం, జనవరి 3 : ముఖ్యమంత్రి ప్రవేశపె ట్టిన చంద్రన్న సంక్రాంతి కానుకలను జీవీఎంసీ 37వ వా ర్డులో బుధవారం టీడీపీ వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రొంగలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మాధవస్వామి ఆలయ మార్గంలో
మహా దుర్గంధం



మాధవస్వామి దేవాలయం రోడ్డు పక్కన చెత్తకుప్పలు

- ఎక్కడ చూసినా చెత్తకుప్పలే..
- ప్రకటనలకే పరిమితమైన స్వచ్ఛ భారత్
- స్థానికులు, భక్తుల ఆవేదన

మాధవధార : అధికారుల పర్యవేక్షణ లోపం, శానిటరీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా జీవీఎంసీ 39వ వార్డు 48 ఎ బస్టాప్ నుంచి మాధవస్వామి దేవాలయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఎక్కడపడితే అక్కడ చెత్త నిల్వలు పేరుకు పోతున్నాయి.ఈ చెత్త కుప్పల్లోని వ్యర్థాలను కుక్కలు రోడ్డుపై పడివేస్తుండడంతో తీవ్ర దుర్గంధం వెలువడుతున్నది. రోడ్డుపై రాకపోకలు సాగించే భక్తులు ముక్కులు మూసుకుని దేవాలయానికి వెళ్లాల్సి వస్తున్నది. దేవాలయ ప్రాంగణంలోని ధారకు విశిష్టతకు ఉండడంతో రోజూ భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వస్తుంటారు. గతంలో జీవీఎంసీ ఆరోగ్య శాఖాధికారులు, పారిశుధ్య సిబ్బందితో కలిసి స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ రహదారిలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఆ సమయంలో పరిసరాలు శుభ్రం చేయడం తప్ప ఆ తరువాత ఎవరూ పట్టించుకోలేదు. దీంతో స్వచ్ఛ భారత్ ఫొటోలు, హంగూఆర్బాటలకే పరిమితం అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఈ రహదారిలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. పారిశుధ్య సిబ్బంది దృష్టికి తీసుకెళితే మీరే శుభ్రం చేసుకోవాలంటూ దురుసుగా మాట్లాడుతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.

పవిత్రమైన దేవాలయం రహదారిలోనే పరిస్థితి ఇంత అధ్వానంగా ఉంటే మిగిలిన రోడ్ల పరిస్థితి ఏమిటని పలువురు అంటున్నారు. ఈ రహదారికి ఇరువైపులా ఉన్న తోటల నిర్వాహకులు కూడా లోపల భోజనాలు, విందులకు అద్దెకు ఇవ్వడం మినహా పరిశుభ్రతపై దృష్టి సారించడం లేదు. దీంతో ఈ ప్రాంతం అపరిశుభ్రంగా ఉంటున్నదని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు స్పందించి ఈ రహదారిలో శుభ్రతకు చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.



రోడ్డు పక్కన వేసిన చెత్తాచెదారాలు

32వ వార్డులో జన్మభూమి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్సీ రమణమూర్తి

అక్కయ్యపాలెం, జనవరి 3 : నగర పరిధి 32వ వార్డు శ్రీనివాసనగర్‌లోని దాడి రామ్మూర్తి కల్యాణమండపంలో బుధవారం సాయంత్రం జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోన్-4 జోనల్ కమిషనర్ రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్త వేర్వేరుగా పారిశుధ్య సిబ్బందికి అందించాలన్నారు. పరిసరాలు శుభ్రత వల్ల వ్యాధుల నియంత్రణ, దోమల బెడద లేకుండా చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డు అధ్యక్షుడు మోకిని సత్తిబాబు, టౌన్‌ప్లానింగ్ అధికారి లావణ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాండురంగారావు, సీవో శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైకి మరుగుదొడ్డి మురుగు

అక్కయ్యపాలెం, జనవరి 3 : నగర పరిధి 12వ వార్డు లలితానగర్‌లోని ఓ మరుగుదొడ్డి పైపు ద్వారా మురుగు రోడ్డుపైకి రావడంతో దుర్గంధం వెదజల్లుతున్నది. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ అపార్టుమెంటు మరుగుదొడ్లకు సెప్టిక్ ట్యాంకు లేకపోవడంతో దానికి సంబంధించిన పైపు రోడ్డుపై ఉన్న డ్రైనేజీకి అనుసంధానం చేయడం వల్లే ఇలా జరుగుతున్నదని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రతి ఒక్కరూ సేవాభావంతో మెలగాలి

- డాక్టర్ ఎస్.విజయ్‌కుమార్



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విజయ్‌కుమార్, ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు, ఏఎంసీ ప్రిన్సిపాల్ సుధాకర్, డాక్టర్ సీతామహాలక్ష్మి తదితరులు

సీతంపేట, జనవరి 1 : ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని, అవయవదానం, శరీరదానం, రక్తదానం చేయడంలో ముందుండాలని విజయ్‌నిర్మాణ్ కంపెనీ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టుఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి, సావిత్రిబాయి పూలే విశిష్ట సేవాసంస్థ పురస్కారాలను ప్రదానం చేశారు. ట్రస్టు వ్యవస్థాపకురాలు డాక్టర్ జి.సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య ఆత్మీయ అతిథిగా విచ్చేసిన విజయ్‌కుమార్ మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సాంఘిక విప్లవయోధురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్న ట్రస్టును అభినందించారు.

గౌరవ అతిథులుగా విచ్చేసిన ఆంధ్రా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్ మాట్లాడుతూ అవయవదానం చేయడం వల్ల వైద్య విద్యార్థులకు పూర్తి స్థాయిలో బోధన జరుగుతుందన్నారు.

ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పు రావాలన్నారు. ఆ రోజుల్లో సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్థాయిలో నిలిచాయన్నారు.

డాక్టర్ జి.సీతామహాలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సేవ కార్యక్రమాలు చేపడుతున్నమన్నారు. ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవ కార్యక్రమాలను వివరించారు. ఎప్పటికీ సావిత్రిబాయి పూలే ఆదర్శనీయురాలని పేర్కొన్నారు.

పూలే విశిష్ట సేవా పురస్కారాల ప్రదానం

కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే విశిష్ట సేవా పురస్కారాలను ఎం.భాస్కర్ నాయుడు, కన్నెగంటి అనసూయ, విజయభాను కోటే, డాక్టర్ లక్ష్మీసుహాసినికి అతిథుల చేతుల మీదుగా అందజేశారు. శరీర, అవయవ దాతలకు అభినందన పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ ప్రతినిధులు కె.భారతి, విజయ, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందుకుంటున్న భాస్కరనాయుడు, అనసూయ, విజయభాను, లక్ష్మీసుహాసిని

సంక్షిప్తం

పాము కలకలం



పామును పట్టుకుంటున్న దృశ్యం

అక్కయ్యపాలెం, జనవరి 3 : పోర్టు కళావాణి ఆడిటోరియం వెనుక రోడ్డులో బుధవారం పాము కలకలం రేపింది. దీన్ని చూసి పాదచారులు భయభ్రాంతులతో పరుగులు తీశారు. ఆ ప్రాంతంలోని డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు సమాచారం అందించడంతో జూ అధికారులు వచ్చి పామును పట్టుకున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో పాముల సంచారం ఎక్కువైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పదేళ్లుగా ఈ జీపు ఇక్కడే..!



ఎనభై అడుగుల రోడ్డు దిగువ వీధిలో నిరుపయోగంగా ఉన్న కారు

అక్కయ్యపాలెం, జనవరి 3 : స్థానిక ఎనభై అడుగుల రోడ్డు గౌరీపరమేశ్వర కల్యాణమండపం దిగువ వీధిలో ఓ జీపు నిరుపయోగంగా ఉంది. ఈ వాహనం పదేళ్లుగా ఇక్కడే ఉందని, ఎవరిదో తెలియదని స్థానికులు చెబుతున్నారు. జీపు ముందు, వెనుక అద్దాలు పగిలిపోయి ఉన్నాయి. ఈ విషయాన్ని పలుమార్లు జీవీఎంసీ అధికారులు, పోలీసులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని అంటున్నారు. అసలు ఈ వాహనం ఎవరిదో తెలియడం లేదని చెబుతున్నారు. జీపు అడ్డుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అంటున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు, అధికారులు స్పందించి ఈ వాహనం తరలింపునకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీసీ కెమెరాలు తప్పనిసరి

తాటిచెట్లపాలెం, జనవరి 3 : కంచరపాలెం, ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిలో వున్న ఆలయాలు, ప్రార్థనామందిరాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులకు వెస్ట్‌జోన్ ఏసీపీ లంకా అర్జున్ సూచించారు. ప్రార్థనా మందిరాలు, పరిసర ప్రాంతాల్లో చోరీలు,నేరాలు జరగడమే కాకుండా భద్రత విషయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులకు ఆయన వివరించారు. కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల నేరాల దర్యాప్తు సులభం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ.సూర్యనారాయణపాల్గొన్నారు.

నేడు స్వచ్ఛభారత్‌పై సమావేశం

వేపగుంట జనవరి 3: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం నాయుడు తోట కృష్ణానగర్ వేదిక పంక్షన్ హాల్‌లో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌పై సమావేశం నిర్వహిస్తున్నట్టు ఏపీడీ బొజ్జ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత అంశంపై జీవీఎంసీ అధికారులు పలు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారని తెలిపారు. సమావేశానికి జన్మభూమి కమిటీసభ్యులు, డ్వాక్రా మహిళా సంఘాలు, 69వ వార్డు స్థానిక మహిళా సంఘాలు పాల్గొనాలని ఆ ప్రకటనలో కోరారు.

అమ్మో.. స్పీడ్ బ్రేకర్లు

రంగులు వేయకపోవడం,
ఎత్తుగా నిర్మించడంతో ప్రమాదాలు
నిబంధనలకు విరుద్ధంగా
ఎక్కడికక్కడ ఏర్పాటు

పరవాడ, జనవరి 3: వాహనాల వేగాన్ని నియంత్రించడానికి ఏర్పాటు చేస్తున్న స్పీడ్ బ్రేకర్లు కొన్నిసార్లు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటిని నిబంధనలకు విరుద్ధంగా పలు చోట్ల ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీధుల్లో అడుగుకొక స్పీడ్ బ్రేకర్‌తో వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. ఆర్ అండ్ బీ శాఖ అనుమతులు లేకుండా మెయిన్ రోడ్లతోపాటు పల్లెల్లోని రహదారులపై ఎక్కడికక్కడ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం మారింది. మండలంలో తాణాం, వెన్నెలపాలెం, గౌతులచ్చన్ననగర్, బొద్దపువానిపాలెం, ముత్యాలమ్మపాలెం, ఫార్మాసిటీ, తాడి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్లతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల నిర్మాణ సమయంలో ఎవరింటికి ఎదురుగా వారు స్పీడు బ్రేకరును ఏర్పాటు చేసుకున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వీటికి రంగులు వేయకపోవడం, ఎత్తుగా నిర్మించడంతో రాత్రి సమయంలో వాహనచోదకులు గమనించలేక వేగాన్ని అదుపు చేయలేక జారి పడుతున్నారు. ఇటీవల దీపాంజలినగర్ వద్ద స్పీడ్ బ్రేకర్ల వద్ద జరిగిన రెండు ప్రమాదాల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఫార్మాసిటీకాలనీ, వెన్నెలపాలెంలో నిర్మించిన స్పీడ్ బ్రేకర్లతో పరిశ్రమలకు రాకపోకలు సాగించే కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారు.



వెన్నెలపాలెం వద్ద ప్రమాదాలకు కారణమవుతున్న స్పీడ్ బ్రేకర్

రంగులు వేయాలి



రహదారులపై ఎత్తుగా నిర్మించిన స్పీడ్ బ్రేకర్లతో రాత్రి సమయంలో ప్రయాణించే కార్మికులు, ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధాన కూడళ్లలో ఉన్న స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేయాలి. ఆర్ అండ్ బీ అధికారుల అనుమతితో వీటిని ఏర్పాటు చేయాలి.

గనిరెడ్డి కనకారావు, తాడి

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అనుమతి అవసరం



ఆర్ అండ్ బీ అధికారుల అనుమతి లేకుండా స్పీడ్ బ్రేకర్లను నిర్మించడం నిబంధనలకు విరుద్ధం. అటువంటి వాటిని తొలగించాలని సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తాం. అనుమతులు లేకుండా స్పీడ్ బ్రేకర్లను నిర్మించిన వారిపై చర్యలు తీసుకుంటాం.

స్వామినాయుడు, సీఐ, పరవాడ

సంక్షిప్తం



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వర్మ

'ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి'

సబ్బవరం, జనవరి 3: ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డీవైఎన్ వర్మ అన్నారు. బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆరోగ్యమే మహభాగ్యం అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ వర్మ మాట్లాడుతూ మనిషి మనుగడ ఆరోగ్యంపైనే ఆధారపడి వుంటుందన్నారు. మరో అతిథి స్థానిక వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ డెంగ్యూ, వైరల్, మలేరియా జ్వరాలను అధిగమించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. అనంతరం చిన గొల్లలపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద విద్యార్థులకు ముగ్గులు పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పల్లా తాతారావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి సత్యప్రసాద్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలి

వేపగుంట, జనవరి 3: ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న బీమా తదితర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జోన్-6 అసిస్టెంట్ కమిషనర్ డి.లక్ష్మి అన్నారు. బుధవారం పల్లి నారాయణపురం కమ్యునిటీ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అసంఘటిత కార్మికులు ఈ పథకాన్ని ఉపయోగించుకోవడం వలన ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఆరోగ్య పరిరక్షణపై ప్రతీ ఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించారు. కొత్తగా వచ్చిన చంద్రన్న బీమా కార్డులను అందజేశారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, జన్మభూమి కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, చుక్కా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వార్డులవారీగా బీమా బాండ్ల పంపిణీ

వేపగుంట జోన్-6 పరిధిలో 66 నుంచి72వ వార్డుల వారీగా చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేస్తున్నట్టు ఏపీడీ బొజ్జ ప్రసాదరావు తెలిపారు. గతంలో చంద్రన్న బీమా తీసుకున్న వారందరికి బాండ్లను ఆయా వార్డుల వారీగా రిసోర్స్ పర్సన్, డ్వాక్రా ఆర్పీలు బాండ్లు ఇస్తారన్నారు. కొత్తగా రెన్యువల్ ఫీజులను కూడా వసూలు చేసే ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.



లారీ డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

టార్పాలిన్ కట్టని బొగ్గు లారీలను నిలివేయాలి

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

సబ్బవరం,రూరల్, జనవరి 3: బొగ్గు లారీలకు పైన టార్పాలిన్‌లు కట్టకుండా ప్రయాణిస్తే అటువంటి వాహనాలను నిలిపివేయాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయాణమూర్తి సూచించారు. అసకపల్లి-లంకెలపాలెం రోడ్డులో జిందాల్ కంపెనీలకు వెళుతున్న లారీలను ఎమ్మెల్యే బండారు పైడివాడఅగ్రహారం వద్ద బుధవారం నిలిపివేసి పరిశీలించారు. లారీలపైన టార్పాలిన్ కట్టకపోవడంతో డ్రైవర్లు, క్లీనర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తార్పాలిన్ కట్టకపోవడంతో దారిపొడుగునా బొగ్గు గాలికి ఎగిరి వాయుకాలుష్యం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టార్పాలిన్ కట్టని లారీలను నిలిపివేయాలని సూచించారు.

జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీలకు ఎంపిక

విశాఖపట్నం, జనవరి 3: ఫిబ్రవరిలో లూధియాన(పంజాబ్)లో జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు జరగనున్నాయి. పోటీలకు ఈనెల7న పెదగంట్యాడలోని సత్యహెల్త్ కేర్ జిమ్‌లో ఎంపికలు నిర్వహించనున్నారు. బాడీబిల్డర్‌లు ఈనెల 5లోగా పేర్లను నమోదుచేసుకోవాలని విశాఖ న్యూ ఫిట్‌నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాజారావు తెలిపారు. వివరాలకు 9885751762 కు సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



పెందుర్తిలో సావిత్రిబాయికి నివాళులర్పిస్తున్న బోను కృష్ణ



పరవాడలో సావిత్రి బాయికి నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ బృందం

పెందుర్తి, జనవరి 3: మహిళలకు అక్షరాలు నేర్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోను కృష్ణ అన్నారు. మండల పరిషత్ ప్రాంగణంలోని గల అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం బీఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్త్రీ విద్యకు కృషి చేసిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో బీఎస్పీ నేతలు మల్లువలస సూర్యనారాయణ, దాలిరాజు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ బాలికోన్నత పాఠశాలలో...

పరవాడ: పరవాడ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత యూటీఎఫ్ బృందం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అభ్యుదయం కోసం సావిత్రిబాయి పూలే ఎంతో పోరాట పటిమను కనబరచారన్నారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఆమేనని గుర్తు చేశారు. విద్యార్థులంతా సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వై.జగన్నాథ్ దాస్, యూటీఎఫ్ నాయకులు ప్రకాశ్, రాము నాయుడు, అలీ, శాంతకుమారి, అనిత, నిర్మలాకుమారి, రోజా, చైతన్య, విజయకుమార్, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

పరవాడ, జనవరి 3: చంద్రన్న సంక్రాంతి కానుకలను మండల ఉపాధ్యక్షురాలు చింతకాయల సుజాత బుధవారం ముత్యాలమ్మపాలెంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సామాజిక భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేద వర్గాలంతా పండుగను ఆనందంగా నిర్వహించుకోవాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుకలను అందజేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, పంచాయతీ కార్యదర్శి త్రినాథ్, డీలర్ సోమేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకులు పంపిణీ చేస్తున్న మండల ఉపాధ్యక్షురాలు సుజాత

ధర్మారాయుడుపేటలో...

రావాడ పంచాయతీ ధర్మారాయుడుపేటలో చంద్రన్న సంక్రాంతి కానుకలను తెలుగుయువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వియ్యపు చిన్న బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. సంక్రాంతిని అన్ని వర్గాల వారు ఘనంగా చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్రాంతి కానుకలను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కావలి రామస్వామినాయుడు, సారిపల్లి జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పశ్చిమం
నియోజకవర్గం

ఆంధ్రజ్యోతి 5
విశాఖ సిటీ • గురువారం
4 జనవరి 2018
www.andhrajyothy.com

విద్యార్థులకు సంక్షేమ ఫలాలపై పోటీలు

సింధియా, జనవరి 3 : జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా షిప్‌యార్డు కాళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, స్వచ్ఛత అనే అంశాలపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ఆయా అంశాలపై అవగాహన కలిగించిందని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.చిరంజీవి తెలిపారు.



స్వచ్ఛ విశాఖ సాధనే ధ్యేయంగా..

- నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులు
- ప్రధాన రహదారిలో చెత్త వేస్తున్న వ్యాపారులు
- కఠినంగా వ్యవహరిస్తామని జీవీఎంసీ హెచ్చరిక

గోపాలపట్నం, జనవరి 2: స్వచ్ఛ నగరాల్లో విశాఖకు మెరుగైన స్థానం కల్పించడానికి జీవీఎంసీ అధికారులతోపాటు వందల మంది పారిశుధ్య కార్మికులు రేయింబవళ్లు కృషి చేస్తున్నారు. అయితే కొందరు అవగాహనా రాహిత్యం కారణంగా పారిశుధ్యానికి విఘాతం కలిగించడంతో నగరం అపరిశుభ్రంగా మారడంతోపాటు కార్మికులకు రెట్టింపు శ్రమ కలిగిస్తుందనడంలో సందేహం లేదు.

స్వచ్ఛ నగరాల్లో మూడవ స్థానం పొందిన విశాఖకు మరింత మెరుగైన స్థానం సాధించాలనే తపనతో గత కొంత కాలంగా జీవీఎంసీ విస్తృతంగా స్వచ్ఛ విశాఖ కోసం ప్రచారం చేస్తున్నది. చెత్త తరలింపునకు అధునాతన వాహనాలు, నగరంలోని ప్రధాన కూడళ్లల్లో సులభ్‌కాంప్లెక్స్‌ల నిర్మాణంతోపాటు రహదారులపై డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేస్తున్నది. దీంతోపాటు బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో పారిశుధ్య కార్మికులు కూడా రేయింబవళ్లు శ్రమించి వీధులను, ప్రధాన రహదారులను శుభ్రం చేస్తున్నారు. ఈ మేరకు పారిశుధ్య నిర్వహణకు కార్మికులకు సహరించాలంటూ ప్రతి ఒక్కరూ విధిగా చెత్త కుండీలను వినియోగించాలని కోరుతూ ఇటీవల ప్రధాన రహదారుల్లో గల ప్రతి దుకాణదారులు తమ దుకాణాల వద్ద విధిగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకోవాలని జడ్‌సీ సూచించారు. అయితే ప్రధాన రహదారిలోని వ్యాపార సముదాయాల్లోని కొందరు దుకాణదారులు మాత్రం తమకు పట్టనట్టు వ్యవహరిస్తూ పారిశుధ్యానికి విఘాతం కలిగిస్తున్నారు. దుకాణాల వద్ద చెత్త బుట్టలు ఏర్పాటు చేయకుండా చెత్తను ఇష్టారాజ్యంగా రహదారిపై వేస్తున్నారు. దీనివలన చెత్త తరలింపులో పారిశుధ్య కార్మికులు ఇబ్బందిపడుతున్నారు. పారిశుధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నా శతశాతం పారిశుధ్య సాధన సాధ్యపడటం లేదని జీవీఎంసీ అధికారులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై వర్తకులకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్టు జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు.



బీఆర్‌టీఎస్ సర్వీసు రోడ్డులో దుకాణాల బయట వేసిన చెత్త

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు తినిపిస్తున్న నానాజీ

శ్రీహరిపురం: జాతీయ తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 186వ జయంతి కార్యక్రమాన్ని బహుజన సమాజ పార్టీ (బీఎస్‌పీ) పశ్చిమ నియోజకవర్గం కన్వీనర్ పి.నానాజీ ఆధ్వర్యంలో శ్రీహరిపురం జీవీఎంసీ పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ మహిళలకు చదువు నేర్పించిన తొలి మహిళ సావిత్రిబాయి పూలేనని అన్నారు. ఆమె భారతదేశానికి ఎన్నో సేవలు అందించిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, తెలుగు యువత కార్యదర్శి పోతబత్తుల శ్రీనివాస్, 49వ వార్డు టీడీపీ ఉపాధ్యక్షులు మజ్జిమాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.



కోచ్‌లతో జాతీయ పోటీలకు ఎంపికైన బాక్సర్లు

జాతీయ బాక్సింగ్ పోటీలకు నలుగురి ఎంపిక

శ్రీహరిపురం, జనవరి 3: జాతీయ ఇంటర్ జోన్ బాక్సింగ్ పోటీలకు పారిశ్రామిక ప్రాంతానికి చెందిన నలుగురు బాక్సర్లు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా కోచ్‌లు రామారావు (టైసన్), హరిబు శ్రీహరిపురంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఎంపికైన బాక్సర్లను అభినందించారు. ఈ నెల 5, 6, 7 తేదీలలో పాండిచ్చేరిలో ఇండియన్ అమెచ్యూర్ బాక్సింగ్ క్లబ్ నిర్వహించే పోటీలకు విశాఖ బాక్సింగ్ అసోసియేషన్ పారిశ్రామిక ప్రాంతానికి చెందిన నలుగురు బాక్సర్లు ఎం. జయంత్ సాయి స్వరూప్, వై.ప్రభుదాస్, వి.సాయి, పి.హరీష్‌లు వివిధ కేటగిరీల్లో ఎంపికయ్యారు. ఈ బాక్సర్లను పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పీవీ సురేష్, ములకపల్లి పెంటారావు, పూండి మల్లేశ్వరరావు, కింతాడ రాజశేఖర్, అనిల్, శ్రీను తదితరులు అభినందించారు.

మెప్మా ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ

కంచరపాలెం : పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో జీవీఎంసీ 37వ వార్డు పరిధి కొండవాలు ప్రాంతం పెదకొత్తూరులో నిరుద్యోగులు, విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం టీడీపీ, బీజేపీ వార్డు నాయకులు గంకల అప్పారావు, కోరిబిల్లి విజయ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జీవీ ఎంసీ మెప్మా సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రారంభిస్తున్న అప్పారావు

ఘనంగా ధనుర్మాస పూజలు

అల్లిపురం, జనవరి 2: వెంకటేశ్వరమెట్ట వద్ద నున్న బలిగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని ధనుర్మాస పూజలు చేసారు. ఇందులో భాగంగా విశేష అర్చనలు, అభిషేకాలు చేశారు. ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం నుంచి సూరిశెట్టి రామారావు శిష్యుడు సింహాచలం బృందం ఆలపించిన భగవద్గీత, భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి.

కంపరపాలెంలో వరికుప్పలు దగ్ధం



వరి కుప్పల నుంచి పొగలు వస్తున్న దృశ్యం

గోపాలపట్నం, జనవరి 3: స్థానిక కంపరపాలెం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాల్లో గ్రామ రైతులు నూర్పుకు సిద్ధంగా ఉంచిన వరికుప్పలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కంపర తాతబాబుకు చెందిన రెండు వరికుప్పలు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో సుమారు రూ.60 వేల ఆస్తినష్టం సంభవించిందని తాతాబాబు తెలిపారు. వరికుప్పలకు నిప్పంటించినా మంచు కారణంగా మంటలు వ్యాపించకపోవడంతో సమీపంలో ఉన్న వరికుప్పలకు నిప్పంటుకోలేదు. కాగా వరికుప్పలకు నిప్పంటుకున్నట్టు తెలుసుకున్న రైతులు బుధవారం తెల్లవారుజామున సంఘటనా స్థలానికి చేరుకుని మర్రిపాలెం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. అయితే వరికుప్పలకు నిప్పంటించిన ఘటనపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఎన్నడూ ఇటువంటి సంఘటనలు జరగలేదని అంటున్నారు.

సంక్షిప్తం



స్టేషన్ ప్రాంగణంలో భవనానికి రంగులు వేస్తున్న దృశ్యం

సింహాచలం రైల్వే స్టేషన్‌కు రంగులు

గోపాలపట్నం, జనవరి 3: సింహాచలం రైల్వే స్టేషన్‌కు రంగులు వేసి ఆధునీకరించడంతో ప్రాంగణంలో ఎంతో సుందరంగా కనిపిస్తుంది. రైల్వేశాఖ అభివృద్ధి చేస్తున్న 100 రైల్వేస్టేషన్‌లలో సింహాచలం రైల్వే స్టేషన్‌కు స్థానం లభించడంతో స్టేషన్‌లో అభివృద్ధి పనులు గత ఏడాది నుంచి ఎంతో చురుగ్గా జరుగుతున్నాయి. ప్రాంగణంను అభివృద్ధి చేయడం వంటి పనులపై కూడా రైల్వే శాఖ అధికారులు దృష్టిసారించడంతో స్టేషన్ ప్రాంగణంను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.



జనతాకాలనీలో గెడ్డలో పూడిక తీస్తున్న దృశ్యం

కాలనీ సంఘం చొరవతో గెడ్డలో పూడికతీత

గోపాలపట్నం, జనవరి 2: నగర పరిధి 66వ వార్డు జనతాకాలనీ, నందమూరినగర్ కాలనీల మధ్య గల గెడ్డ దుర్గంధం మారడంతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు. గెడ్డ పూడికతో నిండి ఉండటం వలన కాలనీలో పారిశుధ్యానికి విఘాతం కలగడంతోపాటు గెడ్డ పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా చాలా ఇబ్బంది పడేవారు. ఈ మేరకు కాలనీ మహిళా సంఘం అధ్యక్షురాలు మొజ్జాడ విమల గ్రేటర్ కమిషనర్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో జీవీఎంసీ సిబ్బంది గెడ్డలో పూడికతీత కార్యక్రమం బుధవారం చేపట్టారు.

కాగా గెడ్డ కొంతమేర వరకూ పూడిక తొలగించినా గెడ్డ ఆక్రమణల కారణంగా పూడిక తొలగింపు పూర్తిస్థాయిగా జరగలేదు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ



అక్కిరెడ్డిపాలెం, జనవరి 3: మిందిలో ఇటీవల మృతి చెందిన ముత్యాలనాయుడు కుటుంబానికి ప్రభుత్వం మంజూరుచేసిన చంద్రన్న బీమా పరిహారాన్ని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఈటి శ్రీను బుధవారం అందచేశారు. మిందిలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు శిరం రాజేష్, మల్లెపూల నిర్మలాకుమారి, రోహిణి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మొరాయిస్తున్న ఈ-పోస్ యంత్రాలు

ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్డుదారులు

రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారుల క్యూ



ఎల్వీ నగర్‌లోని చౌక ధరల దుకాణం వద్ద పడిగాపులు కాస్తున్న కార్డుదారులు

ఆటోనగర్, జనవరి 3: ఈ పోస్ యంత్రాలు మొరాయిస్తుండడంతో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీలో తీవ్ర జాప్యం ఏర్పడుతోంది. చౌక ధరల దుకాణాలలోని ఈ-పోస్ యంత్రాలు తరచూ మొరాయిస్తుండడంతో పనులు మానుకుని వస్తున్న మహిళలు, కార్మికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. జనవరి 5వ తేదీ వరకు మాత్రమే సరుకులు పంపిణీ చేస్తామని నిర్వాహకులు కచ్చితంగా తేల్చి చెబుతున్నారని వాపోతున్నారు. మరికొంతమంది డిపో యజమానులు మాత్రం జనవరి 14 వరకూ మెషీన్లు పని చేస్తాయని అంతవరకూ రేషన్ సరుకులు పంపిణీ చేస్తామని తెలియజేస్తున్నారు. దీంతో అయోమయానికి గురవుతున్న లబ్ధిదారులు ఉదయం 6 గంటలకే రేషన్‌షాపుల వద్దకు చేరుకుని క్యూ కడుతున్నారు. వేలి ముద్రల యంత్రాలు సక్రమంగా పనిచేయకపోయినా సమయ పాలన, యంత్రాలు మొరాయిస్తున్నాయనే నెపంతో దుకాణాలను మూసి వేస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. సాధారణ రోజులలో సమయపాలన పాటించడం పరామామూలేనని పండుగ సందర్భంగా పనివేళల్లో మార్పులు తీసుకువచ్చి ప్రజలకు మేలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కార్డుదారులు కోరుతున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పూర్వ పద్ధతిలో పేర్లు, కార్డు నంబర్లు నమోదు చేసుకుని సరుకులు అందజేస్తే బాగుంటుందని డిపో యజమానులపై ఒత్తిడి తెస్తున్నారు. అదేవిధంగా పండుగ వరకూ సరుకులు పంపిణీ చేయాలని కోరుతున్నారు. జనవరి 5 తరువాత రేషన్‌సరుకులు పంపిణీ చేయడం కుదరదని కొంతమంది డిపో యజమానులు తేల్చి చెబుతుండడంతో ప్రజల్లో ఆతృత ఎక్కువవుతోంది. దీంతో రేషన్ డిపోల యజమానులు భోజన విరామ సమయానికి దుకాణాలు మూసి వెళుతున్నా కార్డుదారులు మాత్రం ఇంటికి వెల్లకుండా రేషన్ షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

సంక్షిప్తం



చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వర రావు

బీసీ రుణాల పంపిణీ

ఆటోనగర్ / కూర్మన్నపాలెం, జనవరి 3: రాష్ట్రంలోని బీసీలను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు విశేషమయిన కృషి చేస్తున్నారని మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు అన్నారు. జీవీఎంసీ 58 వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న రజకులకు బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరయ్యాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లేళ్ల మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కెనరా బ్యాంకు సహకారంతో రుణాలు పొందిన రజకులకు ఒక్కొక్కరికి 50,000 రూపాయల చొప్పున రూ.7,50,000 చెక్కులను అందించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కర్రి ఈశ్వరరావు, తోకాడ రాము, జాగారపు లక్ష్మి, వార్డు టీడీపీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బాడీబిల్డింగ్ పోటీలకు ఎంపిక

పెదగంట్యాడ, జనవరి 3: ఫిబ్రవరిలో లూథియాన(పంజాబ్)లో జాతీయ స్థాయి బాడీబిల్డింగ్ పోటీలు జరగనున్నాయి. పోటీలకు ఈనెల7న పెదగంట్యాడలోని సత్యహెల్త్‌కేర్ జిమ్‌లో ఎంపికలు నిర్వహించనున్నారు. బాడీబిల్డర్లు ఈనెల 5లోగా పేర్లను నమోదుచేసుకోవాలని విశాఖ న్యూ ఫిట్‌నెస్ బాడీబిల్డర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాజారావు తెలిపారు. వివరాలకు 9885751762కు సంప్రదించాలని తెలిపారు.



పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటుతున్న హెచ్ఎం ఎంఎల్ఎస్ కాంతం

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

లేమర్తి జెడ్పీ స్కూల్ హెచ్ఎం కాంతం

అగనంపూడి, జనవరి3: జీవీఎంసీ 56 వార్డు ఫార్మాసిటీ పునరావాసకాలనీ లేమర్తి జెడ్పీ స్కూల్ ప్రాంగణంలో బుధవారం వివిధ రకాల మొక్కలను నాటారు. మొక్కల రాజు ఆర్థిక సహకారంతో సమకూర్చిన మొక్కలను హెచ్ఎం ఎంఎల్ఎస్. కాంతం నాటారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలన్నారు. భావితరాలకు మంచి ఆరోగ్యం అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అవి వృక్షాలుగా మారి కాలుష్యం నుంచి మనల్ని కాపాడుతాయన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఇస్మాయిల్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఇదిలావుంటే జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు.

ధనుర్మాస ప్రత్యేక పూజలు



పెదగంట్యాడ, జనవరి 3: జీవీఎంసీ 62వవార్డు వెంకటాద్రి కొండపై శ్రీకల్యాణ వెంకటేశ్వరాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా దీపాలంకరణ నిర్వహించారు.

అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరావు



ధర్నా చేస్తున్న డీహెచ్‌పీఎస్ నాయకులు

కూర్మన్నపాలెం/ఉక్కుటౌన్‌షిప్, జనవరి 3: గిరిజన మూగ బాలికపై అత్యాచారానికి పాల్పడిన చింతాడ విశ్వనాథాన్ని, అతనికి అండగా నిలిచిన వారందరిని కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటరావు డిమాండ్ చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమితి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసును మాఫీ చేసేందుకు ప్రయత్నం చేయటం దుర్మార్గమన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలిని ప్రభుత్వం ఆదుకొని ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు బూసి పరమేశ్వరి, గుంజా చింతయ్య, పుల్‌జాన్‌టోప్పో, సాంబారిబర్లా, తుఫాన్‌కుమార్, బి.విజయలక్ష్మి, కె.లక్ష్మి, ఎస్.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

52వ వార్డులో జీవీఎంసీ కమిషనర్ పర్యటన



పెదగంట్యాడ, జనవరి 3: కంపోస్ట్ తయారీ కేంద్రాలుగా మనవ్యర్థాల బదిలీ కేంద్రాలను రూపొందించాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ సిబ్బందికి సూచించారు. బుధవారం 52వవార్డులోని పలుప్రాంతాలతోపాటు, పోర్టు రోడ్డులోవున్న డంపింగ్ యార్డును ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వ్యర్థాల బదిలీ కేంద్రాల స్థలాన్ని పూర్తిగా సద్వినియోగం చేయాలని సూచించారు. నడుపూరు ప్రధాన గెడ్డతోపాటు డ్రైనేజీలను పరిశీలించి వాటి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని జోనల్ కమిషనర్ సోమన్నారాయణకు సూచించారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు, గ్రీన్‌బెల్ట్ అభివృద్ధికి దోహదపడాలన్నారు. వార్డు పరిధిలో వున్న రీసోర్స్ సెంటర్‌ను పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఖాళీ స్థలాలను క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. పర్యటనలో ఈఈ నాగేశ్వరరావు, ఏఎంహెచ్‌వో జయరామ్, ఏసీపీ తదితరులు వున్నారు.

జాతీయ క్రీడాకారులకు అభినందనలు



క్రీడాకారులను అభినందిస్తున్న సీఎండీ పి.మధుసూదన్

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 3: ఇటీవల రూర్కెలా స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ఆలిండియా స్టీల్‌ప్లాంట్‌ల చెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతలైన విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులను సీఎండీ పి.మధుసూదన్ అభినందించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ ఉద్యోగులు అన్ని రంగాల్లో రాణించి విజేతలుగా నిలవడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు అభిషేక్ మైతి, వీఎస్.నాయుడు, శివప్రసాద్, కిరణ్‌కుమార్, ఆర్.చైతన్య, డీవీ రమణ, ఎం.ఆదినారాయణ, ఎంఎస్ఎన్.మూర్తిలను అభినందించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జీఎం ఆర్వీ రావు, క్రీడా విభాగాధిపతి ఎంఎస్.కుమార్, మేనేజర్ కాశీవిశ్వేశ్వరరావు, అధికారులు క్రాంతికుమార్, ఎం.అన్వేష్ పాల్గొన్నారు.

నలుగురు మందుబాబులకు జరిమానా జైలుశిక్ష

పెదగంట్యాడ, జనవరి 3: న్యూపోర్టు ట్రాఫిక్ పోలీసులు బుధవారం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు మందుబాబులకు జరిమానా, జైలు శిక్ష విధించారు. చింతపల్లి సోమరాజు, గంట్యాడ సత్యారావు, బీవీ నాయుడు, వానపల్లి శ్రీను మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడగా వారిపై కేసులునమోదు కోర్టుకు హాజరుపరిచారు. గాజువాక మొదటి మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఒక్కొక్కరికి రూ.1500లు జరిమానా, మూడు రోజులు జైలు శిక్ష విధించిందని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు.

విశాఖ తూర్పు
నియోజకవర్గం

ఎంవీపీ కాలనీ - ఆరిలోవ - ఏయూ - ఆశీల్‌మెట్ట - బీచ్‌రోడ్ - పెదవాల్తేరు
మద్దిలపాలెం - విశాలాక్షినగర్ - వెంకోజీపాలెం - రామ్‌నగర్ - సిరిపురం

నేడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

విశాఖపట్నం, జనవరి 3: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెంశి వాజీ.. గురువారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్క్యూట్ హౌస్‌లో ఫిర్యాదులు స్వీకరించనున్నట్టు ఉపసంచాలకులు జె.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పదిన్నర నుంచి గంట సేపు కొనసాగనున్న ఈ కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్పీ సంఘ సభ్యులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

వీధి లైట్లు వెలగడం లేదు

వైఎంసీఏ దగ్గర కిర్లంపూడి లే అవుట్ మొదటి రోడ్డులోని 163/ఎ/8 నంబరుగల విద్యుత్ స్తంభానికి ఉన్న లైటు కొన్నాళ్లు వేలాడుతూ కింద పడి పోయింది. దాన్ని స్థానికులు తీసి భద్ర పరిచారు. అనంతరం జీవీఎంసీ వీధిదీ పాల నిర్వాహణా విభాగం ఏఈకి పిర్యాదు చేశారు. ఇది జరిగి నెల రోజు లు అవుతున్నా పట్టించుకున్నవారు లేరు. ఇదే ప్రాంతంలో మరో విద్యుత్ స్తంభానికి ఉన్న లైటు వెలగడం లేదు. ఇది రెండు వారాల క్రితం మరమ్మతు లకు వచ్చింది. ఒకే రోడ్డులో వరుసగా రెండు స్తంభాలకు ఉన్న లైట్లు వెలగక పోవడం వల్ల రాత్రయ్యేసరికి ఆ ప్రాంతం చీకటి మయంగా తయారవు తున్నది. రోడ్డు నుంచి రాకపోలు సాగించే పాదచారులు వాహన చోద కులు ఇబ్బంది పడుతున్నారు. వీధిలోకి వచ్చేందుకు స్థానిక మహిళలు, పిల్లలు భయపడుతున్నారు. జీవీఎంసీ వీధిదీ పాల నిర్వాహణ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

- కాజా చిన్నారావు,
కిర్లంపూడి లే అవుట్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

'పార్టీ పటిష్టానికి కృషి చేయాలి'


కరపత్రాలు పంపిణీ చేస్తున్న అప్పారావు

మద్దిలపాలెం: పార్టీ పటిష్టతే లక్ష్యంగా కేడర్ పనిచేయాలని వైసీపీ నగర ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు సూచించారు. మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 10వవార్డు సమా వేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈనెల 8వ తేదీన కృష్ణా కళాశాల సమీపంలోని వార్డు కార్యా లయం మైదానంలో రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి పోటీలు ప్రారంభమవు తాయని ఔత్సాహిక మహిళలు పాల్గొనా లని సూచించారు. అనంతరం పార్టీ శిక్షణలో పాల్గొన్న కార్యకర్తలకు గుర్తింపు కార్యుడలు, ప్రశంసా పత్రాలు అందిం చారు. పార్టీ నాయకులు గుడ్ల గణేష్‌రెడ్డి, దల్లి రమణ, పోలిశెట్టి, యల్లయ్యరెడ్డి తది తరులు పాల్గొన్నారు.


చినవాల్తేరు-2 జీవీఎంసి పాఠశాలలో కార్యక్రమం


కృష్ణా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది


సమాజ చైతన్యవేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

పెదవాల్తేరు/మద్దిలపాలెం: చదువుల తల్లి, ఆధునిక భారత దేశ తొలి మహిళా ఉపా ద్యాయిని సావిత్రిబాయి పూలేకుఆమె జయంతి సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు, పలు సంస్థలు ఘనంగా నివాళులర్పించాయి. ఉపా ధ్యాయ వృత్తికే పేరుప్రఖ్యాతులు తెచ్చిన మహిళ సావిత్రిబాయి అని కొనియాడారు. చిన వాల్తేరు జీవీఎంసీ వాల్తేరు-2 పాఠశాలలో మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధ వారం జరిగిన కార్యక్రమంలో ఏయూ ఉపకుల పతి జి.నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజర య్యారు. పాఠశాల ఆవరణలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసిఘనంగా నివా ళులర్పించారు. అనంతరం 20మంది మున్సిపల్ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యాంగా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. స్త్రీలకు చదువువల్ల ఒనగూరే బహుళ ప్రయోజనాలను గుర్తించిన పూలే దంపతులు బాలికల కోసం ప్రత్యేక పాఠ


వైసీపీ ఎస్‌యూ ప్రతినిధుల నివాళి


మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఏయూ ఉపకులపతి నాగేశ్వరరావు

శాల స్థాపించారని, దీన్ని సహించలేని చాందస వాదులు వారిని అనేక విధాలుగా వేధించారని గుర్తు చేశారు. నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో ముందున్నారంటే నాడు పడిన బీజమే కారణమని అభిప్రాయపడ్డారు. కార్య క్రమంలో తుమ్మిడి ట్రస్టు అధినేత రామ కుమార్, ఆచార్య ప్రసాదరావు, మున్సిపల్ స్కూల్స్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రవిసిద్ధార్థ పాల్గొ న్నారు. ఉదయం పాఠశాల సిబ్బంది సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. హెచ్ఎం జి.కృష్ణవేణి, ఇతర ఉపాధ్యా యులు పాల్గొన్నారు. సమాజ చైతన్య వేదిక కార్యదర్శి ఎన్.బి.మూర్తి ఆధ్వర్యంలో కూడా ఇదే పాఠశాలలో సావిత్రిబాయి జయంతి కార్యక్రమంజరిగింది. సంస్థ ప్రతినిధులు శ్రీరామమూర్తి, విజ్ఞానందమూర్తి మంజులత, అప్పారావు పాల్గొన్నారు.

కృష్ణా కళాశాలలో...

మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్‌కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జరిగిన జయంతి వేడు కల్లో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లా డుతూ దేశంలోని ఉపాధ్యాయులందరికీ సావిత్రిబాయి పూలే ఆదర్శవంతురాలన్నారు. ఆమె జీవిత చరిత్ర ఎందరో మహిళలకు ప్రేరణ ఇచ్చిన వ్యక్తి అని చెప్పారు. వృత్తి విద్యా కళాశాల ప్రిన్సిపాల్ భీమేశ్వరరావు మాట్లాడు తూ శతాబ్దాల క్రితం అంకురించిన క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే అని అభివర్ణిం చారు. అనంతరం సావిత్రీభాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను కళాశాలలో మహిళ అధ్యాపకులకు ప్రదానం చేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణరావు, అధ్యాపకులు పి..వి.రమణ పాల్గొన్నారు.

వైసీపీ స్టూడెంట్ యూనియన్....

ఎంవీపీ కాలనీ: వైసీపీ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఏయూలోని జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద జరిగింది. తొలుత సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాలికా విద్యకు చేసిన సేవలను కొనియాడారు. సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, ప్రతినిధులు బి.మోహన్, టి.సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజాపార్టీ ఆధ్వర్యంలో...

ఆశీల్‌మెట్ట: ఆశీల్‌మెట్టలోని సామాన్య ప్రజాపార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి జరిగింది. పార్టీ అధ్యక్షుడు ఆది బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సావిత్రి సేవలను కొనియాడారు. అనంతరం మాట్లాడుతూ పౌరసరఫరాల వ్యవస్థను తెలుగుదేశం ప్రభుత్వం అస్తవ్యస్తం చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చంద్రశేఖర్, అధికార ప్రతినిధి తురగా గోపాలకృష్ణ, సిటీ అధ్యక్షుడు వేణుగోపాల్, ఐటీ కన్వీనర్ వెంకటరమణ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆదిబాబు

ప్రజాభాగస్వామ్యంతోనే 'స్వచ్ఛ విశాఖ' : కమిషనర్

మద్దిలపాలెం: ప్రభుత్వం, అధికారులు ఎంత కృషి చేసినా ప్రజల భాగస్వామ్యంతోనే 'స్వచ్ఛత'లో విశాఖ నగరం ముందుంటుందని గ్రేటర్ కమిషనర్ ఎం.హరినారాయణన్ అన్నా రు. జీవీఎంసీ ఏర్పాటుచేసిన ఈ-టాయి లెట్లకు సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకటర మణ లైట్ గ్లో బోర్డులు, రెండు కంపోస్టింగ్ యంత్రాలను విరాళంగా అందించారు. మద్దిల పాలెం సీఎంఆర్ సెంట్రల్‌లో బుధవారం జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్, స్వచ్ఛ విశాఖ బ్రాండ్ అంబాసిడర్ బాలమోహనదాస్ సమక్షంలో వీటిని జీవీఎంసీ అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు స్వచ్ఛత సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నాయన్నారు. ప్రజల ఆరోగ్యం బాగుంటేనే దేశం బాగుంటుందనే ఉద్దేశంతో పరిశుభ్రతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. విశాఖ స్వచ్ఛత కోసం ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వార్డులు, వాడలు పరిశుభ్రంగా ఉంచేందుకు


సీఎంఆర్ అధినేత వితరణ చేసిన యంత్రాలు పరిశీలిస్తున్న కమిషనర్ హరినారాయణన్

సిబ్బందితో నిత్యం సమీక్షిస్తున్నామన్నారు. ప్రయివేట్ వ్యక్తుల నుంచి స్వచ్ఛ విశాఖకు చేయూత రావడం ఆనందంగా ఉందన్నారు. మావూరి వెంకటరమణ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలో జీవీఎంసీ ప్రత్యేక చర్యలు తీ సుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. బహిరంగ మూత్ర విసర్జన లేకుండా ఈ-టాయిలెట్లు ఏర్పాటు చేయడం మంచి పరి ణమామన్నారు. ఈ టాయిలెట్ల ఎక్కడ ఏర్పాటు చేశారనేది తెలియడానికే లైట్ గ్లో బోర్డులు అందించినట్లు చెప్పారు. జీవీఎంసీ వైద్యాదికారి హేమంత్ పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఆశీల్‌మెట్ట: కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి ఒకరు బుధవారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు గత నెల నాల్గో తేదీన ఇసుకతోట కూడలిలో నిల్చున్న ఈ వ్యక్తి ముఖం తిరిగి పడిపోయా డు. దీంతో తీవ్రంగా గాయపడడంతో స్థాని కులు ఇచ్చిన సమాచారం మేరకు 108 సిబ్బంది అంబులెన్స్‌లో హుటాహుటిన కేజీ హెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ ఈ వ్యక్తి బుధవారం చనిపోయాడు. ప్రాథమిక దర్యాప్తులో మృతుడు యాచకుడని తేలిందని, దాదాపు 55 ఏళ్ల వయసు ఉంటుందని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసిన వారు. ఎంవీపీ జోన్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

అత్యాచార బాధితురాలికి పలువురి పరామర్శ

మహారాణిపేట, జనవరి 3: అత్యాచారానికి గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బధిర గిరిజన బాలికను.. ఏపీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు సీవేరి సోమ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు గోండు సీతారామ్, సీఆర్‌పీఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి శంకుతల , ఫోరమ్ జిల్లా అధ్యక్షురాలు సత్యకుమారి, తదితరులు పరామర్శించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

ఆర్టీసీ కాంప్లెక్సు ఇన్ గేటు వద్ద ట్రాఫిక్ జామ్

ఆర్టీసీ ద్వారకాబస్ స్టేషన్ ఇన్‌గేట్ వద్ద ఎప్పటి కప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతున్నది. నిత్యం ఆర్టీసీ బస్సుల రాకతో ఇక్కడ రద్దీగా ఉంటోంది. ఇలాంటి సమయం గొలుసుకట్టుగా ఆటోలు గేటు ముందు నిలిపి ఉంచడంతో బస్సులు ముందుకు పోలేక ట్రాఫిక్ జామ్ అవుతున్నది. ప్రయాణికులు వచ్చి ఆటోలో కూర్చొనే వరకు ఆటోలు తీయడంలేదు. అప్పటి వరకు కాంప్లెక్సులోనికి బస్సులు వెళ్లేందుకు వీలుకాని పరిస్థితి . ఈ లోగా బస్సు లన్నీ వరుసగా నిలిచి పోయి ట్రాఫిక్ జామ్ అవుతున్నది. ఆర్టీసీ పార్శిల్స్ కౌంటర్ వద్దకు వచ్చిన వాహనాలు కూడా ఇక్కడ గేటువద్ద ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందికాని, ట్రాఫిక్ పోలీసులు కాని ఉండి ట్రాఫిక్‌ను నియంత్రిస్తేతప్ప సమస్య పరిష్కారం కాదు. ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- కోన వరప్రసాద్, డాబాగార్డెన్స్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

రహదారులపై ఆటోవాలాల ఇష్టారాజ్యం

ఎక్కడిపడితే అక్కడ పార్కింగ్ • నచ్చిన చోట మరమ్మతులు
వాహనచోదకులు, ప్రయాణికులకు ఇబ్బందులు • తరచూ ప్రమాదాలు

జ్ఞానాపురం: నగరంలోని పలు ప్రాంతాల రహదారుల్లో ఆటోవాలాలు.. ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ప్రయాణీకులకు అవస్థలు తప్పడం లేదు. కొన్ని సందర్భాలలో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా పాద చారులు వీటి బారి నుంచి తప్పించుకోలేక సతమత మవుతున్నారు. ప్ర. ధాన రహదారులపై ఆటోలు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం, మరమ్మతుల నిర్వహించడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులున్నా పట్టించకోవడం లేదనే వాదన వినిపిస్తోంది.

జ్ఞానాపురం నుంచి ఆర్‌పీ పేట కు రాక పోకలు సాగించే ప్రధాన రహదారిలో (వంతెన దిగువనుంచి) సగానికి పైగా స్థలాన్ని పలు ఆటో యజమానులు ఆక్రమించేశారు. ఈ స్థలంలో ఆటోలకు మరమ్మత్తులు చేపడుతుంటారు. ఎగువ నున్న కంచరపాలెం, ఆర్‌పిపేట, పైడితల్లమ్మగుడి, దయానందనగర్, పలు రైల్వే కార్యాలయాలకు రాక పోకలు సాగించేవారికిది దగ్గర దారి. ఈ రద్దీ రోడ్డులోని సగభాగం కుదించుకుపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

చావులమదుం కూడలి నుంచి ప్రధాన రైల్వే స్టేషన్ కు రాక పోకలు సాగించే రహదారిలోని పలు ఆటోలు అడ్డదిడ్డంగా తిష్ట వేస్తున్నాయి. వాస్తవానికి ఈ కూడలిలో ఆటో స్టాండు లేకున్నా ఒకదాని వెంట మరొకటి ఉండడంతో ఉన్న రోడ్డు కుదించుకుపోయింది. రైలు ప్రయాణీకులకు వీటిని తప్పించుకోవడం కష్టతరంగా ఉంటోంది. ఈ హడావిడిలో పలువురు ప్రమాదాలకు లోనవుతున్నారు. అల్లిపురం నేరేళ్లకోనేరు ఇరుకిరుకుగా ఉంటుంది. ఈ రోడ్డుకిరు వైపులా ఆటోలు నిలిపినా.. ఇదే కూడలిలో ఉన్న ట్రాఫిక్ పోలీసులెవరూ ఇటు వైపు కన్నెత్తి చూడరు.


ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా నిలిపి ఉంచిన ఆటోలు


రోడ్డుమీదే ఆటోలకు మరమ్మతులు

వీఐపీ రోడ్డులోనూ ఇదే దుస్థితి

రైల్వే రిజర్వేషన్‌కార్యాలయం రోడ్డునుంచి అంబేద్కర్ విగ్రహం వరకు గల మార్గంలోని రోడ్డును విఐపి రోడ్డుగా పిలుస్తుంటారు ఈ రోడ్డుకిరువైపులా సగానికి సగం స్థలంలో ఆటోలు నిలిపి ఉంచుతున్నారు. ఈ రోడ్డు చివర్లో అనగా ఇదే కూడలిలోని ఓ హోటల్ కూడలిలోని ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ఈ రోడ్డును పట్టించుకోక పోవడంతో గత అయిదేళ్లుగా ఈ దుస్థితి కొనసాగుతోంది. సుమారు రెండు వందల మీటర్ల పొడువులో ఈ రోడ్డు ఆక్రమణదారులకు దారాదత్తం అయింది.

ఎఫ్‌సీఐ మార్గంలో..

జ్ఞానాపురం నుంచి ఆర్‌పిపేట వరకు గల మార్గ మధ్యంలోని భారతీయ సంస్థ గిడ్డంగి మలుపు రోడ్డు ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉన్న ఈ రోడ్డులోని మలుపు తిరిగిన సందర్భంలో ట్రాఫిక్‌ను నియంత్రించే వారు లేక అటు వైపు ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారు.

సావిత్రి బాయి పూలే జయంతి


సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జగదాంబ సెంటర్: సావిత్రిబాయ్ పూలే సేవలు చరిత్రలో చిరస్మరణీయగా నిలిచి ఉంటాయని బీసీ సమైఖ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దువ్వారపు రామారావు, గౌరవాధ్యక్షుడు తుమ్మిడి రామ్‌కుమార్ అన్నారు. బీసీ సమైఖ్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పిన్నింటి ఆదిమూర్తి, డి.రమేష్, డాక్టర్ కల్యాణి, ఎన్.కనకమహాలక్ష్మి, ఎస్.రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాల సాధనే 'అఆ' లక్ష్యం

జగదాంబ సెంటర్: అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయడమే అఆ ఫౌండేషన్ లక్ష్యమని సంస్థ రాష్ట్ర అధ్యక్ష, కన్వీనర్‌లు పి.వెంకట రామకృష్ణ, బైపా అరుణ్‌కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంబేద్కర్ ఆలోచన (అఆ) ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ బుధవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా పి.వెంకట రామకృష్ణ, బైపా అరుణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు ప్రతీ ఇంటా తీసుకెళ్లే విధంగా తాము క్యాలెండర్ రూపొందించామన్నారు. నూతన ఏడాది అంబేద్కర్ ఆశయాలు మార్గంలో నడిచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు వి.లక్ష్మన్న, కదిరి రాము, టి.బోసుబాబు, ఎం.సుబ్బయ్య, వి.చిన్నారావు, బి.లక్ష్మణరావు, జి.మన్ను, పాకా సత్యనారాయణ, శైలజ, వై.ఈశ్వరరావు పాల్గొన్నారు.


అఆ ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ దృశ్యం

సెయింట్ జోసెఫ్ విద్యార్థుల కళా ప్రదర్శన

జ్ఞానాపురం, జనవరి 3: స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హోంసైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో భాగంగా.. టీషర్టు, పిల్లో కవర్లు, ఇతరత్రా వస్త్రాలపై వివిధ రకాల డిజైన్‌లతో వేసిన పెయింటింగ్‌లు ఆకర్షణీయంగా ఉన్నాయి. చేతితో తయారు చేసిన పలు వస్తువులు చూడ ముచ్చటగా కనిపించాయి. పిడ్‌లైట్ వర్కుషాపులో భాగంగా ఈ వస్తువులు తయారు చేసి ప్రదర్శించినట్లు ఆయా విద్యార్థినులు తెలిపారు. వీటి తయారీ అధ్యయనం ద్వారా భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ షైజీ ఈ కళా ప్రదర్శనలు తిలకించి అభినందించారు. ఆమెతో పాటు అధ్యాపకులు లక్ష్మీ ప్రభ, సాయిలీల తదితరులు విద్యార్థినుల అభినందించారు.


ప్రదర్శించిన వివిధ రకాల డిజైన్‌లు


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ షైజీ

'డీసీఐను పైవేటీకరించవద్దు'

విశాఖపట్నం, జనవరి 3 : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ను ప్రైవేటీకరిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. మారిటైమ్ యూనియన్ ఆఫ్ ఇండియా (యంయూఐ), నేషనల్ యూనియన్ ఆఫ్ సీపెరర్స్ ఆఫ్ ఇండియా(నూసి) సంస్థలు నిరసన గళం వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా నూసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌గని శేరంగ్ మాట్లాడుతూ.. 1977 లో ప్రారంభమైన నాటి నుంచి తక్కువ ఖర్చుతో భారత దేశ పోర్టుతో డీసీఐ పనిచేస్తోందన్నారు. ఏది ఏమైనా ప్రవేటీకరణ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. యంయూఐ ప్రధాన కార్యదర్శి అమర్‌సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ.. నగదు కోసం తమ షేర్లను డీసీఐ ప్రైవేటీకరించడం దేశానికి పెద్ద నష్టమన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానా

జ్ఞానాపురం, జనవరి 3: నగరంలోని కాన్వెంట్ జంక్షన్, ఎస్సార్, ఏనుగులగేటు, వై జంక్షన్‌ల్లో బుధవారం హార్బర్ ట్రాఫిక్ పోలీసులు కేసులు రాశారు. హెల్మెట్ ధరించని వారితో పాటు ఆటోల్లో ఫ్రంట్ సిట్టింగ్, లైసెన్సు లేని వారి నుంచి రూ.25 వేలు చలానాల రూపంలో వసూలు చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, సురక్షతంగా ప్రయాణించాలని ఎస్ఐ ఆర్.రామారావు ఈ సందర్భంగా సూచించారు.

విశాఖ ఉత్తరం నియోజకవర్గం

రహదారి మరమ్మతు

మాధవధార : మాధవస్వామి ఆలయ రోడ్డు నుంచి కళింగనగర్‌కు వెళ్లే రహదారి అధ్వానంగా ఉందంటూ ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు రహదారి మరమ్మతుకు చర్యలు తీసుకున్నారు.



పొంగుతున్న మురుగు



జీవీఎంసీ 32వ వార్డు పరిధి అక్కయ్యపాలెం 80అడుగుల రోడ్డులో గౌరీ కల్యాణమండపం దగ్గర అండర్ గ్రౌండ్ పైపులైన్ మ్యాన్‌హోల్ నుంచి మురుగు వెలికి వస్తున్నది. ఇది రోడ్డులో కొంత దూరం ప్రవహించి తరువాత ఓపెన్ డ్రైనేజీలోకి చేరుతున్నది. అండర్ గ్రౌండ్ పైపులైన్ జామ్ అయిన కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. నెల రోజుల నుంచి ఇదే దుస్థితి. దీని నుంచి విపరీతమైన దుర్వాసన వెలువడుతుండడంతో స్థానికులు భరించలేక పోతు న్నారు. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి.జీవీఎంసీ అధికారులు చర్యలుతీసుకోవాలని కోరుతున్నాం.

-వి.వెంకటరావు,అక్కయ్యపాలెం

మెప్మా ఆధ్వర్యంలో కంప్యూటర్ ఉచిత శిక్షణ



కేంద్ర ప్రారంభిస్తున్న అప్పారావు

కంచరపాలెం : పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో జీవీఎంసీ 37వ వార్డు పరిధి కొండవాలు ప్రాంతం పెదకొత్తూరులో నిరుద్యోగులు, విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం టీడీపీ, బీజేపీ వార్డు నాయకులు గంకల అప్పారావు, కోరిబిల్లి విజయ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జీవీ ఎంసీ మెప్మా సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, జేసీ సృజన తదితరులు



గ్రామసభకు హాజరైన మహిళలు

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

» జన్మభూమి-మా ఊరులో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

సీతమ్మధార, జనవరి 3 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. సీతమ్మధార పీ అండ్ టీ కాలనీలో గల ఎన్‌ఎంసీహెచ్ పాఠశాల అవరణలో బుధవారంఉదయం 13, 14 వార్డులకు, మధ్యాహ్నం 11, 12 వార్డులకు జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా, ఆరోగ్య, వైద్య, దీంతోపాటు రేషన్ కార్డులు, అర్హులైన వారికి ఫించన్లు పొందటం వంటి పథకాలను వివరించి వాటిని ఏ విధంగా పొందాలో తెలిపారు. సీతంపేట 5వ నెంబర్ రేషన్ డిపోలో కొత్తగా వచ్చిన రేషన్‌కార్డులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు.

అలాగే 11, 12వ వార్డుల జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ విజ్ఞాన, ఆరోగ్య వంతమైన సమాజం కోసం ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. స్వచ్ఛ భారత్‌లో విశాఖలో ప్రథమంలో నిలిచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా జన్మభూమి వంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రంమలో భాగంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. జేసీ డాక్టర్ సృజన మాట్లాడుతూ రేషన్ కార్డులో తప్పులుంటే సివిల్ సప్లై కార్యాలయానికి వచ్చి దరఖాస్తు సమర్పిస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్సీ ఎస్పీ విజయ్‌కుమార్, జోన్-2 కమిషనర్ నల్లనయ్య, తహసీల్దార్ నాగభూషణరావు, ఏపీటీ మస్తాన్ బీబీ, అడిషనల్ కమిషనర్ మూర్తి, రాజమండ్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ నజీర్, విశ్రాంత ఐఏఎస్ అధికారి దువ్వారపు రామారావు జీవీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తాటిచెట్లపాలెం : 34వ వార్డులో ప్రసంగిస్తున్న జడ్సీ-4 రమణమూర్తి

తాటిచెట్లపాలెంలో..

తాటిచెట్లపాలెం : జీవీఎంసీ 34, 35 వార్డుల్లో జన్మభూమి-మాఊరు నిర్వహించారు. స్థానిక రామచంద్రానగర్ సామాజిక భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జోన్-4 కమిషనర్ రమణమూర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నద న్నారు. వివిధ ప్రాంతాల నుంచి మహిళా సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. జీవీఎంసీ ఈఈ నర్సింహమూర్తి, ఏఈ శ్రీరాంమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, బీజేపీ, టీడీపీ 34వ వార్డు అధ్యక్షులు కొప్పిశెట్టి శంకరరావు, వాసుపల్లి రాజు, మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం ఏర్పాటుపై వెనకడుగు

కంచరపాలెం : స్థానిక ఇందిరానగర్-5లో మద్యం దుకాణంపై ఏర్పాటుపై సంబంధిత యజమాని వెనుకడుగు వేశారు. బుధవారం సాయంకాలం దుకాణం నుంచి గతంలో ఉంచిన సామాన్లు తరలించారు. ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయమని, సామాన్లు తీసుకువెళ్తున్నట్టు మహిళలకు చెప్పడంతో పది రోజుల నుంచి నిరసన దీక్షలో ఉన్నవారంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపడుతున్న వారికి మద్దతును తెలిపిన ఇందిరానగర్-5 గ్రామ పెద్దలు, వార్డుకు చెందిన కాంగ్రెస్, వైసీపీ, జనసేన తదితర రాజకీయ పార్టీ నాయకులకు గ్రామ మహిళలు అభినందనలు తెలియజేశారు. అలాగే మద్యం దుకాణం ఏర్పాటును విరమింపజేసుకున్న దుకాణం యజమానికి కృతజ్ఞతలు తెలిపారు.



సామగ్రి తరలించుకుపోతున్న మద్యం దుకాణం సిబ్బంది

కారుడ్రైవర్ కోసం గాలింపు



వెంకటరమణ (ఫైల్)

తాటిచెట్లపాలెం, జనవరి 3 : ఆచూకీ తెలియని కారు డ్రైవర్ కోసం ఎయిర్ పోర్టు పోలీసులు గాలిస్తున్నారు. ఎన్‌ఏడీ కొత్తరోడ్డులోని గణేష్ నగర్‌కు చెందిన పనసా వెంకటరమణారావు 2015, మే 2న ఇంట్లో ఉన్న బంగారం, కాగితాలు తీసుకొని పరారయ్యాడు. దీనిపై అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కారు డ్రైవర్ అచూకీ తెలిస్తే ఎయిర్ పోర్టు పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

నృత్యకళాకారిణి మౌనికకు సన్మానం

మురళీనగర్ : నేపాల్‌లో జరిగిన ఇంటర్నేషనల్ డ్యాన్స్ ఫెస్టివల్‌లో విశాఖ నగరం నుంచి టీఎస్ కళాసమితి ద్వారా పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి నిత్య భారతీ అవార్డు అందుకున్న నృత్యకారిణి వి.మౌనికను బుధవారం రాత్రి స్థానిక సెక్టర్-11లోని వాకర్స్ పార్కులో టీఎస్ కళాసమితి ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో ఘనంగా సత్కరించారు. ఈ సత్కార సభకు సమితి ప్రిన్సిపాల్ కేజీ కృష్ణారావు, అధ్యక్షుడు నాగరాజు పట్నాయక్, రామాలయం కార్యదర్శి ఎస్.వరప్రసాద్, పార్కు కార్యదర్శి కె.త్రిపురసుందర్రావు హాజరై మౌనికను సత్కరించారు. మౌనికను అభినందించారు. యువత ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు.

అంతకు ముందు అవార్డు గ్రహీత వి.మౌనిక, చిన్నారి కాశ్మీర్ చేసిన నృత్యాలు ఆహూతులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో జనార్ధన్, లుసీ, డాక్టర్ కృష్ణ, పార్కు సభ్యులు ఆదినారాయణ, కృష్ణమూర్తి, బాబూరావు, లలిత, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.



మౌనికను సత్కరిస్తున్న టీఎస్ కళాసమితి ప్రతినిధులు

పెందుర్తి

నియోజకవర్గం

పెందుర్తి - సబ్బవరం - పరవాడ - వేపగుంట - లంకెలపాలెం - నరవ

వెంకటాద్రి ఆలయంలో దీపారాధన



పెందుర్తి, జనవరి 3: పెందుర్తి వెంకటాద్రి శిఖరం పై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి గోదాదేవి పాశురం కుత్తువు రుకై దీపారాధన నేత్రపర్వంగా నిర్వహించారు. దీపారాధన గురించి ఆలయ ప్రధాన అర్చకులు రామానాజుచార్యులు భక్తులకు వివరించారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

విత్తనాలు, ఎరువుల సరఫరా కేంద్రం ఏర్పాటు చేయాలి

లంకెలపాలెం పరిసరాల్లోని 40 గ్రామాల రైతులకు అందుబాటులో ఉండేవిధంగా లంకెలపాలెంలో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు సరఫరా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ప్రైవేటు షాపుల్లో దొరికే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల్లో చాల వరకు నకిలీవి ఉంటున్నాయి, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటోంది. ప్రభుత్వ ఆమోదిత ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు సరాఫరా కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడంవల్ల ఈ ప్రాంతంలోని రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. జిల్లా అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

పెంటబాబు, లంకెలపాలెం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413



వృధాగా పోతున్న తాగునీరు

సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం శివారు పీతవానిపాలెం గ్రామంలో వీధి కొళాయిల నుంచి తాగునీను వృధాగా పోతోంది. కొన్ని కొళాయిలకు వాల్వులు లేకపోవడం, కొన్నింటికి అవి ఉన్నా పనిచేయకపోవడం, కొన్నింటికి వాల్వులు ఉన్నా వాటిని కట్టకపోవడం వంటి కారణాల వల్ల తాగునీరు వృధాగా పోతోంది. ప్రభుత్వం చేపట్టిన రక్షిత మంచినీటి పథకం నిర్వాహణ లోపం కారణంగా నీరు వృధాగా పోతోంది. విషయాన్ని స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

స్థానికులు, పీతవానిపాలెం

సినిమా గైడ్

పెందుర్తి

నటరాజ్ స్ర్కీన్ 1: ఎంసీఏ
స్ర్కీన్ 2: ఒక్క క్షణం (మార్నింగ్ షో) (సెకండ్ షో)
హలో (మ్యాట్నీ, ఫస్ట్ షో)

జన్మభూమితో సంక్షేమ పథకాలపై అవగాహన

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

సబ్బవరం/ సబ్బవరం,రూరల్, జనవరి 3: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపేందుకే 'జన్మభూమి-మా ఊరు' నిర్వహిస్తున్నట్టు పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని నల్లరేగులపాలెం, అమృతపురం, తవ్వవానిపాలెం, బాటజంగాల పాలెం గ్రామాల్లో బుధవారం 'జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమి రెండో రోజు వైద్యం, ఆరోగ్యంపై చర్చ జరగాలన్నారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. వైద్య శాఖకు సంబంధించి 23 పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వాటి గురించి ప్రజలకు అవగాహనలేక సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, డ్వాక్రా మహిళలకు రాయితీ చెక్‌లు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు వంటివాటిని ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శాస్త్రీ, తహసీల్దార్ పైలారామారావు, ఎంపీడీవో బాబూరావు, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, డీటీ ఆనంద్‌కుమార్, ఆర్‌ఐలు శివ, వేణుగోపాలరాజు, ఇతర అధికారులు, ఆర్‌ఈసీఎస్ చైర్మన్ కొటాన అప్పారావు, జెడ్పీటీసీ సత్యనారాయణ, డెయిరీ డైరెక్టర్ శరగడం శంకరావు, సర్పంచ్‌లు రాపేటి అరుణ, అప్పలనాయుడు, గండి రమణమ్మ, పార్టీ నేతలు మహాలక్ష్మీనాయుడు, గండి దేముడు, ముత్యాలనాయుడు, పీబీవీఎస్ఎన్.రాజు, దొడ్డి ప్రకాష్, రామకృష్ణరాజు, టి.బంగారునాయుడు, కొరాడ శ్రీను, శింగపల్లి శ్రీను నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ బ్యాంకులతో ప్రభుత్వానికి అపఖ్యాతి

డ్వాక్రా, రైతు రుణ మాఫీ విషయంలో జాతీయ బ్యాంకులు ప్రభుత్వానికి సహకరించడంలేదని ఎమ్మెల్యే బండారు విమర్శించారు. జన్మభూమి కార్యక్రమంలో పలువురు రైతులు రుణమాఫీ కాలేదని ఫిర్యాదు చేశారు. దీనికి స్పందిస్తూ పలు బ్యాంకులు రుణమాఫీ పత్రాలను లబ్ధిదారుల ఇళ్లకు పంపాయని, జాతీయ బ్యాంకులు మాత్రం సరిగా స్పందించకపోవడంతో ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తోందన్నారు డ్వామా పీడీకి, జిల్లా కలెక్టర్‌కు ఈ విషయంపై నివేదిక పంపాలని ప్రత్యేకాధికారి కేఎస్.శాస్త్రికి సూచించారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు మాఫీ సొమ్ము బ్యాంకులకు జమచేస్తుందని స్పష్టం చేశారు.



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఎమ్మెల్యే బండారు



మహిళలకు రుణాల ప్రొసీడింగ్ పత్రాలను అందచేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

సబ్బవరం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తవ్వవానిపాలెంలో రూ.10 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ 2 భవనాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నేతలు పాల్గొన్నారు.

ఐఎస్ఎల్ నిర్మాణాల జాప్యంపై అధికారుల ఆగ్రహం

సబ్బవరంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ప్రజలు మరుగుదొడ్లు నిర్మించకపోవడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమృతపురంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ పైలా రామారావు ఆ గ్రామానికి సంబంధించి 12 ఐఎస్ఎల్ నిర్మాణాలు ఇంకా పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులను నిలదీశారు. ఏకారణంతో నిర్మాణాలు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలను నిలదీశారు. దీంతో వారు రెండు మూడు రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

అన్ని విధాలా తానాం అభివృద్ధి

పరవాడ: తానాం గ్రామం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తోందని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, జెడ్పీటీసీ పైలా జగన్నాథరావు అన్నారు. తానాంలో బుధవారం ఏర్పాటు చేసిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో వారు మాట్లాడారు. ప్రజలు అన్ని విధాలా సహకరించినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపకార వేతనాలు, డ్వాక్రా మహిళలకు వడ్డీ రాయితీ, వృద్ధులకు పింఛన్లు, పలువురికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. జడ్పీ పాఠశాల, గురుకుల పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి విజయప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎఫ్‌సీఐ కేంద్ర సలహా మండలి సభ్యుడు పైలా సన్యాసిరాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్, ఎంపీడీవో కరుణకుమారి, వివి అధికారులు, నాయకులు పాల్గొన్నారు. సభలో గ్రంథాలయ వారోత్సవ వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించిన తానాం జడ్పీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థిని గొరుపూటి భారతిని సన్మానించారు.

'అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు'

పెందుర్తి, జనవరి 3: మండలంలోని రాజయ్యపేట, వి.జుత్తాడలో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి హాజరై జన్మభూమి ప్రాధాన్యాన్ని వివరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈసందర్భంగా రెండు గ్రామాల్లో డీఆర్డీఏ ఆధ్వర్యంలో 118 మంది విద్యార్థులకు రూ.1,41,661ల స్కాలర్‌షిప్‌లు, 98 డ్వాక్రా గ్రూపులకు రూ.6.28 లక్షల రుణ వడ్డీమాఫీ చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడు లబ్ధిదారులకు అందజేశారు. తొలుత ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. జన్మభూమి ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తనయుడు అప్పలనాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉప్పిలి దేవి, దొరెడ్ల సూరయ్య, ఎంపీటీసీలు గుడివాడ గ్లోరి నాయుడు, బంధం రాంబాబు, కునిగింటి కనకరాజు, తహసీల్దార్ సుధాకర్ నాయుడు, ఎంపీడీవో బీ శ్రీనివాసరావు, ఈవో ఆర్డీ షేక్ రఫీ, ఎంఈవో కే సాంబశివరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాగా ఎస్ఆర్‌పురంలో రూ.55లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బండారు ప్రారంభోత్సవం చేశారు. ఎన్ఆర్జీఎస్ రూ.15 లక్షలతో పంచాయతీ భవనం, ఎస్‌డీపీ నిధులు రూ.35లక్షలతో చేపట్టిన రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు, రూ.5లక్షలతో చేపట్టిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. సర్పంచ్ సుందరమ్మరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి, ఎంపీటీసీ గొల్లవిల్లి సంతోషికుమారి, డ్వామా పీడీ కళ్యాణచక్రవర్తి, మండల ప్రత్యేకాధికారి ప్రసన్నవాణి, తహసీల్దార్ లాలం సుధాకర్‌నాయుడు, ఈవో ఆర్డీషేక్ రఫీ, మాజీ జడ్పీటీసీ రెడ్డి నారాయణ రావు, టీడీపీ నేతలు గొల్లవిల్లి, గణేష్, తాడి వెంకటరమణ(పులి), యర్ర రమణ, పల్ల పైడిరాజు, వివిధ అధికారులు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు రుణ వడ్డీ మాఫీ చెక్కులు అందజేస్తున్న అప్పలనాయుడు

జన్మభూమిలో పాల్గొనాలి

పరవాడ తహసీల్దార్ మల్లేశ్వరరావు

లంకెలపాలెం, జనవరి 3: జన్మభూమి-మా ఊరులో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాలని పరవాడ తహసీలార్ పీవీఎస్ మల్లేశ్వరావు సూచించారు. కన్నూరులో బుధవారం ఏర్పాటు చేసిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను జన్మభూమిలో అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతలను స్వీకరించారు. నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ హేమసుందరావు, ఎంపీటీసీ గంట్ల లక్ష్మి అన్ని శాఖల అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం



పెందుర్తి, జనవరి 3: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోనే లక్ష్యం సాధించగలుగుతారని ఎమ్మెల్యే బండారుసత్యనారాయణమూర్తి అన్నారు. పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ వినోద్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పీ శ్రీనివాసరావు, పార్టీ నగర ఉపాధ్యక్షుడు చిన అప్పలనాయుడు, మాజీ జడ్పీటీసీ రెడ్డి నారాయణరావు, పీడీ వెంకటరావు, ఎస్ శ్రీనివాసరావు, అవగడ్డ అప్పలనాయుడు, నరసింహనాయుడు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

లంకెలపాలెం, జనవరి 3: లంకెలపాలెం- ఫార్మాసిటీ ప్రధాన రహదారి మరమ్మతులకు అధికారులు చర్యలు చేపట్టారు. నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీ ఉండే ఈ రహదారిలో పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. దీంతో నిత్యం వాహనచోదకుల రాకపోకల సందర్భంగా తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈక్రమంలో ఈ సమస్యలపై ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలకు సంబంధిత అధికారులు స్పందించారు. రహదారి పొడవునా వున్న గోతులను పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. బుధవారం సిబ్బంది రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టారు. గోతులను పూడ్చివేస్తున్నారు. దీంతో వాహన చోదకులు ఊపిరి పీల్చుకున్నారు.

విశాఖ పశ్చిమం నియోజకవర్గం

గోపాలపట్నం - ఎన్ఏడీ జంక్షన్ - మర్రిపాలెం - మల్కాపురం
సింధియా - శ్రీహరిపురం

చంద్రన్న కానుకలు అందజేత

శ్రీహరిపురం: చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రతి ఒక్కరు పొందాలని మాజీ కార్పొరేటర్ శీరం పైడిరాజు అన్నారు. శ్రీహరిపురంలో ఆయన చంద్రన్న సంక్రాంతి కానుకల కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. 46వ వార్డు టీడీపీ ప్రధాన కార్యదర్శి బర్రె సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

›› గొట్టబావుల నుంచి కలుషిత నీరు



పారిశ్రామిక ప్రాంతంలోని పలు గొట్టపు బావుల నుంచి కలుషిత నీరు వెలికి వస్తున్నది. ప్రధానంగా ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలోని గెడ్డ పరిసరాల్లోని గొట్టపు బావుల నుంచి కలుషిత నీరు వస్తున్నది. పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ కాలనీల డ్రైనేజీల నుంచి వచ్చిన మురుగు ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ గెడ్డలో కలుస్తుంది. ఇక్కడ నుంచి సాఫీగా దిగువకు పోయేందుకు వీలుగా తగిన అవుట్‌లెట్ లేకపోవడం వల్ల మురుగు గెడ్డలో నిలిచి ఉంటుంది. ఇది భూమిలోనికి ఇంకిపోయి భూగర్భజలాలు కలుషితమవుతున్నాయి. సమీప గొట్టపు బావుల నుంచి ఇదే కలుషిత నీరు వస్తున్నది. గెడ్డలో చేరిన మురికి నీరు నేరుగా దిగువకు పోయేందుకు వీలుగా గెడ్డలను ఆధునీకరించాలని జీవీఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశాం. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

›› శ్మశానవాటిక గదికి విద్యుత్ సౌకర్యం కల్పించాలి

కోరమాండల్‌గేటు దగ్గర ఉన్న బరియల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గదికి విద్యుత్తు సౌకర్యం కల్పించాలి. చీకటి పడిన తరువాత బరియల్ గ్రౌండ్‌కు వచ్చిన మృతదేహాలను రాత్రి భద్రపరిచేందుకు వీలుగా ఇక్కడ ఒక గదిని జీవీఎంసీ వారు నిర్మించారు. దీనికి విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల పార్థవ దేహాలను రాత్రి తెచ్చిన వారు లైట్లు కూడా తెచ్చుకోవలసి వస్తున్నది. రాత్రి అంతా ఇలాగే చార్జింగ్ లైట్లు, గ్యాస్‌లైట్లు గదిలో ఉంచుకోవలసి వస్తున్నది. ఫ్యాన్ వేసేందుకు కూడా వీలులేక పోతున్నది. దీనివల్ల రాత్రి శవాన్ని తెచ్చినవారు తెల్లారే వరకు ఇలా ఇబ్బంది పడాల్సి వస్తున్నది. జీవీఎంసీ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

- పెదిరెడ్ల నానాజీ, శ్రీహరిపురం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

టీడీపీ పాలనలో రాష్ట్రం పురోభివృద్ధి

›› పేదలందరికీ సంక్షేమ ఫలాలు

›› జన్మభూమి సభలో మంత్రి అయ్యన్నపాత్రుడు

గోపాలపట్నం, జనవరి 3: రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మందంజలో ఉంచడమే లక్ష్యంగా జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నగర పరిధి 67వ వార్డు బాజీ జంక్షన్ కూడలిలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అయ్యన్న మాట్లాడుతూ రూ.96వేల కోట్లు సంక్షేమ పథకాల కోసం ప్రతి ఏటా ప్రభుత్వం ఖర్చుచేస్తున్నదని అన్నారు. సుమారు 130 సంక్షేమ పథకాలు పభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకూ 46 లక్షల మందికి పింఛన్లు



జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న అయ్యన్నపాత్రుడు

అందజేస్తున్నామని, జన్మభూమి కార్యక్రమం తరువాత మరొక 5 లక్షల మందికి పింఛన్లు అందజేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా భర్త నుంచి దూరమై ఒంటరిగా ఉన్న మహిళలకు కూడా ఈ ఏడాది నుంచి పింఛన్లు అందిచనున్నట్టు తెలిపారు. వీరితోపాటు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కోసం రూ.2వేలు పింఛను అందిచనున్నట్టు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా చంద్రన్న బీమా పథకం అమలు చేస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని అన్నారు. చంద్రన్న బీమాతోపాటు ప్రధాన మంత్రి బీమా పథకం ద్వారా సహజ మరణం పొందిన వారికి కూడా రూ.2 లక్షల బీమా సొమ్ము అందిచే పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ముఖ్యంగా మహిళలు రాజకీయాల్లోకి రావడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎన్టీఆర్ వైద్యసేవలతోపాటు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్యసేవలు అందించడంతోపాటు ఇతర వ్యాధులతో ఆసుపత్రిలో చికిత్స పొందేవారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.కోట్లు సాయం అందజేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, శిశువులకు మెరుగైన వైద్య సేవలు పౌష్టికాహారం అందిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే గర్భిణులకు నగదుతోపాటు తల్లీబిడ్డలకు ప్రత్యేక కిట్‌లు అందించి వారిని వారి ఇళ్లకు క్షేమంగా తల్లీబిడ్డల ఎక్స్‌ప్రెస్ ద్వారా చేరుస్తున్నామని అన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో రూ.కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, అర్హులందరికీ పింఛన్లు, కోరినవారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వడంతోపాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. వుడా వీసీ బసంత్‌కుమార్, జన్మభూమి ప్రత్యేకాధికారి వర్మ, జడ్‌సీలు రమణమూర్తి, సత్యనారాయణ, స్థానిక నేతలు నమ్మిశ్రీనివాస్ యాదవ్, బొమ్మిడి రమణ, వీఎస్ఎన్ మూర్తియాదవ్ పాల్గొన్నారు.



దివ్యాంగులతో మాట్లాడుతున్న గణబాబు

ప్రత్యేక సదరం క్యాంప్‌నకు విశేష స్పందన

ఆర్పీపేట, జనవరి 3: పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల వికలాంగులకు బుధవారం ఆర్పీపేట ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం వద్ద చేపట్టిన ప్రత్యేక సదరం క్యాంప్‌నకు అనూహ్య స్పందన లభించింది. గతంలో దివ్యాంగులు తమ సదరం ధ్రువీకరణ సర్టిఫికెట్లును పొందడానికి కేజీహెచ్, రీజనల్ కంటి ఆసుపత్రి, ప్రభుత్వ మానసిక వైద్యశాలలకు వెళ్లి పలు ఇబ్బందులను పడేవారు. వికలాంగులు పడుతున్న ఇబ్బందులు పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు దృష్టికి పలువురు తీసుకురావడంతో వారి కోసం బుధవారం ఆర్పీపేటలో ప్రత్యేక సదరం క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సదరం క్యాంప్‌నకు కేజీహెచ్ నుంచి వివిధ విభాగాలకు చెందిన వైద్యులు హాజరై వికలాంగుల ధ్రువపత్రాల కోసం వచ్చిన వారికి పరీక్షలను నిర్వహించారు. పశ్చిమ నియోజక వర్గం పరిధిలో గల పది వార్డుల నుంచి 250మంది హాజరయ్యారు. వీరికి డాక్టర్ల బృందం పరీక్షలను నిర్వహించి 80మందికి సదరం సర్టిఫికెట్లు కోసం సిఫారసు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతు నడవలేని, చూపులేని వికలాంగులు కేజీహెచ్‌కు సదరం సర్టిఫికెట్లు కోసం వెళ్లి నానా అవస్థలు పడేవారన్నారు. వీరికి సర్టిఫికెట్లు మంజూరును సులభతరం చేయడానికి వికలాంగుల చెంతకే ప్రత్యేక శిబిరం నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామన్నారు.

భవిష్యత్‌లో కూడా దివ్యాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శిబిరాలను చేపట్టి ధ్రువపత్రాలను మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకుంటాన్నారు.

66, 68 వార్డుల్లో జన్మభూమి గ్రామసభలు

గోపాలపట్నం, జనవరి 3: నగర పరిధి 66, 68 వార్డుల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. 66వ వార్డు గణపతినగర్‌లో నిర్వహించిన గ్రామ సభలో జన్మభూమి అధికారి సీడీఓ సంతోష్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా అన్ని విభాగాల అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. పింఛన్లు, స్వయం ఉపాధి రుణాలు, స్వయం ఉపాధి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపడుతున్నామని అర్హులైన వారందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శులు దాడి వెంకటరమేష్, మరడ ప్రదీప్, బొడ్డేటి విజయ్‌కుమార్, కార్యదర్శి కె.రాజ్యలక్ష్మి, స్థానిక నేతలు దాడి సురేష్ తదితరులు పాల్గొన్నారు. 68వ వార్డు రామకృష్ణానగర్‌లో జరిగిన గ్రామసభలో కార్యక్రమానికి విచ్చేసిన జన్మభూమి అధికారిణి, సీడీవో పద్మావతి మాట్లాడుతూ ప్రజల వైద్యసేవలు అందించడం కోసం ఎన్టీఆర్ వైద్యసేవతోపాటు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్య సేవలు అందించడం, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యసేవలు చేయించుకునే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందిస్తున్నారని ఈ పథకాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. వీటితోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు పనిచేస్తున్నారని ప్రజలకు సమస్యల్ని పరిష్కరించడానికి జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకువచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు వీఎస్ఎన్ మూర్తి యాదవ్, కేవీ బాలసుబ్రహ్మణ్యం, వార్డు నేతలు ఎన్.సత్తిరాజు, కనకుమార్, బొడ్డేటి ఉమ, పి.మంగలక్ష్మి, కొల్లి అప్పారావు, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో..

శ్రీహరిపురం: పారిశ్రామిక ప్రాంతంలో అధికారుల పర్యవేక్షణలో జన్మభూమి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రెండో రోజు కూడా వివిధ గ్రామాలలో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. 47వ వార్డు మాజీ సైనికుల ఐకాలనీలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మల్కాపురం గ్రామం వీఆర్వో సంజీవ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే 48 వార్డులో .జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఏఈ రత్నాకర్, 49వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వరరావులు పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించారు. అ లా గే రేషన్ కార్డులు, పెన్షన్‌ల కోసం దరఖాస్తులను కూడా స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో టీడీపీ నాయకులు, వార్డుల అద్యక్షులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక, సామాజిక ప్రదర్శన

గోపాలపట్నం, జనవరి 3: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే ప్రదర్శనలు చేయడానికి విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలాజీ విద్యాసంస్థల ఛైర్మెన్ మండవ రవికుమార్ అన్నారు. స్థానిక బాలాజీ గార్డెన్స్‌లోని బాలాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులు సాంస్కృతిక,సామాజిక ప్రదర్శనను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు పర్యావరణ పరిరక్షణ, జలవనరుల సంరక్షణ, మెరుగైన సేద్యం, కాలుష్యనివారణతో వంటి ప్రదర్శలు ఎంతో ఆకర్షించాయి.దీంతో పాటు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎం.మదనమాల మాట్లడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై ఆసక్తి చూపాలని సూచించారు.

గాజువాక
నియోజకవర్గం

గాజువాక - కూర్మన్నపాలెం - అక్కిరెడ్డిపాలెం - ఉక్కుటౌన్‌షిప్
ఉక్కునగరం - పెదగంట్యాడ

'పీఎఫ్ ట్రస్టు అభివృద్ధికి కృషి'



ఉక్కుటౌన్‌షిప్, జనవరి 3: స్టీల్‌ప్లాంట్ పీఎఫ్ ట్రస్టు అభివృద్ధికి యాజమాన్యం ఇస్తున్న సహకారం విశేషమైందని భవిష్యత్‌లో మరింత సహకారం అందించాలని ట్రస్టు ప్రతినిధులు డైరెక్టర్ వేణుగోపాల్‌రావును కలిసి విన్నవించారు. ట్రస్టు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గోపినారాయణ, మహేశ్వరరెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడిక

జీవీఎంసీ 56వ వార్డు అగనంపూడి దరి ఫార్మాసిటీ కాలనీ డ్రైనేజీల్లో పూడిక పేరుకుపోయింది. మున్సిపల్ సిబ్బంది రెండు వారాలుగా డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. డ్రైనేజీల్లో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు దిగువకు పోలేక నిలిచిపోయింది. వారాల తరబడి ఉండటం వల్ల దుర్వాసన వెలువడుతోంది. దోమలు వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి. జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి

కనకరాజు, ఫార్మాసిటీ కాలనీ

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలి. అతి పెద్ద ఉక్కు కర్మాగారంగా ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్ ముడి సరకుల కోసం ఇతర సంస్థలపై ఆధార పడాల్సి వస్తోంది. ఆయా సంస్థలు ఎప్పటికప్పుడు ముడిసరకు రేట్లు పెంచేయడంతో ఉత్పత్తి వ్యయం పెరుగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి.

పిట్టా రెడ్డి, స్టీల్‌ప్లాంట్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

సినిమా గైడ్

కన్య : ఎంసీఏ
శ్రీకన్య: టూ కంట్రీస్
హెవెన్: రాజా ది గ్రేట్
విశేష్: ప్రొజెక్ట్ జెడ్,
లక్ష్మి: జుమాంజీ (వెల్‌కం టూది జంగిల్)
లక్ష్మీకాంత్: ప్రొజెక్ట్ జెడ్
మోహిని(70ఎంఎం): టైగర్ జిందాహై
మోహిని (35 ఎంఎం): హలో
మోహిని (మినీ): జుమాంజీ
అరుణ(పెదగంట్యాడ): హలో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): ఎంసీఏ
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): ఎంసీఏ
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: హలో
స్క్రీన్2: ఎంసీఏ
స్క్రీన్3: హలో

జన్మభూమితో పారదర్శక పాలన

మహిళాభ్యున్నతికి ప్రభుత్వ ప్రాధాన్యం
ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు





గాజువాక జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు, హాజరైన ప్రజలు

గాజువాక టౌన్, జనవరి 3: ప్రజా సంక్షేమానికి పెద్దపీటవేసి, నవ్యాంధ్రను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికే దక్కుతుందని ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు అన్నారు. గాజువాక జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులను పెంపొందించి, నిరుద్యోగయువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో భాగంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీసంస్థలను ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను నేరుగాతెలుసుకొని, పారదర్శక పాలనను అందించేందుకే టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. పేద, బలహీనవర్గాలకు సొంత ఇంటిని అందించాలన్న లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిగా ఇళ్లను నిర్మిస్తున్నట్టు తెలిపారు. మహిళలకు అన్నిరంగాల్లో ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం అన్నివిధాల చేయూతనిస్తుందన్నారు.

గాజువాక హౌస్‌కమిటీ సమస్యపరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా చొరవ చూపారన్నారు. జీఓ301తో గాజువాక హౌస్‌కమిటీ పరిధిలో అర్హులైన వారికి పట్టాలు మంజూరుచేసినట్టు తెలిపారు. ఈసందర్భంగా అధికారులు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమానికి జోనల్‌కమిషనర్ ఆర్.సోమన్నారాయణ అధ్యక్షత వహించగా స్పెషల్ ఆఫీసర్ సకలారెడ్డి, తహసీల్దార్ వేణుగోపాల్, ఈఈ నాగేశ్వరరావు, ఏఎంవోహెచ్ జయరాం, ఏఎస్‌వో భీమశంకర్, డాక్టర్ అరుణకుమారి, జన్మభూమి కమిటీ సభ్యులు పల్లాశ్రీనివాసరావు, గోమాడవాసు, మహ్మద్ రఫీ, పప్పురాజారావు, ప్రసాదుల శ్రీనివాసరావు, ముర్తజ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమిలో వైసీపీ నిరసన

హౌస్ కమిటీ ఇచ్చిన పట్టాలు ఎందుకు పనికిరావని వైసీపీ 64వ వార్డు అధ్యక్షురాలు పల్లా చినతల్లి మాట్లాడటంపై సభలో ఉన్న టీడీపీ నాయకులు, మహిళలు మండిపడ్డారు. జన్మభూమి సభలో ప్రతిజ్ఞ అనంతరం పల్లా చినతల్లి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో ఆమెకు మైక్ ఇచ్చారు. దీంతో ప్రభుత్వ పనితీరుపై ఆమె విరుచుకుపడ్డారు. 301జీవో ప్రకారం గాజువాక ప్రజలకు హౌస్ కమిటీ పనికిరాని పట్టాలు ఇచ్చారని, హైస్కూల్ రోడ్డు విస్తరణ ఎంత మేర చేస్తారు? ఇళ్లు, స్థలాలు కోల్పోయిన వారికి ఏమిస్తారని ఆమె ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆమె ప్రసంగంపై అభ్యంతరం తెలపటంతో సభ వేదికపైకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు సముదాయించి వెనక్కి పంపారు. ఈక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కలగజేసుకొని వివరణ ఇచ్చారు.

అవగాహన లేకుండ మాట్లాడ వద్దు

గాజువాక హౌస్ కమిటీ లబ్దిదారులకు ఇచ్చిన పట్టాలు పనికిరావంటూ మాట్లాడడం అవగానరహితమని ఎమ్మెల్యే పల్లా స్పందించారు. 20ఏళ్ల తరువాత హౌస్ కమిటీ సమస్యను టీడీపీ ప్రభుత్వం పరిష్కరించిందని, పట్టాలకు సంబంధించి కొన్ని నిబందనలు పెట్టిందని, దీంతో 5 సంవత్సరాల తరువాత పూర్తి హక్కు వచ్చే నిబంధనను సవరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కొరామన్నారు. ఆ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తుందన్నారు. ఈ విషయాలు తెలియకుండా నిందలు వేయటం తగదన్నారు.

'విద్యతోనే సాధికారత'

అక్కిరెడ్డిపాలెం: మహిళలు విద్యతోపాటు అన్ని రంగాలలోను ప్రావీణ్యత సాధించిననాడే మహిళాసాధికారత సాధ్యమని గాజువాక జోనల్ కమిషనర్ సోమన్నారాయణ అన్నారు. 65వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో బుధవారం మహిళలకు నిర్వహించిన జన్మభూమి ముగ్గుల పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఏపీడీ శాంతకుమారి, డీఈ భాస్కరరావు, వార్డు శానిటనీ ఇన్‌స్పెక్టర్ సీపీ శంకర్, నాయకులు శీరం రాజేష్, రోహిణి తదితరులు పాల్గొన్నారు, 59వ వార్డు తుంగ్లాంలో నిర్వహించిన జన్మభూమి సాంస్కృతిక పోటీలను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాకి గోవిందరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుడూ మహిళాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీడీ సీహెచ్ శాంతకుమారి, ఏఈ సుమిత్ర, ఎస్‌ఐ శ్రీనివాస్, నాయకులు జి అప్పారావు, కె రామిరెడ్డి, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.



తుంగ్లాంలో మహిళలకు జన్మభూమి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్‌ఎంఎస్ కార్మికులకు ఇన్సెంటీవ్ ఇవ్వాలని ధర్నా

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 3: స్టీల్‌ప్లాంట్ ఎస్‌ఎంఎస్ విభాగంలో ఉద్యోగులకు ఇన్సెంటీవ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం విభాగం వద్ద గుర్తింపు యూనియన్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉక్కు ఉత్పత్తిలో రికార్డులు నమోదు చేస్తూ ప్లాంట్‌కు కీలకంగా ఉన్న ఈ విభాగంలో కార్మికులకు ఇన్సెంటీవ్‌లో కొత వేయటం దుర్మార్గమన్నారు. యాజమన్యం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవటం వలన తీవ్ర పరిణామాలు ఎదురవుతున్నాయన్నారు. కార్మికులను ప్రొత్సాహించాల్సిన యాజమాన్యం నిరుత్సాహపరుస్తోందని ఆరోపించారు. ఇన్సెంటీవ్‌లో కోత విధించటం వలన ఒక్కో ఉద్యోగికి సుమారు రెండు వేల వరకు నష్టం వాటిల్లుతుందన్నారు. యాజమాన్యం ఈ విషయంలో చర్యలు తీసుకోని పూర్తి స్థాయిలో ఇన్సెంటీవ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవీ రమణమూర్తి, నగిరెడ్డి చిన్నారావు, జీవీ సుబ్బయ్య, డి.సంపూర్ణం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న గుర్తింపు యూనియన్ నాయకులు

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో...

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఈడీ (వర్క్స్) రమణికు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జి.బోసుబాబు, రమణరాజు, రంగప్రసాద్, కోటేశ్వరరావు, రాజుబాబు, హరికిషోర్, జగదీష్ పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

పెదగంట్యాడ, జనవరి 3: జీవీఎంసీ 50వవార్డు వాంబేకాలనీలో నివాశముంటున్న గొర్లె కృష్ణవేణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. చంద్రన్న బీమా పథకంలో ముందస్తుగా మంజూరైన రూ.5000లు ఆమె కుటుంబానికి టీడీపీ నగర ఉపాధ్యక్షుడు దొడ్డి రమణ అందజేశారు. మిగిలిన మొత్తాన్ని నేరుగా వారి అకౌంట్‌లోకి చేరుతాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో గంటబ్బాయి, మంజుల, మంగ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.





'విద్యార్థులు క్రీడల్లో రాణించాలి'

ఆటోనగర్/ కూర్మన్నపాలెం, జనవరి3: విద్యతోపాటు, మానసిక ఉల్లాసానికి దోహదపడే ఆట, పాటలపై మక్కువ చూపించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని టీఎస్సార్, టీబీకే కళాశాల చైర్మన్ టీ బలరామకృష్ణ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగంలో నిర్వహించిన యువజనోత్సవాలు, బృంద నాట్య పోటీలలో పాల్గొన్న టీఎస్సార్, టీబీకే కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, యూనివర్సిటీ స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. కళాశాల పేరు ప్రఖ్యాతులను నిలబెట్టిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ల కృషిని అభినందిస్తూ బుధవారం వారిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు ఎస్.విష్ణువర్ధనరావు, వీడీఎన్ సుభాషిణి, బీ సింహాద్రి నాయుడు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

'డీసీఐను ప్రైవేటీకరించవద్దు'

విశాఖపట్నం, జనవరి 3 : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ను ప్రైవేటీకరిస్తూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. మారిటైమ్ యూనియన్ ఆఫ్ ఇండియా (యంయుఐ), నేషనల్ యూనియన్ ఆఫ్ సీఫేరర్స్ ఆఫ్ ఇండియా(నూసి) సంస్థలు నిరసన గళం వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా నూసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌గని శేరంగ్ మాట్లాడుతూ.. 1977 లో ప్రారంభమైన నాటి నుంచి తక్కువ ఖర్చుతో భారత దేశ పోర్టుతో డీసీఐ పనిచేస్తోందన్నారు.

మత్స్యకారులను తక్షణం ఎస్‌టీ జాబితాలో చేర్చాలి

▸▸ మాజీ మేయర్ పులుసు జనార్దన్

ఆశీల్‌మెట్ట: మత్స్యకారులను తక్షణం ఎస్‌టీ జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మాజీ మేయర్ పులుసు జనార్దన్ డిమాండ్ చేశారు. గ్రేటర్ ప్రధాన కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద బుధవారం పి.సి.అప్పారావు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్‌టీల్లో చేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ప్రకటించారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటను ఆయన నిలబెట్టుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులు చేస్తున్న పోరాటాన్ని గుర్తించాలని కోరారు. బోయ, వాల్మీకి కులాలను ఎస్‌టీ జాబితాలో చేరుస్తామని ప్రకటించిన రాష్ట్ర కేబినెట్ మత్స్యకారులకు ఇచ్చిన హామీని విస్మరించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తానిచ్చినహామీ మేరకు మత్స్యకారులను ఎస్‌టీ జాబితాలో చేరుస్తామని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోస్తా మత్స్యకారుల సంఘం ఉపాధ్యక్షుడు, ఫిష్ మార్కెట్ ప్రధాన కార్యదర్శి కె.రాజావర్మ, ఫిష్ మార్కెట్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, ప్రతినిధులు కోట నేతాజీ, బుద్దా నీలకంఠం, తెప్పల శాంతారాం, పి.రాజశేఖర్, రమణ, కొమర అప్పలరాజు, కంటుముచ్చు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం అంతా పాయే

▸▸ మొక్కలు నాటారు...
సంరక్షణ మరిచారు
▸▸ పశువులకు ఆహారంగా
మారిన పచ్చదనం
▸▸ మోడులు, గోతులే మిగిలాయి

ఆరిలోవ: ఆశయం మంచిదే...కానీ ఆచరణలోనే విఫలమయ్యారు. దీంతో ఖర్చు తప్ప ప్రయోజనం లేకుండా పోయింది. ఆరిలోవ ఒకటో వార్డు పరిధిలో పచ్చదనం పెంపునకు జీవీఎంసీ అధికారులు చేసిన ప్రయత్నం వల్ల ఒనగూరిన ప్రయోజనం ఇది. వివరాల్లోకి వెళితే....ఆరిలోవ ఆఖరి బస్టాప్ నుంచి ముడసర్లోవ గోల్ఫ్ కోర్టు వెనుకభాగం వరకు డబుల్ రోడ్డు ఉంది. ఈ రోడ్డు డివైడర్ల మధ్యన మొక్కలు నాటి పచ్చ'దనం' పెంపొందించాలన్న సమున్నత ఆశయంతో గ్రేటర్ అధికారులు భారీ సంఖ్యలో మొక్కలు నాటారు. 'వనం-మనం' కార్యక్రమంలో భాగంగా ఈ రోడ్డు డివైడర్‌లోనే 500 మొక్కలు వివిధ రకాలవి నాటారు. ప్రస్తుతం ఈ డివైడర్లపై ఒక్క మొక్క కనబడితే ఒట్టు.

రక్షణ కరువై...

ఈ రోడ్డుకు అటూ ఇటూ పెద్దగా నివాసాల్లేవు. పైగా రెండువైపులా ఖాళీ స్థలాలు ఉండడంతో పశువుల పెంపకందారుల తమ మూగజీవాలను మేతకోసం ఈ ప్రాంతంలోనే వదిలేస్తుంటారు. దీంతో ఈ మొక్కలు వాటికి ఆహారంగా మారాయి. వాస్తవానికి మొక్కలు నాటిన కొన్నాళ్లపాటు వాటికి నీరందించాలి. కానీ గ్రేటర్ సిబ్బంది నీరు పోయలేదు. దీంతో చాలావరకు మొక్కలు ఎండిపోయాయి. పైగా ట్రీగార్డులు లేకపోవడంతో పశువులు చిగుర్లు తినేసాయి. దీంతో చాలా చోట్ల ప్రస్తుతం మోడులే మిగిలాయి. మరికొన్ని చోట్ల మొక్కల ఆనవాళ్లేలేక గోతులే కనిపిస్తున్నాయి. ఈ రోడ్డులో పచ్చదనం పెపొందించేందుకు జీవీఎంసీ వేలాది రూపాయలు ఖర్చుచేసి ఉంటుంది. ఒక్క మొక్క కూడా బతకక పోవడంతో ప్రస్తుతం ఈ రోడ్డులో పచ్చదనం మచ్చుకు కూడా కానరావడం లేదు. దూరం నుంచి చూస్తే డబుల్ రోడ్డు ఎడారిలా కనిపిస్తుంది. ఇంత ఖర్చుచేసి శ్రమపడి మొక్కలు నాటించిన అధికారులు వాటి సంరక్షణ విషయంలో కాస్తయినా శ్రద్ధపెట్టి ఉంటే కొన్ని మొక్కలైనా బతికేవని, ఎడారి లాంటి ఈ ప్రాంతంలో పచ్చదనం పరిఢవిల్లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.




డివైడర్‌పై వేసిన మొక్కలు ఇదిగో ఇలా మిగిలాయి

వార్తలు



ర్యాలీ ప్రారంభిస్తున్న డీవీఈఓ పాత్రుడు

ఏఎస్ రాజా కళాశాల విద్యార్థుల జన్మభూమి ర్యాలీ

ఎంవీపీ కాలనీ, జనవరి 3: ఎంవీపీ ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు బుధవారం ఉదయం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.వి.ఎస్.పాత్రుడు, ఆర్‌ఐవో టి.నగేష్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విలాసమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.నారాయణరావు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏయూ ఐఏఎస్ఈ అధ్యాపకుడు డాక్టర్ మంత్రి మదన్‌మోహన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

గాయత్రి విద్యార్థుల ఆధ్వర్యంలో జఫైర్-2018



మాట్లాడుతున్న ఆచార్య సుదర్శనరావు

ఎంవీపీ కాలనీ, జనవరి 3: ఎంవీపీలోని గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల బీకాం విద్యార్థులు బుధవారం జఫైర్-2018 కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏయూ డీసీఎంఎస్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ జి.సుదర్శనరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన డెవిల్ పాలోస్, టాకింగ్ టైటాన్స్, మెలోడియన్ బాండ్, పహేలీ, బిజినెస్ ప్లాన్, వర్డ్ వర్డ్, షట్టర్‌అప్, కామర్స్ క్విజ్ వంటి అంశాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డి.దక్షిణామూర్తి, ప్రిన్సిపాల్ సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవకు ముందే వచ్చిన సంక్రాంతి

జన్మభూమి సభలో కోలాహలం...కానుకల పంపిణీతో ఆనందోత్సవం

ఆరిలోవ: 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం పుణ్యాన ఆరిలోవ ప్రాంతానికి బుధవారం ముందే సంక్రాంతి వచ్చినంత కోలాహలం నెలకొంది. మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు తరలివచ్చి లబ్ధిదారుల సమస్యలు వినడం, పలు ప్రయోజనాలు అందించడంతో ప్రాంగణం కళకళలాడింది. ఒకటో వార్డులో వార్డు టీడీపీ అధ్యక్షుడు పి.ధర్మారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంత్రి అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ప్రత్యేక అధికారి అనురాధ, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, తహసీల్దార్ భాస్కరరెడ్డి తదితరులు హాజరయ్యారు. తొలుత సభకు హాజరైన వారితో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలు, వాటి వల్ల ప్రయోజనం పొందుతున్న వివరాలను తెలియజేశారు. రాష్ట్రంలో 52లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారంటే ప్రభుత్వం సంక్షేమానికి ఎంత ప్రాధాన్యం ఇస్తుందో గుర్తించాలని కోరారు. అన్ని మతాల వారి పండుగలకు కానుకలు అందించడం ద్వారా ప్రభుత్వం దృష్టిలో అన్నివర్గాలూ సమానమేనని రుజువు చేస్తోందని చెప్పారు. 296వ నంబర్ జీవో ద్వారా ఇంటి స్థలాలు క్రమబద్ధీకరించడం వల్ల వేలాది మంది ప్రయోజనం పొందిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు, 227 మందికి కొత్త రేషన్ కార్డులు 129 మందికి పింఛన్‌లు, 230 మంది ఇళ్ల పట్టాలు అందజేశారు. కాగా, ఆరిలోవ ప్రాంతంలో రైతుబజారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్టేడియం ఏర్పాటు చేయాలని సీపీఐ నగర కార్యవర్గ సభ్యుడు పిల్లి వీర్రాజు, ఆరిలోవ శాఖ నాయకులు రెడ్డి సత్తిరాజు వినతిపత్రం అందించారు. జెడ్పీ సత్యవేణి, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, మళ్ల అప్పలరాజు పాల్గొన్నారు.



సంక్రాంతి కానుకలు అందుకున్న మహిళలతో మంత్రి, ఎమ్మెల్యే, స్పెషల్ ఆఫీసర్, కమిషనర్



దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

వేంకటేశ్వరుని ఆలయంలో భక్తిశ్రద్ధలతో దీపారాధన

ఎంవీపీ కాలనీ, జనవరి 3: ఎంవీపీ సెక్టార్-6లోని శ్రీవేంకటేశ్వరప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం దీపారాధన కార్యక్రమం జరిగింది. మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై 365 వత్తులతో దీపాలు వెలిగించి స్వామికి నివేదన చేశారు. పరిసర ప్రాంతాల్లోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి

చికిత్స పొందుతూ మృతి

ఆశీల్‌మెట్ట: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు చినవాల్తేరులో నివాసం ఉంటున్న గంజా శ్రీరాములు (72) కేజీహెచ్‌లో చికిత్స కోసమని మంగళవారం ద్విచక్ర వాహనంపై ఒంటరిగా బీచ్ రోడ్డులో వెళ్తున్నాడు. కాళీమాత ఆలయం వద్దకు వచ్చేసరికి అతను నడుపుతున్న ద్విచక్ర వాహనాని ఆటో ఢీకొట్టడంతో తుళ్లి రోడ్డు మీద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.